విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు
సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగననున్న
మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్
మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా
విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల
సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా
విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136

RNI NO:APTEL16151

జనసముద్రం న్యూస్

నిరంతర వారా ప్రవాహం

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:04 | సంచిక:31 | ఆదివారం ఆగస్ట్ 24 2025 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00

స్వర్ణాంధ్ర కావాలంటే ప్రజల ఆలోచనా విధానం మారాలి

సూపర్ సిక్స్.. సూపర్ హిట్

స్వర్ణాంధ్ర కావాలంటే ప్రజల ఆలోచనా విధానం మారాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. కాకినాడ జిల్లా పెద్దాపురంలో నిర్వహించిన స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర సభలో సీఎం పాల్గొన్నారు.“పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత. అంటు వ్యాధులు రావడానికి ప్రధాన కారణం చెత్త, అపరిశుభ్రత. గత వైకాపా ప్రభుత్వం చెత్తపై పన్ను వేసింది గానీ.. చెత్త మాత్రం తీయలేదు. ప్రజారోగ్యాన్ని వైకాపా ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోలేదు. అక్టోబరు 2 నాటికి అన్ని మున్సిపాలిటీల్లో చెత్తాచెదారం తొలగిస్తాం. గత ప్రభుత్వంలో అరాచకాన్ని సృష్టించారు. సంక్షేమం, అభివృద్ధి రెండు కార్యక్రమాలు చేస్తున్నాం. ప్రతి ఒక్కరి ఆదాయం పెరిగి.. ఆరోగ్యంగా ఉండాలనేదే నా ఏకైక కోరిక. మన ఆలోచనలు ఎప్పుడూ స్వచ్ఛంగా ఉండాలి. ఈ ప్రపంచంలో ఏదీ వృథా కాదు.. చెత్త నుంచి సంపద సృష్టించొచ్చు. ఈ-వేస్ట్‌ను రీసైక్లింగ్‌కు పంపేలా ఆలోచనలు చేస్తున్నాం.

మిగతాది 2లో

ఇకపై ఏటా డీఎస్సీ

మంత్రి నారా లోకేశ్ ప్రకటన

- త్వరలో ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు విడుదల...
- 14 నెలల్లో సమర్థంగా సంస్కరణలు అమలుచేశాం
- ఫలితాలు రాబట్టాల్సిన బాధ్యత మీదే
- అధికారులు, ఉపాధ్యాయులకు మంత్రి లోకేశ్ ఆదేశం
- నైపుణ్య విభాగం, విద్యాశాఖపై సమీక్ష

రాష్ట్రచరిత్రలో తొలిసారిగా 16,347 పోస్టులతో మెగా డీఎస్సీ ప్రకటించి, విజయవంతంగా నిర్వహించాం. ఇకపై ఏటా డీఎస్సీ ప్రకటించి ఖాళీలను భర్తీ చేయనున్నట్లు రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ వెల్లడించారు. ఉండవల్లి నివాసంలో విద్యాశాఖపై రాష్ట్రస్థాయి అధికారులతో ఇవాళ ఆయన సమీక్ష నిర్వహించారు. అనవసరమైన శిక్షణ కార్యక్రమాలతో ఉపాధ్యాయుల సమయాన్ని వృథా చేయవ ద్దని సూచించారు. ప్రభుత్వ విద్యలో ప్రమాణాలను మెరుగుప ర్చేందుకు 14 నెలలుగా సమర్థంగా సంస్కరణలు అమలుచే శామన్నారు. సంస్కరణల అంతిమ లక్ష్యం అభ్యసన ఫలితాలే నని, వాటిపై దృష్టి సారించాల్సిన బాధ్యత అధికారులు, ఉపా ధ్యాయులపై ఉందన్నారు. అసర్ నివేదిక ప్రకారం ఫౌండేష నల్ లిటరసీ అండ్ న్యూమరసీ ప్రోగ్రామ్ అమలులో జాతీ యస్థాయిలో ఏపీ 14వస్థానంలో ఉందని, మెరుగైన ర్యాంక్ సాధించేందుకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. దేశంలోనే మొదటి సారిగా ప్రతి బిడ్డకు గ్యారెంటీడ్ ఎఫ్ఎల్ఎన్ ఒక హక్కుగా ఇవ్వబోతున్నట్లు తెలిపారు. అదేవి ధంగా తల్లికి వందనం కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమ లుచేశామని లోకేశ్ తెలిపారు. 2024 2025 ఫీజు రీయింబర్స్ మెంట్ నిధులను వెంటనే విడుదల చేసేలా చర్యలు తీసుకో వాలని ఆదేశించారు.

నేతన్నలకు ఆత్మహత్యలే శరణ్యం

- రూ. 101 కోట్ల సెస్ బకాయిలు చెల్లించాలి - డిప్యూటీ సీఎంకు కేటీఆర్ లేఖ

పవర్లూమ్ కార్మికులు ఎదుర్కొం టున్న తీవ్ర ఆర్థిక సమస్యలపై ప్రభుత్వం స్పందించకుంటే సిరిసిల్ల నేతన్నలకు ఆత్మహత్యలే శరణ్యం అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. రూ.101.77 కోట్ల సెస్ బకాయిలను ప్రభుత్వం చెల్లించాలని డి మాండ్ చేశారు. ఇవాళ డిప్యూటీ సీఎం, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రి భట్టి విక్ర మార్కకు కేటీఆర్ లేఖ రాశారు. పవర్ లూమ్ పరిశ్రమకు ప్రసిద్ధి చెందిన సిరిసి లలో సుమారు 25 వేల పవర్ లూమ్లు నడుస్తున్నాయని లేఖలో పేర్కొన్నారు. తమ హయాంలో బతుకమ్మ చీరల పథ కం తీసుకొని రావడంతో నేతన్నలకు చే తినిండా పని దొరకడంతో పాటు స్థి ర మైన ఆదాయం లభించిందని తెలిపారు. అయితే ప్రస్తుతం పవర్ లూమ్ యూనిట్లు ఎదుర్కొంటున్న సమస్యలు కార్మికులను తిరిగి ఆత్మహత్యల వైపు నెడుతున్నాయని కేటీఆర్ ఆందోళన వ్య క్తం చేశారు. నేతన్నల బకాయిలను మా ఫీ చేసి, సబ్సి డీలను విడుదల చేసి వారి జీవితాల్లో వెలుగులు నింపాలని డిప్యూటీ సీఎంకు కేటీఆర్ విజ్ఞప్తి చేశారు.

మిగతాది 2లో

సీఎం నివాసంలో కోర్ కమిటీ మీటింగ్

ఇవాళ సాయంత్రం గాంధీ భవన్లో కాంగ్రె స్ రాజకీయ వ్యవహారాల కమిటీ (పీఏసీ) భేటీ నేపథ్యంలో జూబ్లీహిల్స్ లోని సీఎం రేవత్ రెడ్డి నివాసంలో కోర్ కమిటీ సభ్యులు సమావేశం అయ్యారు. సీఎంతో పాటు ఏఐసీసీ వ్యవ హారాల ఇన్ చార్జీ మీనాక్షి నటరాజన్, పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, డిప్యూటీ సీఎం భట్టి వి క్రమార్క మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, శ్రీధర్ బాబు ఈ భేటీలో పాల్గొన్నారు.

రాష్ట్ర మంత్రులు బాధ్యతగా ఉండాలి.. కేంద్రంపై విమర్శలు తగవు

తెలంగాణకు కేంద్రం నుంచి ఎక్కువ నిధులు రావాలని భాజపా ఎంపీలుగా తాము కూడా కోరుకుంటామని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు.

భాజపా ఎంపీలమైనప్పటికీ రాష్ట్ర సమగ్ర అభివృద్ధి కోసం అవసరమైన అనుమతులు, నిధులు ఇవ్వాలని కేంద్రాన్ని కోరుతున్నామని చెప్పారు.

యూరియా సమస్య కూడా పరిష్కారం కావాలని ఆశిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర మంత్రులు బాధ్యతగా ఉండాలని, అనవసరంగా కేంద్రంపై విమర్శలు చేయొద్దన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల కేటాయింపుపై సచివాలయంలో రాష్ట్ర గృహనిర్మాణశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని కలిసిన అనంతరం ఈటల మీడియాతో మాట్లాడారు.ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికలో తమను సంప్రదించలేదని ఈటల పేర్కొన్నారు. తమ దృష్టికి వచ్చిన కొందరు పేదల జాబితాను మంత్రి పొంగులేటికి ఇచ్చినట్టు తెలిపారు. ఇందిరమ్మ పథకం కింద ఇంటి నిర్మాణం రూ.5 లక్షలతో పూర్తయ్యే పరిస్థితి లేదని, కనీసం రూ.12 లక్షలు ఇవ్వాలని కోరారు.

సైబర్ నేరగాళ్ల వలలో మంత్రి అల్లుడు

ఏకంగా రూ.1.96 కోట్లు స్వాహా ఇద్దరు నిందితుల అరెస్టు

ప్రపంచ వ్యాప్తంగా సైబర్ నేరగాళ్లు రెచ్చిపోతున్నారు. తాజాగా సైబర్ నేరగాళ్లు ఏపీ మున్సిపల్ శాఖ మంత్రి నారా యణ అల్లుడు పునీత్ పేరిట బురిడీ కొట్టించి, రూ.1.96 కోట్లను స్వాహా చేశారు. ఇటీవల పునీత్ పేరుతో అతడి కం పెనీ అకౌంటెంట్ మొబైల్కు ఉత్తర్ ప్రదేశ్ రాష్ట్రానికి చెంది న ముగ్గురు సైబర్ నేరగాళ్లు మెసెజ్ పంపారు. అత్యవసర పరిస్థితుల్లో ఉన్నానని, అర్జెంటుగా రూ.1.96 కోట్లు కావా లంటూ ఆ మెసేజ్ లో ఉంది. దీంతో అకౌంటెంట్ ఏమీ ఆ లోచించకుండా నగదు ట్రాన్స్ఫర్ చేశాడు. తర్వాత తాము మోసపోయామని గ్రహించిన పునీత్, అకౌంటెంట్ జరిగిన సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దర్యాప్తులో భాగంగా నిందితులు అరవింద్ కుమార్, సంజీవ్ ను అరెస్ట్ చేశారు. మరో నిందితుడు పరారీలో ఉన్నాడు.

సంపాదకీయం

క్రికెట్ జగత్తును శాసిస్తున్న భారత్

నరేంద్ర మోదీ మే 2014లో ప్రధానమంత్రి అయిననాటి నుంచీ మన దేశాన్ని 'విశ్వ గురు'గా చేయాలనే తమ ఆకాంక్షను భారతీయ జనతా పార్టీ, రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ బిగ్గరగా ప్రకటిస్తున్నాయి. సంవత్సరాలు గడిచిపోయాయి. అయినా ఆ రెండు సంస్థల ఆకాంక్ష నెరవేరడమనేది ఇంకా చాలా దూరంలోనే ఉన్నది. అంతర్జాతీయ రాజకీయాలలో మన వైఫల్యాలు ఏమైనప్పటికీ అంతర్జాతీయ క్రికెట్‌లో మన ప్రభ దేదీప్యమానంగా వెలిగిపోతోంది. అయితే భారత్ నిర్ణయాలు, చర్యలు సదా కాకపోయినా తరచుగానైనా క్రికెట్‌కు లబ్ధి కలిగించేవిగా ఉంటున్నాయా అనేది పూర్తిగా మరో విషయం. భారత క్రికెట్ నియంత్రణ సంస్థ (బీసీసీఐ) కార్యకలాపాలలో మరింత జవాబుదారీతనం, పారదర్శకత తీసుకువచ్చే లక్ష్యం (చివరకు ఇది నెరవేరనేలేదు)తో సుప్రీంకోర్టు 2017లో నియమించిన 'పాలనాధికారుల కమిటీ'లో నేను కొన్ని నెలల పాటు సభ్యుడుగా ఉన్నాను. ఇతర క్రికెటింగ్ బోర్డ్‌లు అన్నిటినీ తమ అదుపుజాడల్లోకి తీసుకురావాలనే ఆరాటం బీసీసీఐ అధికారులలో ప్రగాఢంగా ఉన్నట్టు నేను గమనించాను. ఒక చరిత్రకారుడుగా ఇది నన్ను కలవరపరిచింది. ఎందుకంటే గతంలో శ్వేతజాతుల సామ్రాజ్యవాద దురహంకారం క్రికెట్‌ను సమున్నతం చేసేందుకు ఎలా అవరోధమయిందో నాకు బాగా తెలుసు. 2022లో ప్రచురితమైన నా పుస్తకంలో ఇలా రాశాను: 'ఇంగ్లీష్, ఆస్ట్రేలియన్ ఆధిపత్యం తరచు ప్రపంచవ్యాప్తంగా క్రికెట్ విశాల ప్రయోజనాలకు వ్యతిరేకంగా పనిచేసిందని బీసీసీఐలోని నా సహచరులకు చెప్పాను. భారత్ ప్రస్తుత ప్రాబల్యమూ అదే విధంగా పరిణమిస్తున్నదని కూడా చెప్పాను. అంతర్జాతీయ రాజకీయాలలో అమెరికా వహిస్తున్న పాత్రనే అంతర్జాతీయ క్రికెట్‌లో నిర్వహించేందుకు భారత్ ఆరాటపడగూడదని నేను వాదించాను. ప్రపంచ దేశాల మధ్య సత్సంబంధాలు వర్ధిల్లేందుకు నియమనిబంధనలు నిర్దేశిస్తూ తన ప్రయోజనాలకు దోహదం చేయని అంతర్జాతీయ ఒడంబడికలను పూర్తిగా ఉపేక్షించడమే కదా అమెరికా పోకడ. క్రికెట్ జగత్తులో భారత్ ఆ తీరున వ్యవహరించకూడదు'.నా హెచ్చరికలు బధిరుని ముందు శంఖనాదమే అయ్యాయి. కొత్త పుస్తకం చదివినప్పుడు ఆ హెచ్చరికలు నా మనసులోకి మళ్లీ వచ్చాయి. 1909లో స్థాపితమైన కథతో లైయల్ పుస్తకం ప్రారంభమయింది. బ్రిటిష్ సామ్రాజ్య మైనింగ్ మ్యాగ్నెట్ ఏబ్ బెయిలీ మేధో శిశువు అయిన తొలి కాలంలో ఇంగ్లాండ్, శ్వేతజాతీయులు అత్యధికంగా ఉన్న ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా, న్యూజిలాండ్‌ల ఆధిపత్యంలో ఉండేది. క్రికెట్ ఎలా ఆడాలో ఈ దేశాలు, ముఖ్యంగా ఇంగ్లండ్ నిర్ణయించేది. కొత్త సభ్య దేశాలుగా ఏ దేశాలను చేర్చుకోవాలో, చేర్చుకోకూడదోబీ టూర్‌లు, సిరీస్‌ల షెడ్యూళ్లను, నియమాలు, నియంత్రణలనూ ఇంగ్లాండే ప్రధానంగా నిర్ణయించేది. క్రికెటింగ్ దేశాలు అయిన ఇండియా, పాకిస్థాన్, వెస్టిండీస్‌ను చులకనగా చూసేవారు, లెక్కలోకి తీసుకునేవారు కాదు. అంతర్జాతీయ క్రికెట్ వ్యవహారాలను ఎలా నిర్వహించాలనే విషయమై ఈ దేశాల మాటకు మన్నన ఉండేది కాదు. మరింత స్పష్టంగా చెప్పాలంటే అది పూర్తిగా సామ్రాజ్యవాద, జాత్యహంకార క్రీడా వ్యవస్థ (1946లో సైతం ఐసీసీ సమావేశాలలో బీసీసీఐ ప్రతినిధిగా ఒక ఆంగ్లేయుడే పాల్గొనేవాడు). 1950ల్లోను, ఆ తరువాయి దశాబ్దంలోను బ్రిటిష్ వలస రాజ్యాలు స్వతంత్ర దేశాలుగా ఆవిర్భవించాయి. ఐసీసీ తన విధి విధానాలలో మరింత ప్రజాస్వామ్యయుతంగా ఉండాలని ఆ కొత్త స్వతంత్ర దేశాల క్రికెట్ బోర్డులు వినయపూర్వకంగా విన్నవించుకునేవి. ఈ విషయంలో భారత్, పాకిస్థాన్‌లు తరచు కలిసికట్టుగా వ్యవహరించి, ఇంగ్లాండ్ ప్రాధాన్యం తగ్గించేందుకు ప్రయత్నించేవని లైయల్ వివరంగా రాశాడు. 1965లో నుంచి గా మారింది. 1989లో అనే పదం స్థానంలోకి 'వచ్చింది. 2005లో ప్రధాన కార్యాలయం లండన్ నుంచి దుబాయికి మారింది. తద్వారా 'ఉపఖండంలోని తన కొత్త అధికార కేంద్రానికి ఆ సంస్థ చేరువయింది'. ఇటీవలి దశాబ్దాలలో ప్రపంచ క్రికెట్ వ్యవహారాల నిర్వహణ (అసమర్థ, అవినీతిదాయక నిర్వహణలో కూడా)లో భారత్ ఎలా ఆధిపత్యం చెలాయిస్తుందో లైయల్ రాశాడు. ఆయన కథనంలో కొన్ని పొరపాట్లు ఉన్నాయి. 1983 ప్రపంచ కప్ టోర్నమెంట్‌లో భారత్ విజయం ప్రాధాన్యాన్ని లైయల్ గుర్తించినట్టు కనిపించలేదుబీ సాక్ష్యాధారాలు చూపకుండానే, 2011 ప్రపంచ కప్ ఫైనల్‌లో భారత్ విజయం 'మ్యాచ్ ఫిక్సింగ్' వల్లే సాధ్యమయిందని రాశాడు.మొత్తం మీద బీసీసీఐ మొరటు సామ్రాజ్యవాద ఆకాంక్షల గురించి లైయల్ రాసిన విషయాలు నిష్పాక్షికంగా ఉన్నాయి. బీసీసీఐ మాజీ అధ్యక్షుడు, ఐసీసీ చైర్మన్ శశాంక్ మనోహర్ అరుదైన వివేకవంతుడని పేర్కొంటూ బీసీసీఐ సంకుచిత ప్రయోజనాలకు అతీతంగా ఆలోచించిన, వ్యవహరించిన అగ్రశ్రేణి భారతీయ క్రికెట్ పాలనాధికారి అని లైయల్ వ్యాఖ్యానించాడు. అంతేకాకుండా 'శశాంక్ వంటి ప్రాజ్ఞులు ముఖ్యంగా భారత్‌లో అరుదుగా ఉంటారని' కూడా లైయల్ వ్యాఖ్యానించాడు. డిసెంబర్ 2024లో హోంమంత్రి అమిత్ షా కుమారుడు జై షా ఐసీసీ చైర్మన్ అయ్యాడు. లైయల్ ఇలా రాశాడు: 'ఒకప్పుడు ఎంసీసీ విదేశీ విభాగం'గా ఉన్న ఐసీసీ ఇప్పుడు జాతీయవాద భారత రాజకీయ పార్టీ, దాని కార్పొరేట్ ఆకాంక్షల సాధనకు ఒక ఉపకరణమైపోయింది. ప్రపంచ క్రికెట్‌కు ఎంసీసీ ఒకప్పుడు ఎలా ఉండేదో ఇప్పుడు అంతర్జాతీయ క్రికెట్‌కు బీసీసీఐ అలా పరిణమిస్తోందని ఇంగ్లాండ్ మాజీ కెప్టెన్ టోనీ గ్రెగ్ సరిగానే భావించాడు. 'గ్యాంబ్లింగ్, అసమర్థ నిర్వహణ, ఐసీసీ సభ్య దేశాల మధ్య అధికారాల అసమ పంపిణీ మొదలైనవి ప్రస్తుతం క్రికెట్‌ను పీడిస్తున్న సమస్యలు' అని 2012లో ఆయన ఒక ఉపన్యాసంలో వ్యాఖ్యానించాడు. క్రికెట్ స్ఫూర్తికి భారత్ నిబద్ధమయి వ్యవహరిస్తే ఈ సమస్యలలో చాలా భాగం పరిష్కారమవుతాయని ఆయన ముక్తాయించాడు. '[ప్రపంచ క్రికెట్ వ్యవహారాలను దాదాపు వంద సంవత్సరాల పాటు ఇంగ్లాండ్, ఆస్ట్రేలియా శాసించాయని... దురదృష్టవశాత్తు చాలా సందర్భాలలో క్రికెట్ స్ఫూర్తి కంటే స్వార్థ ప్రయోజనాలకే ఆ రెండు దేశాలు ప్రాధాన్యమిచ్చాయని, భారత్, న్యూజిలాండ్‌ల పట్ల వివక్ష చూపడం జరిగిందని' గ్రెగ్ అంగీకరించాడు. 'ఇప్పుడు ఐసీసీకి సారథ్యం వహిస్తున్న భారత్ క్రికెట్ స్ఫూర్తితో వ్యవహరించగలదని, వివిధ అంశాలపై ఓటింగ్ విషయంలో ఇతర సభ్య దేశాలను ప్రభావితం చేయబోదనే ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశాడు. ప్రపంచ క్రికెట్ వ్యవహారాలలో సంపూర్ణ ఆధిపత్యం సాధించాలనే బీసీసీఐ ప్రగాఢ ఆరాటానికి, ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్‌లలోని (స్వార్థ ప్రయోజనాలకు ప్రాధాన్యమిస్తున్న) క్రికెట్ అధికారులు తోడ్పడుతున్నారు. ఇదే సమయంలో ఉపఖండంలోని ఇతర దేశాలతో పాటు దక్షిణాఫ్రికా, వెస్టిండీస్‌లోని క్రికెటర్లు, క్రికెట్ అభిమానులు, క్రికెట్ బోర్డుల అధికారులను బీసీసీఐ దూరం చేసుకున్నది.

సిరిసిల్ల చేనేత చప్పుడు

మొదటిపేజీ తరువాయి

తెలంగాణ చేనేత రంగయసిరిసిల్ల మగ్గాల (సాంచాలు)చప్పుడు చేనేత కేవలం బట్టలు తయారుచేసే ప్రక్రియ కాదు. అది ఒక జీవన సంప్రదాయం,. తెలంగాణ వస్త్ర సంస్కృతిని కాపాడుతూ వస్తున్న ఈ రంగం, ఇప్పుడు కొత్త ఊపుతో ముందుకు సాగుతోంది.అలాగే, ప్రతి సోమవారం ప్రజాప్రతినిధులు చేనేత దుస్తులు ధరించాలని టీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన పిలుపు, అప్పట్లో ఆచరణాత్మకంగా మారింది . సిరిసిల్ల జిల్లా మాజీ కలెక్టర్ కృష్ణభాస్కర్ ఆచరించి ఆదర్శంగా నిలిచినా విషయం మనకు విదితమే దీనితో పాటు అప్పటి మంత్రి చేనేత కి ఇంకా గుర్తింపు తీసుకురావడానికి సినిమా కథానాయిక మరియు సామాజిక సేవలో భాగమైన సమంతని 2017 లో చేనేత వస్త్రాలకు తెలంగాణ ప్రభుత్వ అధికారిక అంబాసిడర్‌గా నియమించారు గత కొన్ని సంవత్సరాలుగా చేనేతపై ప్రభుత్వ మద్దతు, ప్రముఖుల ప్రోత్సాహం వల్ల ఇది మరోసారి ప్రజల దృష్టిని ఆకర్షిస్తోంది. ముఖ్యంగా బతుకమ్మ పండుగ సందర్భంగా చేనేత చీరలకు బ్రాండ్ అంబాసిడర్‌గా నటి సమంత నియమించబడటం, చేనేత దుస్తులకు గౌరవం తో పాటు జాతీయ గుర్తింపు ని తెచ్చిపెట్టింది. 2018 లో విడుదలైన 'భరత్ అనే నేను' చిత్రంలో మహేష్ బాబు పంచెకట్టు, ఖద్దరు చొక్కా ధరించిన విషయాన్ని తెలంగాణ మాజీ ఐటీ మంత్రి కేటీఆర్ మహేష్ తో ఆ మూవీ కి సంబంధించిన ప్రమోషన్ కార్యక్రంలో ప్రస్తావించారు దీనికి బదులుగా మహేష్

బాబు స్పందిస్తూ నేను ధరించిన షర్ట్ కు చాలా కాంప్లిమెంట్స్ ఇచ్చారు. థ్యాంక్స్ కేటీఆర్. నన్ను చేనేత పరిశ్రమకు పరిచయం చేసారని పేర్కొన్నారు ఇక చేనేత కళాకారుల విషయానికి వస్తే ఇటీవలే చేనేత కళాకారుడు సిరిసిల్ల పట్టణానికి చెందిన వెల్ది హరిప్రసాద్ కు అరుదైన గౌరవం దక్కింది. చేనేత మగ్గంపై పలు ఆవిష్కరణలు చేయడంతో పాటు జి20 లోగోని నేసినందుకు ప్రధాని మోదీ నుంచి అభినందనలు పొందారు హరిప్రసాద్. కానీ ఈ రంగంలో వెలుగు ఉన్నంతగా నీడలు కూడా ఉన్నాయి. ఎప్పటికప్పుడు పెరుగుతున్న ముడిసరకుల ధరలు, తక్కువ వేతనాలు, ఆధునిక మార్కెటింగ్ లోపం,బలమైన బ్రాండ్ లేని బట్టల విపణిలో పోటీ, యువతలో వృత్తిపై ఆసక్తి తగ్గడం ఈ సమస్యలను తక్కువ చేయలేం. ప్రభుత్వం ఇప్పటికే చేపట్టిన చేనేత వితరణ పథకాలు, సబ్సిడీ ఉత్పత్తి సామగ్రి, నేతన్న బీమా, చేనేత మేళాలు వంటి చర్యలు ఊరట కలిగిస్తున్నా, వాటిని మరింత సమర్థవంతంగా అమలు చేయడం అవసరం. ముఖ్యంగా డిజిటల్ మార్కెటింగ్, బ్రాండింగ్, యువతలో స్కిల్ ట్రైనింగ్ వంటి రంగాల్లో నూతన ప్రణాళికలు రూపొందించాల్సిన అవసరం ఉంది.డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌లు మరియు ఇ-కామర్స్‌ను ఉపయోగించుకోవడం వల్ల చేనేత ఉత్పత్తుల మార్కెట్ పరిధిని గణనీయంగా విస్తరించవచ్చు.ఇక మారుతున్న ట్రెండ్ కి అనుగుణంగా చాలామంది ఔత్సాహికులు తమ నైపుణ్యంతో వెబ్‌సైట్ ఏర్పరచుకొని మరియు సోషల్ మీడియా ఛానెల్‌ల ద్వారా తమ వాణిజ్యాన్ని కొనసాగిస్తున్నారు చేనేత రంగం అనేది ఒక కుటుంబం. మగ్గం వద్ద కూర్చున్న కార్మికుడి వెనుక ఉన్న భార్య, పిల్లలు, గ్రామ సమాజం అందరు అందులో భాగస్వాములే .వారి జీవితం నిలవాలంటే చేనేత నిలవాలి. మనం పట్టుదలగా నిలబడి చేనేతకు మనం అండగా ఉంటే, ఇది మళ్లీ ఒక సాంస్కృతిక చైతన్యంగా మారుతుంది.

స్వర్ణాంధ్ర కావాలంటే ప్రజల ఆలోచనా విధానం మారాలి: సీఎం చంద్రబాబు

మొదటిపేజీ తరువాయి

స్వర్ణాంధ్ర కావాలంటే ప్రజల ఆలోచనా విధానం మారాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. కాకినాడ జిల్లా పెద్దాపురంలో నిర్వహించిన స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర సభలో సీఎం పాల్గొన్నారు."పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత. అంటు వ్యాధులు రావడానికి ప్రధాన కారణం చెత్త, అపరిశుభ్రత. గత వైకాపా ప్రభుత్వం చెత్తపై పన్ను వేసింది గానీ.. చెత్త మాత్రం తీయలేదు. ప్రజారోగ్యాన్ని వైకాపా ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోలేదు. అక్టోబరు 2 నాటికి అన్ని మున్సిపాలిటీల్లో చెత్తాచెదారం తొలగిస్తాం. గత ప్రభుత్వంలో అరాచకాన్ని సృష్టించారు. సంక్షేమం, అభివృద్ధి రెండు కార్యక్రమాలు చేస్తున్నాం. ప్రతి ఒక్కరి ఆదాయం పెరిగి.. ఆరోగ్యంగా ఉండాలనేదే నా ఏకైక కోరిక. మన ఆలోచనలు ఎప్పుడూ స్వచ్ఛంగా ఉండాలి. ఈ ప్రపంచంలో ఏదీ వృథా కాదు.. చెత్త నుంచి సంపద సృష్టించొచ్చు. ఈ-వేస్ట్‌ను రీసైక్లింగ్‌కు పంపేలా ఆలోచనలు చేస్తున్నాం. పేదవాడి ఆరోగ్యం కోసం అన్ని చర్యలు తీసుకుంటున్నాం. పెద్దాపురంలో 100 పడకల ఆసుపత్రి ఏర్పాటు చేస్తాం" అని చంద్రబాబు హామీ ఇచ్చారు.

సూపర్ సిక్స్.. సూపర్ హిట్

"సంపద సృష్టించడం.. ఆదాయాన్ని పెంచడం మాకు తెలుసు. అప్పులతో సంక్షేమ కార్యక్రమాలు చేస్తే దీర్ఘకాలం కొనసాగదు. నేను సూపర్ సిక్స్ అంటే సాధ్యం కాదన్నారు.. చేసి చూపించాం. సూపర్ సిక్స్ సూపర్ హిట్ అయ్యింది. అన్నదాత సుఖీభవ కింద రైతులకు ఎప్పటికప్పుడు వారి ఖాతాల్లో నగదు జమచేస్తున్నాం. రాష్ట్రంలో 40వేల హెయిర్ కటింగ్ సెలూన్లకు ఉచిత విద్యుత్ ఇస్తున్నాం. ఉచిత బస్సు ప్రయాణంతో మహిళలు చాలా ఆనందంగా ఉన్నారు. ఏటా 3 గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నాం. అన్ని వర్గాలకు మేలు చేసేందుకు కృషి చేస్తున్నాం. పీ-4 ద్వారా పేదప్రజలను ఆదుకుంటున్నాం. పేదలపై పన్నుల భారం తగ్గించాలని కేంద్రం యోచిస్తోంది" అని సీఎం తెలిపారు.

అమరావతి మునిగిపోయిందని వైకాపా దుష్ప్రచారం చేస్తోంది

"వైకుంఠపాళి ఆటలు మన రాష్ట్రానికి వద్దు. మనకు అభివృద్ధి కావాలి.. పేదరికం పోవాలి. పేదవాళ్లకు సాయం చేసేందుకు మార్గదర్శులు ముందుకు రావాలి. పెద్దాపురం నియోజకవర్గ సమస్యలన్నీ పరిష్కరిస్తాం. ఎన్నికల ముందు పింఛన్లు పేరుతో ఎండల్లో తిప్పి వృద్ధుల మరణానికి కారణమయ్యారు. వాలంటీర్ల వ్యవస్థ లేకున్నా ఇంటికెళ్లి మరీ పింఛను ఇస్తున్నాం. మీ రాష్ట్రంలో భూతం ఉంది.. మళ్లీ రాదని గ్యారంటీ ఏంటని అడుగుతున్నారు. వదల బొమ్మాళీ అంటున్న వైకాపా భూతాన్ని పూర్తిగా భూస్థాపితం చేస్తేనే రాష్ట్రానికి భవిష్యత్తు ఉంటుంది. రాష్ట్రం బాగు కోసం కూడా పది తరాల ముందు ఆలోచించాలి. అసెంబ్లీలో ప్రతిపక్ష స్థానం దక్కలేదు.. అందుకే బయట విషం చిమ్ముతున్నారు. కారు కింద సొంత కార్యకర్త పడినా పట్టించుకోరు. నెల్లూరు వెళ్లి మార్ఫింగ్ ఫొటోలతో ప్రచారం చేశారు. అమరావతి మునిగిపోయిందని వైకాపా దుష్ప్రచారం చేస్తోంది. అమరావతికి నిధులు ఇవ్వొద్దని అందరికీ లేఖలు రాశారు. ప్రపంచంలోనే గొప్ప నగరంగా అమరావతిని తయారు చేస్తాం. అమరావతి, విశాఖ, తిరుపతిని మహానగరాలుగా మారుస్తాం. పెట్టుబడులు పెట్టేందుకు వస్తే ఎవరైనా ఆహ్వానిస్తారు. వైకాపా నేతలు మాత్రం పెట్టుబడిదారులను బెదిరిస్తారు. వైకాపా హయాంలో నకిలీ వ్యక్తులకు దివ్యాంగుల పింఛన్లు ఇచ్చారు. పింఛన్లు అర్హులకే అందాలి.. అనర్హులకు కాదు. రాష్ట్ర ప్రతిష్ఠ దెబ్బతీసేలా విషప్రచారం చేస్తున్నారు. మనది విజన్ రాజకీయం.. వాళ్లది క్రిమినల్ రాజకీయం" అని చంద్రబాబు అన్నారు.

సేవా కార్యక్రమాలతో మహమ్మద్ ఇలయాజ్ జన్మదిన వేడుక



- పంచముఖ హనుమాన్ ఆలయంలో అర్చన 105 మంది యువత రక్తదానం పాఠశాల పిల్లలకు విద్యాసామగ్రి పంపిణీ

కామారెడ్డి, ఆగస్టు 23

సమాజ సేవ పట్ల అంకితభావంతో ముందుకు సాగుతున్న మహమ్మద్ ఇలయాజ్ జన్మదిన వేడుకను కామారెడ్డిలో విశేషంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పంచముఖ హనుమాన్ ఆలయంలో ప్రత్యేక అర్చన చేయించి, సమాజ శాంతి, సౌభ్రాతృత్వం, ప్రజల ఆరోగ్యం కోసం పూజారులు ప్రార్థనలు చేశారు.ఆ తరువాత నిర్వహించిన రక్తదాన శిబిరంలో సుమారు 105 మంది యువకులు రక్తదానం చేయడం విశేషం. రక్తదానం చేయడం ద్వారా అనేక ప్రాణాలు కాపాడవచ్చని, రక్తదానం ఒక మహత్తరమైన మానవతా కర్తవ్యమని నిర్వాహకులు తెలిపారు.చిన్నారుల విద్యకు తోడ్పడే ప్రయత్నంలో భాగంగా ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు నోట్‌బుక్కులు, పెన్సిల్స్ పంపిణీ చేయబడింది. విద్యా సామగ్రి అందుకున్న పిల్లలు ఆనందాన్ని వ్యక్తం చేస్తూ నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కామారెడ్డి అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుడుగుల శ్రీనివాస్, సిద్దిక్, గంప ప్రసాద్, పంపరీ, లక్ష్మణ్, హన్మాండ్ల రవి, అతిక్, అజమాత్, రషీద్, సంతోష్ తదితరులు పాల్గొని మహమ్మద్ ఇలయాజ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.స్థానిక ప్రజలు, నాయకులు ఈ కార్యక్రమాన్ని అభినందిస్తూ "పుట్టినరోజు వేడుకలను కేవలం ఆర్భాటానికి పరిమితం కాకుండా, సమాజానికి ఉపయోగపడేలా జరపడం ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయం" అన్నారు.

"లీగల్ ఎయిడ్ క్లినిక్ సేవలను వినియోగించుకోండి "

● ...శాలిని సెక్రటరీ, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ,

మహాబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఆగస్టు 23

మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ వైద్యశాలలో లీగల్ ఎయిడ్ క్లినిక్ ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా జడ్జి షాలిని మాట్లాడుతూ ఈ లీగల్ ఎయిడ్ క్లినిక్ లో మత్తు పదార్థాలు, డ్రగ్స్, గంజాయి, ఆల్కహాలు మొదలైనటువంటి వాటికి అలవాటు పడిన వ్యక్తులకు కౌన్సిలింగ్ ఇచ్చి వారిని సాధారణ పౌరులుగా తీర్చిదిద్దడానికి సహాయం చేస్తుందని, వ్యసనం ఒక తీవ్రమైన సమస్య అని దాని పరిష్కారం కోసం డి అడిక్షన్ సెంటర్ల సహాయం తీసుకోవడం చాలా ముఖ్యమని డి అడిక్షన్ సెంటర్ (డీ-అడిక్షన్ సెంటర్) అనేది వ్యసనపరులైన వ్యక్తులకు వృత్తిపరమైన సహాయం అందించే ఒక ప్రత్యేక కేంద్రం. ఇక్కడ వైద్యపరమైన ప్రక్రియల ద్వారా పదార్థాల వాడకాన్ని సురక్షితంగా ఆపివేస్తారు, అలాగే. వ్యసనం వల్ల కలిగే దుష్ప్రభావాలను తగ్గించడం.పునరావాసంలో వ్యక్తిగత జీవితాన్ని తిరిగి పొందడానికి సహాయం చేయడం జరుగుతుందని ఈ విషయంలో న్యాసేవధికార సంస్థ వైద్యశాల వారి సమన్వయంతో మీకు అన్ని విధాలుగా సహాకారం అందిస్తుందని ,ఈ అవకాశాన్ని జిల్లా కేంద్రంలోని పౌరులు ఉపయోగించుకోవాల్సిందిగా జడ్జి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న డా. జగదీష్ మాట్లాడుతూ వ్యసనానికి కారణమయ్యే పదార్థాల నుండి శరీరాన్ని సురక్షితంగా బయటపడేలా వైద్య పర్యవేక్షణలో చేస్తారు వ్యసనంతో ముడిపడి ఉన్న మానసిక సమస్యలను పరిష్కరించడానికి కౌన్సిలింగ్, థెరపీలు నిర్వహిస్తారని, వ్యసనం వల్ల వచ్చే సామాజిక, ఆర్థిక, చట్టపరమైన సమస్యలను అధిగమించడానికి కూడా సహాయం అందిస్తామని, పదార్థాల వినియోగాన్ని పూర్తిగా ఆపివేసి, సాధారణ జీవితాన్ని గడపడానికి అవసరమైన నైపుణ్యాలను నేర్పి పదార్థ దుర్వినియోగాన్ని ఆపివేసి, వ్యసనపరులను సురక్షితంగా పునరుద్ధరించడం జరుగుతుందని తెలిపారు. ఈ విషయంలో కోర్టువారికి పూర్తి సహాయసహకారాలు అందించి బాధితులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.

మైనర్ బాలుడి పట్ల అఘాయిత్యం జరిగినా పోక్సో కేసు వర్తిస్తుంది

● జిల్లా ప్రధాన న్యాయమూర్తి మహమ్మద్ అబ్దుల్ రఫీ

మహాబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఆగస్టు 23

మహాబూబాబాద్ జిల్లా లైంగిక అఘాయిత్యం మైనర్ బాలుడి పట్ల జరిగినా కూడా అది పోక్సో చట్టం కింద కు వస్తుందని మహబూబాబాద్ జిల్లా ప్రధాన మూర్తి మహమ్మద్ అబ్దుల్ రఫీ అన్నారు. జిల్లాలో ఫోక్సో కేసుల నమోదు, విచారణ తదితర అంశాలని చర్చించటానికి జిల్లా స్థాయి అధికారుల సమావేశం శనివారం న్యాయ సేవ సదన్ లో నిర్వహించారు ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ సాధారణంగా మైనర్ బాలికల పట్ల లైంగిక అఘాయిత్యం జరిగితేనే ఫోక్సో చట్టం వర్తిస్తుందని అపోహ సమాజంలో ఉందని, కానీ 18 సంవత్సరాల లోపు వయసున్న బాలబాలికల పట్ల జరిగిన లైంగిక నేరాలన్నీ కూడా ఫోక్సో చట్టపరిధిలోకే వస్తాయని ఉద్ఘాటించారు. పోక్సో చట్టము మరియు భారతీయ న్యాయ సంహిత ల మధ్య తేడా వివరిస్తూ న్యాయమూర్తి భారతీయ న్యాయ సంహిత కింద కేసు నమోదు చేసినట్లయితే నేరాన్ని నిరూపించవలసిన బాధ్యత ప్రాసిక్యూషన్/ పోలీసులపై ఉంటుందని కానీ ఫోక్సో చట్టం ప్రకారం నేరం తాను చేయలేదని ముద్దాయి నిరూపించుకోవాల్సి ఉంటుందన్నారు. పిల్లలకు సంబంధించి ప్రభుత్వం ఏ చట్టం చేసినా బాలలందరూ మంచి వాతావరణంలో పెరగాలి అన్నదే వాటి ఉద్దేశమని ఆయన అన్నారు. బాలల యొక్క వయస్సును నిర్ధారించడానికి విద్యాసంస్థలు ఇచ్చిన ధ్రువీకరణ పత్రం లేదా జనన ధ్రువీకరణ పత్రాన్ని సమర్పించాల్సి ఉంటుందన్నారు. ఒకవేళ ఈ రెండు అందుబాటులో లేనట్లయితే వైద్యులు ఇచ్చిన ధ్రువీకరణ పత్రాన్ని ప్రామాణికంగా చట్టం అంగీకరిస్తుందన్నారు. బాలల పట్ల లైంగిక నేరం జరిగినట్లు తెలిసినప్పటికీ పోలీసులకు ఫిర్యాదు చేయని వ్యక్తి కూడా ఈ చట్ట ప్రకారం శిక్షార్హుడే అని తెలిపారు. పోక్సో కేసులలో బాధితులకు చట్టం నిర్దేశించిన ప్రమాణాల మేరకు బాధిత నష్టపరిహారం అందజేయడం జరుగుతుందన్నారు. సీనియర్ సివిల్ జడ్జ్ మరియు న్యాయ సేవా సంస్థ కార్యదర్శి ఎస్. శాలిని మాట్లాడుతూ ఫోక్సో చట్టము మరియు బాల్యవివాహాల నిరోధక చట్టాల పట్ల విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. న్యాయ సేవ సంస్థ ఆధ్వర్యంలో కూడా వివిధ రకాల చట్టాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించటంతో పాటు రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ రూపొందించిన లఘు చిత్రాలను ప్రదర్శిస్తున్నట్లు ఆమె తెలిపారు. కార్యక్రమంలో పోక్సో కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ కె వెంకటయ్య, బాలల సంక్షేమ మండలి అధ్యక్షురాలు నాగ వాణి సభ్యులు డానియల్ అశోక్, జిల్లా బాలల సంరక్షణ అధికారి నరేష్ సఖి భరోసా బాల రక్షాబంధన్ కు సంబంధించిన అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కన్నుల పండుగగా రత్నగిరి లక్ష్మీనరసింహస్వామి జాతర.

● ప్రకృతి అందాలను వీక్షించి పులకరించి పోయిన యువత.

● ప్రభుత్వ ఆసుపత్రి డా,,రుబీనా ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం.

● ఎల్కతుర్తి మండలం సీఐ పులి రమేష్ పర్యావేక్షణలో రత్నగిరి జాతరకు బందోబస్తు.

జనసముద్రం న్యూస్ 24 ఆగస్ట్ 2025

ఎల్కతుర్తి మండలం.

ఎల్కతుర్తి మండలం సీఐ పులి రమేష్ పర్యావేక్షణలో రత్నగిరి జాతరకు బందోబస్తు చేసిన పోలీసుల సేవకు భక్తులు సంతోషాన్ని వ్యక్తం చేస్తూ భీమదేవరపల్లి మండలంలోని రత్నగిరిలో గుట్టపై కొలువుదీరిన లక్ష్మీ నరసింహ స్వామి జాతర కన్నుల పండుగగా జరిగింది అని గుట్ట కింద ఉన్న ఆలయంలో వేకువజాము నుంచే భక్తులు స్వామివారిని దర్శించుకునేందుకు బారులు తీశారు. సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు గుట్టపైకి ఎక్కి గుహలో కొలువుదీరిన స్వామివారిని దర్శించుకున్నారు. స్వామివారి సన్నిధిలో ఇందారం శ్రీనివాస శర్మ భక్తులకు గోత్రనామార్చనతో పాటు ప్రత్యేక పూజలు చేశారు. జాతర నిర్వాహకులు గుట్టపైకి తాత్కాలిక మరమ్మత్తులు చేపట్టినప్పటికీ దారి సక్రమంగా లేకపోవడంతో భక్తులు గోవింద నామస్మరణతో పైకి ఎక్కారు. స్వామివారిని దర్శించుకున్న అనంతరం గుట్టపై కొన భాగానికి వెళ్లి శిఖరం వద్ద దీపంలో నూనె పోశారు. తమ కష్టాలు తొలగిపోవాలని కోరిన కోర్కెలు నెరవేర్చాలని దీపములో నూనె పోశారు. గుట్టపై నుండి చుట్టూ పచ్చని పంట పొలాలు, ప్రకృతి రమణీయత, అహల్లాదకర వాతావరణం కనిపించడంతో భక్తులు ప్రకృతి అందాలను వీక్షించి పులకరించి పోయారు యువత ప్రకృతి అందాలను తమ సెల్ ఫోన్లలో బంధించారు జాతరలో వంగర ప్రభుత్వ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు ప్రభుత్వ వైద్యాధికారిని రుబీనా రోగులకు పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు భక్తుల సౌకర్యార్థం జాతర నిర్వాహకులు పూర్తి సదుపాయాలు కల్పించారు. జాతరలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎల్కతుర్తి సీఐ పులి రమేష్ పర్యావేక్షణలో వంగర ముల్కనూర్ ఎస్సైలు దివ్య, రాజు పోలీస్ సిబ్బంది బందోబస్తు నిర్వహించారు. జాతరలో భక్తులకు పోలీసులు చేస్తున్న సేవల పట్ల ఆనందం వ్యక్తం చేశారు.

సీపీ ఎస్ రద్దు పై తెలంగాణ ప్రభుత్వ హామీ అమలు ఎప్పుడు?

● టీపీటీఫ్ జిల్లా అధ్యక్షులు బలాస్టి. రమేష్

మహాబూబాబాద్ జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ ఆగస్టు 23

మహబూబాబాద్ జిల్లా పరిధిలో ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ జరుప తలపెట్టిన మహాధర్నా కి వెళ్తున్న సందర్భంగా కార్యకర్తలను ఉద్దేశించి జిల్లా అధ్యక్షులు బలాస్టి రమేష్ మాట్లాడుతూ జులై 1 2004న కేంద్ర ప్రభుత్వం పాత పెన్షన్ స్థానంలో కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమును ప్రవేశపెట్టిందని దాని కంటే ముందు పి ఎఫ్ ఆర్ డి ఏ చట్టం 2003 ను పార్లమెంటు ఉభయసభలు 2013లో ఆమోదించాయని అప్పటినుండి సిపిఎస్ ఉద్యోగ ఉపాధ్యాయ కార్మికుల బేసిక్ పే మరియు డిఏ నుండి మినహాయించబడే 10% సొమ్మును పిఎఫ్ ఆర్ డి ఏ చట్ట నిర్వాహకులే ఈ సొమ్మును పబ్లిక్ ఫండ్ మేనేజర్ల ద్వారా ఇతర రంగాలలో పెట్టుబడులు పెడుతున్నారని మార్కెట్ విధానానికి అనుగుణంగా అట్టి డబ్బు పెరగవచ్చు లేదా నష్టం జరగవచ్చున్నారు ఈ సందర్భంలో దేశవ్యాప్తంగా కార్మికులు ఉద్యోగులు మరియు ఉపాధ్యాయులు సిపిఎస్ రద్దుకై పోరు చేస్తున్న సందర్భంలో దానిని పక్కనపెట్టి సిపిఎస్ రద్దు చేయకుండా సిపిఎస్ స్థానంలో యూనిఫైడ్ పెన్షన్ స్కీమ్ అనే కొత్త విధానాన్ని అమలు చేయడం దురదృష్టకరమని ఈ విధానం పెన్షనర్లకు అధిక నష్టం చేకూరుస్తుందని అది కూడా సరియైన విధానం కాదన్నారు ఈ విధానాన్ని పూర్తిగా రద్దు చేసే అధికారము కేంద్ర ప్రభుత్వానికి ఉంది కానీ దాన్ని రద్దు చేసి ఓపిఎస్ విధానాన్ని అమలు చేసే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వాలకు కూడా ఉందన్నారు ఎన్నికలకు ముందు సిపిఎస్ రద్దు చేస్తామని హామీ ఇచ్చిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దాన్ని విస్మరించడం పెట్టుబడిదారీ శక్తులకు పత్తాసు పలకడమేనన్నారు సిపిఎస్ రద్దు అయ్యే వరకు విశాల ఐక్య ఉద్యమాలు చేపట్టి ఉద్యమ కార్యచరణ తో ముందుకు వెళ్తామన్నారు నిన్న ఆర్భాటంగా రాష్ట్రపతి చేత ఆమోదింపచేసిన ఆర్థిక చట్టం-2025 పెన్షనర్లను ప్రాణం ఉండగానే చంపే విధానం అన్నారు పాత పెన్షన్ విధానానికి ఏదీ ప్రత్యామ్నయం కాదన్నారు ఉద్యోగ ఉపాధ్యాయ కార్మికులకు చెల్లించే పెన్షన్ అనేది హక్కు అని అది బిక్ష కాదన్నారు ఇంకా ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పులిచింత. విష్ణువర్ధన్ రెడ్డి పూర్వ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మైస .శ్రీనివాసులు స్టేట్ కౌన్సిలర్ సోమారపు .ఐలయ్య జిల్లా కార్యదర్శి పెండ్లి. రవీందర్ రెడ్డి సీనియర్ నాయకులు బి .అంజయ్య మహబూబాబాద్, గార్ల, పెద్ద వంగర మండల బాధ్యులు సారెడ్డి. రామలింగారెడ్డి పాపవత్. యాదగిరి చిక్కాల. సతీష్ వల్లాల శ్రీనివాస్ చిందం శ్రీనివాస్ ఎండి .రఫిక్ గునిగంటి. శ్రీనివాస్ దబ్బ .నరేష్ రామలింగం, రుద్రమరాజు, ఎర్ర. వెంకన్న ,మోహన్ ,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

చంద్రగ్రహణం ఉన్నందున వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల సమాచారం.

● ధూప దీప నైవేద్య సంఘం మండల అధ్యక్షులు సదానిరంజన్ సిద్ధాంతి.

జన సముద్రం న్యూస్ 24 ఆగస్ట్ 2025

ఎల్కతుర్తి మండలం

ఎల్కతుర్తి మండలం వల్లభాపురం గ్రామం శ్రీ పశుపతినాథ్ దేవస్థానం అర్చకులు ధూపదీప నైవేద్య సంఘం ఎల్కతుర్తి మండల అధ్యక్షులు సదానిరంజన్ సిద్ధాంతి మాట్లాడుతూ శ్రీ విశ్వావసు నామ సంవత్సరము భాద్రపద శుద్ధ చతుర్థి వినాయక నవరాత్రి ఉత్సవాల గురించి మాట్లాడుతూ ఈ సంవత్సరము తేదీ 27%-8-% 2025 బుధవారం రోజున భాద్రపద శుద్ధ చవితి వినాయక నవరాత్రి ఉత్సవముల ప్రతిష్టపూజ చేయుటకు శుభప్రదంగా ఉందని భక్తులందరూ ఉదయము 4: 30 నిమిషాల నుండి మంటపాలలో ఉత్సవ గణపతి ప్రతిష్ట చేసుకోవచ్చని తెలియజేశారు. అలాగే ఈ సంవత్సరము తేదీ 7%-9-%2025 ఆదివారం రాత్రి 9: 56 గం,, ని,, నుండి చంద్రగ్రహణం వస్తున్నది కావున 11,13,21 రోజులు వినాయక నవరాత్రి ఉత్సవములు నిర్వహించుకోవడం శాస్త్ర సమ్మతం కానందున భక్తులందరూ నవరాత్రులు అనగా తొమ్మిది రోజులు వినాయక ఉత్సవములు చేసి ఉద్వాసన జరిపి గ్రామ పర్యటన ద్వారా సర్వేజనా సుఖినోభవంతు లోకా సమస్త సన్మంగళాని భవంతు అను విగ్నేశ్వర స్వామి అనుగ్రహంతో నిమజ్జనం చేసుకోవాల్సిందిగా తెలియజేశారు.

రత్నగిరి శ్రీ లక్ష్మీనరసింహస్వామి జాతరలో ఆల్టిట్యూడ్ విద్యార్థుల సేవలు....

● విద్యార్థినీ విద్యార్థుల్లో సేవ భావం పెంపొందించాలి.

● పాఠశాల కరస్పాండెంట్ పుష్కారి కార్తీక్ రావు.

జనసముద్రం న్యూస్ 24 ఆగస్ట్ 2025

ఎల్కతుర్తి మండలం.

శ్రీ లక్ష్మీనరసింహస్వామి జాతరను పురస్కరించుకొని ఆల్టిట్యూడ్ విద్యార్థులు జాతరకు వచ్చిన భక్తులందరికీ దాహార్తి తీర్చడానికి సేవ భావంతో మంచినీళ్ళ అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ కార్తీక్ రావు పాల్గొని విద్యార్థులకు చదువుతోపాటు సమాజం లోని అన్ని విలువలు తెలియజేయాలని ముఖ్యంగా సేవ భావాలను కలిగి ఉండేలా విద్యార్థిని విద్యార్థులను తీర్చిదిద్దాలని అప్పుడే సమాజంలో ఉన్నత శిఖరాలు అధిరోహిస్తారని వివరించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ నవీన్, వైస్ ప్రిన్సిపాల్ మొగిలి,వ్యాయామ ఉపాధ్యాయుడు కర్రె తిరుపతి, నాన్ టీచింగ్ స్టాఫ్ రవి, శ్రీను, రాకేష్, హరీష్, సంపత్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థులు జాతరకు విచ్చేసిన భక్తులు తదితరులు పాల్గొన్నారు.

విజ్ఞాన్ విద్యాలయం ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు.

● పాఠశాల వ్యవస్థాపకులు నడిపెల్లి ప్రభాకర్ రావు.

జనసముద్రం న్యూస్ 24 ఆగస్ట్ 2025

ఎల్కతుర్తి మండలం.

ఎల్కతుర్తి మండలం సూరారం గ్రామంలో శుక్రవారం రోజున శ్రీకృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల విద్యార్థులు శ్రీకృష్ణుని గోపికల రూపంలో సాంప్రదాయ ఉట్టిపడే విధంగా వేషదన వేసి నృత్యాలు చేశారు నృత్యాలు చూసి గ్రామస్తులు విద్యార్థులను మెచ్చుకున్నారు అనంతరం శ్రీకృష్ణులు గోపికల రూపంలో చిన్నారులు ఉట్టిని కొట్టే కార్యక్రమంలో పాల్గొని అందరిని అలరించారు. విద్యార్థినీ విద్యార్థులు చూసిన తల్లిదండ్రులు చాలా సంతోషం వ్యక్తం చేశారు విజ్ఞాన్ విద్యాలయంలో చదువుతోపాటు క్రీడలు యోగ వంటి మంచి మంచి కార్యక్రమాలు నిర్వహిస్తూ విద్యార్థులకు మంచి చదువును అందిస్తున్నారు అన్ని ఆక్టివిటీ ప్రోగ్రామ్స్ నిర్వహిస్తూ విద్యార్థులను ప్రోత్సహిస్తున్నారు ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు పాఠశాల వ్యవస్థాపకులు నడిపెల్లి ప్రభాకర్ రావు, కరస్పాండెంట్ సుధీర్.గీతాశ్రీ. ఉపాధ్యాయులు స్టాఫ్ షెహనాజ్,రాణి,శ్వేత,అసిఫా తదితరులు పాల్గొన్నారు

మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన దేవసోత్ తిరుమల్ నాయక్

యాదాద్రి భువనగిరి జిల్లా (ఆగస్టు.23) జనసముద్రం న్యూస్

బీబీనగర్ పరిధిలో జంపల్లి గ్రామానికి చెందిన నరాల కొమరయ్య కుమారుడు నరాల మైపాల్ అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శనివారం రాత్రి మృతి చెందడం జరిగింది.విషయాన్ని తెలుసుకున్న దేవసోత్ తిరుమల్ నాయక్ తన వంతు సహాయంగా రూ.5000/- వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని మృతుని కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యా నాయక్, రాములు, శ్రీశైలం, వెంకటేష్, మల్లేష్, సత్తనారి, దినేష్, లక్ష్మయ్య, జంపల్లి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

సిపిఎస్ కు వ్యతిరేకంగా ప్రవేశపెట్టిన జీవో 28 పత్రాలు దగ్ధం చేసి నిరసన వ్యక్తం చేస్తున్న ఉపాధ్యాయులు

మహాబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఆగస్టు 23

మహబూబాబాద్ లోని బాలికల ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజన విరామ సమయంలో సిపిఎస్ కు వ్యతిరేకంగా ప్రవేశపెట్టిన జీవో 28 పత్రాలు దగ్ధం చేసి నిరసన వ్యక్తం చేస్తున్న ఉపాధ్యాయులు ఈ కార్యక్రమంలో టిఎస్ సిపిఎస్ఈ యు జిల్లా అధ్యక్షుడు నాగమని మాట్లాడుతూ కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానం ఉద్యోగులను అభద్రతా భావానికి గురి చేసిందని ఈ విధానం వల్ల ప్రభుత్వానికి కూడా తీవ్రమైన నష్టం జరుగుతుందని ఈ విధానాన్ని వెంటనే రద్దుచేసి ఉద్యోగ ఉపాధ్యాయులకు మేలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు బాలాజీ కుమార్,హల్య, సత్యవతి మండల కమిటీ సభ్యులు, కిరణ్ కుమార్, శంకర్, సాయి కుమార్, శిరీష, రష్మిత, శిరీష, సృజన, లక్ష్మీ, తదితరులు పాల్గొన్నారు.

హామీలు నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

● పాదయాత్ర కాదు పనికిరాని యాత్ర

జనసముద్రం న్యూస్ ఆగస్టు24

కరీంనగర్ జిల్లా గంగాధర

గంగాధర మండలం మధురనగర్ గ్రామంలో అసెంబ్లీ కన్వీనర్ పెరుక శ్రవణ్‌కుమార్ ఆధ్వర్యంలో శనివారం మీడియా సమావేశం నిర్వహించారు ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేకల ప్రభాకర్ యాదవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మేకల ప్రభాకర్ యాదవ్ మాట్లాడుతూ అధికారంలోకి రావడం కోసం కాంగ్రెస్ పార్టీ సాధ్యం కానీ హామీలు ఇచ్చి, అధికారంలోకి వచ్చిన తర్వాత హామీలు నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందని 6 గ్యారంటీల అమలు పేరుతో 420 హామీలు ఇచ్చి రైతులను, మహిళలను, యువతను పూర్తిగా విస్మరించిందని విమర్శించారు.రైతు రుణమాఫీ విషయంలో రెండు లక్షల వరకు ఎలాంటి నిబంధనలు లేకుండా రుణమాఫీ చేస్తామని చెప్పి, ఇప్పుడు రైతులను అప్పుల బారిన పడేసారని అన్నారు. అదేవిధంగా మహిళలకు ప్రతినెల రూ.2500 ఆర్థిక సాయం అందిస్తామని చెప్పి, ఇప్పటివరకు ఆ హామీని అమలు చేయలేదని తెలిపారు. వృద్ధులకు 4000 పెన్షన్, ప్రతి ఆడబిడ్డకు తులం బంగారం, ఎలాంటి నిబంధనలు లేకుండా ప్రతి రైతుకు 15వేల రైతు భరోసా, కౌలు రైతులకు భరోసా వంటి అనేక హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ పార్టీ విఫలం చెందిందని అన్నారు. కేంద్ర ప్రభుత్వ నిధుల ద్వారానే గ్రామాలలో అభివృద్ధి జరుగుతుందని, కాంగ్రెస్ పార్టీ ఇప్పటివరకు ఒక్క గ్రామంలోనూ అభివృద్ధి పనులకు నిధులు కేటాయించలేదని అన్నారు. గ్రామపంచాయతీలకు నూతన భవనాలను నిర్మించడంలో మరియు అంగన్వాడి కేంద్రాలు నిర్మాణం ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామాలు ఎంతో అభివృద్ధి చెందుతున్నాయని నిధులు కేంద్ర ప్రభుత్వం ద్వారా వస్తే కాంగ్రెస్ పార్టీ గ్రామాలలో ప్రారంభోత్సవాలు చేసుకుంటూ తమ నిధులని చెప్పుకుంటున్నారు. కేంద్ర ప్రభుత్వం ద్వారా వచ్చిన నిధులు రాష్ట్ర ప్రభుత్వం అని చెప్పుకోవడం చాలా సిగ్గుచేటని ఈ సందర్భంగా అన్నారు. ఆదివారం గంగాధర మండలంలో నిర్వహించే కాంగ్రెస్ పార్టీ పాదయాత్ర ఎందుకు చేస్తున్నారో ముందుగా చెప్పాలని, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను ఎంతవరకు నెరవేర్చారో శ్వేతపత్రం విడుదల చేసిన తర్వాతే పాదయాత్ర చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. లేకపోతే ప్రజలు, మహిళలు, యువత పాదయాత్రను అడ్డుకుంటారని హెచ్చరించారు. గంగాధర మండలంలోని నారాయణపూర్ నిర్వాసితులను ఆదుకుంటామని, అలాగే ఇక్కడ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేస్తామని, చెప్పిన హామీలను స్థానిక ఎమ్మెల్యే నెరవేర్చలేదని పేర్కొన్నారు. స్థానిక ఎమ్మెల్యే కేవలం మాటలకే పరిమితమయ్యారు. చొప్పదండి నియోజకవర్గం లో ఎలాంటి అభివృద్ధి జరగలేదని అన్నారు.ప్రజా సమస్యలను పరిష్కరించిన తర్వాతే ఈ ప్రాంతంలో పాదయాత్ర చేయాలని స్పష్టం చేశారు. గతంలో పది సంవత్సరాలు అధికారంలో ఉన్న టీఆర్ఎస్ పార్టీ కూడా రైతుల సమస్యలు పరిష్కరించలేకపోయిందని, వారి పాలనలో యూరియా కోసం రైతులు కష్టపడి విషయం, రుణమాఫీ చేయకపోవడంతో ఆత్మహత్యలు చేసిన రోజులని మరువలేమన్నారు. టీఆర్ఎస్ చేసిన పాపాలే ఇప్పుడు రైతులను అప్పుల ఊబిలోకి నెట్టాయని విమర్శించారు. బిఆర్ఎస్, కాంగ్రెస్ రెండు పార్టీలూ ప్రజలను మోసం చేసి సాధ్యం కాని హామీలతో అధికారంలోకి వచ్చాయని, బిఆర్ఎస్‌కు గుణపాఠం చెప్పినట్టుగానే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్‌కూ ప్రజలు గుణపాఠం చెప్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి వైద రామానుజం,మండల అధ్యక్షులు పంజాల ప్రశాంత్, మోడీ రవీందర్,గాజుల మల్లేశం, బండ నరసింహారెడ్డి, ఎడెల్లి పరుశురాం, చిల్ల శ్రవణ్, మహేష్, మాజీ మండల అధ్యక్షులు కోల అశోక్, ఎడవెల్లి శశిధర్ రెడ్డి, తుమ్ నారాయణ, సదాల భాస్కర్, శ్రీపతి రాజేంద్రప్రసాద్, మల్యాల వినయ్ సాగర్, సుద్దాల రవీందర్ రెడ్డి, పెంచాల రాములు, గాలిపల్లి శ్రీనివాస్, మోతే నరసింహారెడ్డి, పోచంపల్లి నరేష్, శ్రీకాంత్, రేండ్ల శ్రీనివాస్, వోడ్నాల రాజు, బొమ్మకంటి రాజిరెడ్డి,తాళ్ల రాజశేఖర్, విజయేందర్ రెడ్డి, దేశెట్టి శ్రీనివాస్, పెరుక శంకర్, అనిల్, వేముల గంగయ్య, తదితర మండలాల బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విలువలతో కూడిన పాత్రికేయులుగా రాణించాలి

జనసముద్రం న్యూస్ జమ్మికుంట ఆగస్ట్ 23: శ్రీ రాజరాజేశ్వర ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ డిగ్రీ కళాశాల కరీంనగర్ లో, శనివారం జర్నలిజం సర్టిఫికెట్ కోర్స్ వీడ్కోలు కార్యక్రమం, సర్టిఫికెట్స్ ప్రదానోత్సవం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ కవి, పాత్రికేయులు అన్నవరం దేవేందర్ హాజరయ్యారు. వారు మాట్లాడుతూ జర్నలిజం సాహసంతో కూడుకున్న వృత్తి అని దానికి పరిశీలన, పరిశోధన, వాస్తవికత, నిష్పాక్షికత ఆభరణాలని అన్నారు. పాత్రికేయ విలువలను పెంచే విధంగా వృత్తి నైపుణ్యాలను అందిపుచ్చుకోవాలని పిలుపునిచ్చారు. కళాశాల ప్రధానాచార్యులు ఆచార్య కలువకుంట రామకృష్ణ మాట్లాడుతూ తెలుగు విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన జర్నలిజం చక్కటి ప్రణాళికతో కూడుకున్నదన్నారు. శీర్షిక నుండి మొదలుకొని ప్రతి అక్షరం, పదం, వాక్యం సమాజపు మేలునుకోరే విధంగా ఉండాలన్నారు. వార్తలు సంచలనాలకన్నా ప్రధానంగా సందర్భ శుద్ధితో కూడి ఉండాలని సూచించారు. తెలుగు విభాగ అధ్యక్షులు డా బూర్ల చంద్రశేఖర్ మాట్లాడుతూ పాత్రికేయ వృత్తి పరమపవిత్రమయిందని దాన్ని ప్రజల క్షేమం కోసం వాడుకోవాలని అన్నారు. అనంతరం ముఖ్య అతిథి చేతుల మీదుగా విద్యార్థులకు సర్టిఫికెట్ల ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగు విభాగ అధ్యాపకులు బూర్ల వేంకటేశ్వర్లు, డా. డి ప్రకాష్, డాక్టర్ ఆర్ శ్రీనివాస్, మెట్టు వేంకటేశ్వర్లు, డా. పాత అశోక్, డా. పి. చైతన్య, డా. టి. భోజన్న, డా. పి. అనిల్, పి.శంకర్, విద్యార్థులు పాల్గొన్నారు.

చావా ఫౌండేషన్ సహకారంతో టిబి వ్యాధిగ్రస్తులకు న్యూట్రిషన్ కిట్స్ పంపిణీ

యాదాద్రి భువనగిరి జిల్లా (ఆగస్టు.23)

జనసముద్రం న్యూస్

భువనగిరి పట్టణంలోని శ్రీ ఆర్ కె హాస్పిటల్ మరియు చావా ఫౌండేషన్ ఆధ్వర్యంలో జిల్లా గవర్నమెంట్ ఆసుపత్రి నందు టిబి వ్యాధిగ్రస్తులకు టిబి నిర్మూలన కార్యక్రమం ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ సాయి శోభ ఆధ్వర్యంలో శ్రీ ఆర్కే హాస్పిటల్ మరియు చావా ఫౌండేషన్ అధినేత డాక్టర్ చావా రాజ్ కుమార్ మరియు డాక్టర్ చావా అశ్లేష చే న్యూట్రిషన్ కిట్స్ పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో టిబి నిర్మూలన కార్యక్రమం జిల్లా కార్యవర్గం డాక్టర్లు డాక్టర్ యామిని మరియు డాక్టర్ నిరోషా అలాగే స్టాఫ్ గిరి,సైదులు మరియు శ్రీ ఆర్ కె హాస్పిటల్ ఇంచార్జీ కొండల్ రెడ్డి, హాస్పిటల్ సిబ్బంది మరియు జిల్లా ఆసుపత్రి ఇతర సిబ్బంది పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి హాజరైన టిబి వ్యాధిగ్రస్తులకు డాక్టర్లు టిబి ని నియంత్రించడం కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తలు మరియు క్రమం తప్పకుండా మందులు తీసుకోవాలని సూచించారు.మందులతో పాటు బలవర్ధకమైన ఆహారం తీసుకోవడం చాలా అవసరం అని,దానితో టిబి నిర్మూలన సాధ్యమవుతుందని తెలియజేశారు.పేద ప్రజలు ఆర్థిక ఇబ్బందుల కారణంగా బలవర్ధకమైన ఆహారం తీసుకోలేకపోతున్నారని, అందువల్లనే డోనార్లను సేకరించి వారి ద్వారా వ్యాధిగ్రస్తులకు పోషక ఆహారం కిట్లు అందజేస్తున్నామని ప్రోగ్రాం ఆఫీసర్ శోభ తెలియజేశారు.డాక్టర్ రాజకుమార్ మాట్లాడుతూ టిబి నిర్మూలన కోసం గవర్నమెంట్ అందజేస్తున్న మందులను క్రమం తప్పకుండా పూర్తి కోర్సు పూర్తి అయ్యేవరకు ఉపయోగించాలని,మందులు ఆపకూడదని దాని వలన మళ్లీ వ్యాధి వచ్చే అవకాశం ఉందని,కాబట్టి వైద్యుల సూచన మేరకు పూర్తిగా మందులు వాడాలని,అవసరమగు పరీక్షలు క్రమం తప్పకుండా తీసుకోవాలని సరైన పోషకాహారం తీసుకోవాలని సూచించారు.

రాఘవపురం నుండి వెంకిర్యాల రోడ్డుకు మరమత్తులు చేయాలి

● గడ్డం వెంకటేష్ డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి

యాదాద్రి భువనగిరి జిల్లా (ఆగస్టు.23)

జనసముద్రం న్యూస్

బీబీనగర్ మండలం వెంకిర్యాల గ్రామంలో డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో యువజన సర్వే నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా సర్వే అనంతరం గ్రామంలో నెలకొన్న సమస్యలపై పరిశీలన చేయడం జరిగింది.రాఘవపురం నుండి వెంకిర్యాలకు వచ్చే రోడ్డు గుంతల మాయంగా మారి ప్రమాదాలకు కారణం అవుతున్న తరుణంలో చేయాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్ డిమాండ్ చేశారు.గతంలో పరిపాలించిన టిఆర్ఎస్ ప్రస్తుతం పరిపాలిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాలు పదవులు కాపాడుకోవడం తప్ప,ప్రజా సమస్యలపై కనీస దృష్టి లేకుండా పరిపాలన చేస్తున్నారని వారు అన్నారు.రాఘవపురం నుండి వెంకిర్యాల గ్రామం మీదుగా అనేకమంది విద్యార్థులు పరిశ్రమలలో పనిచేసే కార్మికులు,గ్రామస్తులు రాత్రి సమయాలలో ప్రయాణాలు చేస్తుంటారు.రోడ్డు గుంతలుగా మారి వర్షం కారణంగా అనేక ప్రమాదాలు జరిగిన సందర్భాలు కూడా ఉన్నాయి.అనేక మంది ప్రాణాలు సైతం కోల్పోయిన పరిస్థితి ఉన్నదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు మారుతున్న పాలకులు మారుతున్న రోడ్డు మాత్రం మారడం లేదని వారు అన్నారు.ఎన్నికల సమయంలో ఓట్ల కోసం అనేక వాగ్దానాలు చేసి గెలవగానే ప్రజా సమస్యలను పక్కన పెడుతున్న నాయకులకు గ్రామాలకు అభివృద్ధిపై కనీసం దృష్టి లేదని వారు విమర్శించారు.ఓట్ల సమయంలో తప్ప మిగతా సమయాలలో గ్రామాల పర్యటన చేయడంలో ప్రజా ప్రతినిధులు పూర్తిగా విఫలమయ్యారని వారు అన్నారు.ప్రత్యేక అధికారుల పాలనలో గ్రామాల అభివృద్ధి కుంటుపడిందని గ్రామాల అభివృద్ధికి కేటాయిస్తే తప్ప అభివృద్ధిలో గ్రామాలు ముందుకు పోవాలని వారు సూచించారు.నాయకులకు అధికారులకు కనీసం చిత్తశుద్ధి ఉంటే రోడ్డు మరమ్మత్తు పనులను వెంటనే పూర్తిచేసి,ప్రజల ప్రాణాలను కాపాడాలని వారు డిమాండ్ చేశారు.వీరితోపాటు డివైఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు మాదారం శివకుమార్, గ్రామ యువత ఎదులాబాద్ లక్ష్మీనారాయణ, శివకుమార్, జీవన్, సాయి తదితరులు పాల్గొన్నారు.

చలో ఇంద్రపార్క్ ఈనెల 25న ఆర్ కృష్ణయ్య చేపడుతున్న సత్యాగ్రహ దీక్షను విజయవంతం చేయాలి

● బీసీలకు 42 శాతం రిజర్వేషన్లతో స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లాలి లేకుంటే యుద్ధమే

● బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కన్వీనర్ పల్లగొర్ల మోదీరాందేవ్ యాదవ్

యాదాద్రి భువనగిరి జిల్లా (ఆగస్టు.23)

జనసముద్రం న్యూస్ భువనగిరి:-

బీసీలకు స్థానిక సంస్థల్లో 42% రిజర్వేషన్లు కల్పించాలని ఈ నెల 25న ఇందిరాపార్కు వద్ద బీసీ సంఘం జాతీయ అధ్యక్షులు రాజ్యసభ ఎంపీ ఆర్.కృష్ణయ్య చేపడుతున్న సత్యాగ్రహ దీక్షను విజయవంతం చేయాలని భువనగిరిలో విద్యార్థులతో కలిసి కరపత్రం ఆవిష్కరించారు.బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కన్వీనర్ పల్లగొర్ల మోదీరాందేవ్ యాదవ్, సామాజికవేత్త బట్టు రామచంద్రయ్య, జిల్లా ఉద్యోగుల సంఘం గౌరవ అధ్యక్షులు సింగనబోయిన మల్లేశం పాల్గొన్నారు.వారు మాట్లాడుతూ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి బీసీ డిక్లరేషన్ లో ఇచ్చినవన్నీ అమలు చేయాలి.స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లతో ఎన్నికలకు పోవాలి.లేకపోతే యుద్ధమే,బీసీలు అంటే కేవలం ఓట్లు వేసే యంత్రాలుగానే భావిస్తున్నార ఎమ్మెల్యేలు మీరే,ఎంపీలు మీరే,ముఖ్యమంత్రి మీరే,బీసీలు సర్పంచులు అయితే కూడా ఓర్వలేరా,ఇదేనా మీ ప్రజాపాలన బీసీలు రాజకీయంగా 14% దాటలే ఉద్యోగ పరంగా 12% దాటలేదు 60 శాతం ఉన్న బీసీలకు 79 సంవత్సరాలుగా అన్యాయమే జరుగుతుంది.బిల్లుల అమలు విషయమై ప్రజా పోరాటంతో పాటు న్యాయపోరాటం కూడా చేయాల్సి ఉంది.రాష్ట్ర అసెంబ్లీ ఆమోదించిన రెండు బీసీ బిల్లులు గవర్నర్ వద్ద పెండింగులో వున్నాయి.మూడు నెలలు గడిచిపోయింది.ఆ బిల్లులను వారు తిరస్కరించడం గాని, ఆమోదించడం గాని చేయలేదు.గతంలో ఇదే మాదిరి తమిళనాడు ప్రభుత్వం బిల్లులను గవర్నర్ కు పంపినప్పుడు గవర్నర్ సుదీర్ఘకాలం పాటు పెండింగ్ లో పెట్టడం జరిగింది.ఈ విషయంలో తమిళనాడు ప్రభుత్వం సుప్రీంకోర్టుకు పోవడం జరిగింది.సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం బిల్లు అంగీకరించారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పించాలని,ఈనెల 25వ తేదీన బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు రాజ్యసభ ఎంపీ ఆర్.కృష్ణయ్య చేపట్టే సత్యాగ్రహ దీక్షను విజయవంతం చేయాలని కోరారు.ఈ సమావేశంలో సామాజికవేత్త బట్టు రామచంద్రయ్య, జిల్లా ఉద్యోగుల సంఘం గౌరవ అధ్యక్షులు సింగనబోయిన మల్లేశం, శ్రీరామ్, వైష్ణవి, భాస్కర్, శిరీష, ఉమా, మహాలక్ష్మి, రమణ, రమాదేవి, ఉషశ్రీ తదితరులు పాల్గొన్నారు.

సురవరం సుధాకర్ రెడ్డి మృతదేహానికి నివాళులర్పించిన ఎంపీ చామల

యాదాద్రి భువనగిరి జిల్లా (ఆగస్టు.23)

జనసముద్రం న్యూస్ భువనగిరి:-

సీపీఐ అగ్రనేత నల్లగొండ మాజీ ఎంపీ సురవరం సుధాకర్ రెడ్డి అనారోగ్యంతో కేర్ హాస్పటల్లో చికిత్స పొందుతూ మృతి చెందారు. కేర్ హాస్పిటల్ కి వెళ్లి వారి పార్థివ దేహానికి భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి నివాళులర్పించి, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసారు.

ఎర్ర జెండా ముద్దుబిడ్డ కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి మృతి సిపిఐ కి లౌకిక ప్రజాస్వామ్య శక్తులకు తీరని లోటు

జన సముద్రం న్యూస్ ఆగస్టు 24

నల్గొండ జిల్లా. దేవరకొండ

సి పి ఐ.అగ్ర నాయకులు,ఎర్రజెండా ముద్దు బిడ్డ, మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి,నల్గొండ మాజీ పార్లమెంట్ సభ్యులు,ఉత్తమ పార్లమెంటేరియన్ కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి గారి మృతి సిపిఐ కి,లౌకిక,ప్రజాస్వామ్య శక్తులకు తీరని లోటు అని వారి మృతి కి సంతాపం తెలిపిన సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహా రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ.ఎ.ఐ.ఎస్.ఎఫ్ విద్యార్థి ఉద్యమం నాయకుడిగా మొదలైనరాజకీయ ప్రస్థానం ,సి.పి.ఐ.ఉమ్మడిరాష్ట్ర కార్యదర్శి గా నల్లగొండ పార్లమెంటు సభ్యులుగా సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శిగా బడుగు బలహీన అట్టడుగు వర్గాల అభ్యున్నతికి కోసం,జీవితమంతా రైతులు,కూలీలు, కార్మికుల మధ్యతరగతి ప్రజల హక్కుల కోసం అంకితమిచ్చారు అణగారిన వర్గ ప్రజల హక్కులకై నిరంతరం పోరాటాలు సాగించారు. నల్లగొండ జిల్లా పెండింగ్ ప్రాజెక్టుల కోసం పాదయాత్ర నిర్వహించి ఫ్లోరైడ్ సమస్యల పై పార్లమెంట్లో సుధీర్ఘ ఉపన్యాసం చేసి అహర్నిశలు ఉద్యమ పోరాటాలతో పాటు పార్టీ పటిష్టత కోరికు తుది శ్వాస వరకు మిరు చూపిన పోరాట పటిమ రాబోయే తరాలకు దిక్సూచి మీ మరణం తో కమ్యూనిస్ట్ పార్టీ ఒక ధ్రువతారను కోల్పోయిన మీ అశయ సాధన అజరామరం ఎర్రజెండా పట్ల వారికి ఉన్న నిబద్ధత, క్రమశిక్షణ, ధైర్యం తరతరాలకు స్ఫూర్తినిస్తుంది. వారి ఆలోచనలు, మార్గదర్శకత్వం ఎప్పటికీ ఉంటాయని, నల్లగొండ జిల్లాతో వారికి విడదీయాలని బంధం ఉందని, వారితో పెండింగ్ ప్రాజెక్టుల కోసం పాదయాత్రలు, అనేక ప్రజా సమస్యల పరిష్కారం కోసం జరిగిన పోరాటాలలో వారితో కలిసి పాల్గొనే అవకాశం కలిగిందని వారన్నారు

ఎమ్మార్పీఎస్ 26న కల్వకుర్తి పార్థసారథి ఫంక్షన్ హాల్లో జరిగే పెన్షన్ దారుల సభకు తరలి రావాలి.

కల్వకుర్తి జనసముద్రం న్యూస్

ఆగస్టు 24

చేయూత పెన్షన్ 4 వేలకు, వికలాంగుల పెన్షన్ 6 వేలకు పెంచాలని, అర్హులైన ప్రతిఒక్కరికి పెన్షన్ మంజూరి చేయాలని డిమాండ్ చేస్తూ సెప్టెంబర్ 9న పరేడ్ గ్రౌండ్లో లక్షలాది మందితో జరిగే పెన్షన్ దారుల మహాగర్జనను విజయవంతం చేయాలని కోరుతూ ... అదేవిధంగా26న కల్వకుర్తిలో జరిగే పెన్షన్ దారుల సన్నాహక సభకు గ్రామాల నుండి అధిక సంఖ్యలో పెన్షన్ దారులు తరలి వచ్చి విజయవంతం చేయాలని పిలుపు నివ్వడం జరిగింది... ఈరోజు కల్వకుర్తి మండలం లోని మార్చల్ల.. జిల్లెల్ల.. కురుమిద్ద ..జీడిపల్లి.. గ్రామాలలో మీటింగ్ నిర్వహించడం జరిగింది... ఈ కార్యక్రమం విజయ్ మాదిగ ఏర్పాటు చేయగా MRPS నాయకులు.. రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు తుడుం కిరణ్ మాదిగ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో MRPS కల్వకుర్తి నాయకులు పెరుమాళ్ళ విజయ్ జోగు విష్ణు మాదిగ నేరటి నాని మాదిగ జిల్లెల్ల బాలుజాంగయ్య మహేందర్ విష్ణు మక్తల బాలుజాంగయ్య కృష్ణయ్య రాములు రవి తదితరులు పాల్గొన్నారు.

తహశీల్దార్ కార్యాలయం ముందు నిర్వహిస్తున్న ధర్నాను జయప్రదం చేయండి

● సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మ

యాదాద్రి భువనగిరి జిల్లా (ఆగస్టు.23)

జనసముద్రం న్యూస్

భువనగిరి మండల వ్యాప్తంగా ప్రజలు ఎదురుకుంటున్న సమస్యలు పరిష్కరించాలని, రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటినీ అమలు చేయాలని,ఈనెల 30 న భువనగిరి తహశీల్దార్ కార్యాలయం ముందు నిర్వహిస్తున్న ధర్నాలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మ పిలుపునిచ్చారు. శనివారం రోజున స్థానిక సుందరయ్య భవన్ భువనగిరిలో సిపిఎం భువనగిరి మండల కమిటీ సమావేశం జిల్లా కమిటీ సభ్యులు దయ్యాల నర్సింహ అధ్యక్షున జరుగగా ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా నర్సింహ పాల్గొని మాట్లాడుతూ గ్రామాల్లో పాలకపక్షం లేకపోవడం వల్ల అనేక సమస్యలు పేరుకపోయాయని అన్నారు. ప్రధానంగా మంచినీళ్లు, విద్యుత్తు, మురికి కాలువలు లాంటి సమస్యలు గ్రామాలలో పెద్ద ఎత్తున తిష్ట వేశాయని,మొన్న పడిన వర్షాలకు రోడ్లకు గుంతలు ఏర్పడ్డాయని,వాటిని పట్టించుకునే నాధుడే లేడని అన్నారు.పంచాయతీ కార్యదర్శులు సమస్యలు పరిష్కరించమంటే అప్పులు చేసి ఎంతకాలం పనులు చేపించాలని ఆవేదన పడుతున్నారని అన్నారు.గ్రామాల ఇంచార్జ్ అధికారులు పేరుకు తప్ప వారు గ్రామాలను సందర్శించే పరిస్థితి లేదని విమర్శించారు.మరో పక్క కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు అనేక వాగ్దానాలు ఇచ్చారని,ఒకటి రెండు తప్ప ఏ ఒక్కటి సరిగ్గా అమలు జరపలేదని అన్నారు.గ్రామాలలో పెన్షన్స్,అందరికీ ఇందిరమ్మ ఇల్లు,వ్యవసాయతర కుటుంబాలకు 12,500 రూపాయలు,దళితులకు అంబేద్కర్ పథకం,గ్యాస్ సబ్సిడీ,మహిళలకు ఆర్థిక సహకారం లాంటివి అమలు చేయాలు వేయడం లేదని అన్నారు.ఈ వాగ్దానాలను అమలు చేయాలని,ప్రజా సమస్యలు పరిష్కరించాలని తహశీల్దార్ కార్యాలయం ముందు నిర్వహిస్తున్న ధర్నాలో రైతులు, వ్యవసాయ కూలీలు, వృత్తిదారులు,పేదలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని నర్సింహ కోరారు.ఈ సమావేశంలో మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య,మండల కార్యదర్శివర్గ సభ్యులు కొండ అశోక్,కొండమడుగు నాగమణి,మండల కమిటీ సభ్యులు పాండాల మైసయ్య,అబ్దులపురం వెంకటేశ్, మోటే ఎల్లయ్య ,కొండపురం యాదగిరి, బొల్లెపల్లి లీల, మధ్యపురం బాల్ నరసింహ, కళ్లెం లక్ష్మీనరసయ్య తదితరులు పాల్గొన్నారు.

యూరియా కొరతపై మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ రైతు నిరసన

జనసముద్రం న్యూస్ ఆగస్టు24

కరీంనగర్ జిల్లా గంగాధర

గంగాధర మండలం మధురానగర్ చౌరస్తాలో చొప్పదండి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ ఆధ్వర్యంలో స్థానిక బీఆర్ఎస్ నాయకులతో కలిసి యూరియా కోసం ఫ్లకార్డులు పట్టుకొని రైతు – నిరసన వ్యక్తం చేశారు. జై జవాన్ జై కిసాన్ రైతులతో చలగాటమా రైతు వ్యతిరేక ప్రభుత్వం గద్దె దిగాలని అంటూ నినాదాలు చేశారు. మీనాక్షి నటరాజన్ పర్యటన నేపథ్యంలో.... ఆనాటి రోజులు తెస్తాడు రేవంతన్న అనే పాటకు సజీవ సాక్ష్యం గా రైతుల పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులపై అవగాహన లేని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ రాష్ట్రంలో పాలన కొనసాగిందన్నారు. సబ్సిడీ ఎత్తివేయాలనే ఉద్దేశంతో కమీషన్ల కోసం ఎరువుల కొరతను సృష్టించి ప్రైవేటు పరం చేసేందుకు కుట్ర పన్నుతున్నారు. కిషన్ రెడ్డి రేవంత్ రెడ్డి లకు రైతు పోరాటాలు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. కేసీఆర్ ముఖ్యమంత్రి హయాంలో రైతులకు ఏలాంటి కొరత లేకుండా ముందస్తుగా ఎరువులను దిగుమతి చేశారని గత పదేళ్ళలో ఏనాడైనా రైతులు చెప్పులను క్యూ లైన్లలో నిలబెట్టిన దాఖలాలు లేవని గుర్తు చేశారు. ఎరువుల కోసం ధర్నాలను చేస్తున్న రైతులపై పోలీసులు విచక్షణా రహితంగా లాఠీచార్జి చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. రైతుల ఆత్మహత్య ల కోసమేనా మిమ్మల్ని ప్రజలు గెలిపించిందని.....మీనాక్షి నటరాజన్ పర్యటన జనహిత యాత్ర కాదు అది జన హింస పాదయాత్ర అని .... పాదయాత్ర లో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను తులం బంగారం.కళ్యాణలక్ష్మి. రైతు భరోసా నాలుగు వందల ఇరవై హామీలను నెరవేర్చిన తర్వాతనే జిల్లాలో పాదయాత్ర చేయాలని డిమాండ్ చేశారు. రైతుల పక్షాన బిఆర్ ఎస్ పార్టీ అనునిత్యం పోరాడుతుందన్నారు. పనుల జాతర కాదది పనిపాట లేని జాతరని ఎద్దేవా చేశారు. గతంలో బిఆర్ ఎస్ పార్టీ హాయంలో వేసిన అభివృద్ధి శంకుస్థాపన శిలాపలకాలు తప్ప కాంగ్రెస్ ప్రభుత్వం కొత్తగా చేసిందేమీ లేదని మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ అన్నారు ఈ కార్యక్రమం లో మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు నవీన్ రావ్ కార్యకర్తలు పాల్గొన్నారు

ఆదివాసీలపై ఆపరేషన్ కగార్ అత్యాకాండను ఆపాలి

● కాల్పుల విరమణ పాటించాలి

● రేపు వరంగల్ పట్టణంలో జరిగే బహిరంగ సభను జయప్రదం చేయండి

● బట్టు రామచంద్రయ్య

యాదాద్రి భువనగిరి జిల్లా (ఆగస్టు.23)

జనసముద్రం న్యూస్ భువనగిరి:-

ఆదివాసీలపై ఆపరేషన్ కగారు హత్యకాండను ఆపివేయాలని,కాల్పుల విరమణ పాటించాలని కోరుతూ రేపు వరంగల్ పట్టణంలో నిర్వహిస్తున్న బహిరంగ సభను జయప్రదం చేయాలని, ఆదివాసి హక్కుల పోరాట సంఘీభావ వేదిక ఉమ్మడి నల్లగొండ జిల్లా కన్వీనర్ బట్టు రామచంద్రయ్య పిలుపునిచ్చారు.శనివారం రోజున భువనగిరి పట్టణంలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో బహిరంగ సభ పోస్టర్ ను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా బట్టు రామచంద్రయ్య మాట్లాడుతూ ప్రపంచంలో, దేశంలో ఆదివాసులు జీవించే హక్కు పూర్తిగా ప్రమాదంలో పడిందని ఆవేదన వెలిబుచ్చారు.తర తరాలుగా దట్టమైన అడవులు, కొండలతో, జంతువులతో గడిపిన ఆదివాసీల సాంస్కృతిక జీవన వ్యవస్థ, వారసత్వం ధ్వంసం చేయబడుతుందని అన్నారు. సామ్రాజ్యవాదం ముసుగులో జరిగే విధ్వంసకర అభివృద్ధిలో దుర్భరమైన జీవనాన్ని ఆదివాసులు గడుపుతున్నారని ఆవేదన వ్యక్తపరిచారు. ఆదివాసుల జీవించే హక్కు నిరంతరాయంగా వేటాడబడుతున్నదని, రాజ్యాంగంలో పేర్కొన్న ప్రాథమిక హక్కుగా ఉన్నటువంటి జీవించే హక్కు కూడా ఆపరేషన్ కగార్ పేరుతో పూర్తిగా అణిచివేతకు గురవుతున్నారని అన్నారు. కేంద్రంలోని మోడీ బిజెపి ప్రభుత్వం తన అనుయాయులైన అంబానీ, అదాని లాంటి కార్పొరేట్ శక్తులకు అడవి సంపదను దోచి పెట్టడానికి ఈ ఆపరేషన్ కగారు పేరుతో హత్యాకాండను కొనసాగిస్తున్నారని, ఈ విధానాలకు వ్యతిరేకంగా ఆగస్టు 24న ఉదయం 10 గంటలకు వరంగల్ పట్టణంలోని అంబేద్కర్ భవనంలో నిర్వహిస్తున్న బహిరంగ సభలో ప్రజాతంత్ర వాదులు, లౌకికవాదులు, అభ్యుదయవాదులు, ప్రజాసంఘాల బాధ్యులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని రామచంద్రయ్య కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు కొండమడుగు నర్సింహ్మ,దయ్యాల నర్సింహ,పల్లెర్ల అంజయ్య, అశోక్, నాగమణి ,మైసయ్య, వెంకటేశ్, ఎల్లయ్య, యాదగిరి, లీల, బాల్ నరసింహ, లక్ష్మీనరసయ్య తదితరులు పాల్గొన్నారు.

పూనకాలు సినిమా పాటలు విడుదల చేసిన రవాణా శాఖ

● బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్.

జనసముద్రం న్యూస్ ప్రతినిధి హుస్సేన్

శోభ క్రియేషన్స్ సంస్థ పతాకంపై గత రెండు సంవత్సరాలుగా రూపుదిద్దుకుంటున్న పూనకాలు లోడింగ్ సినిమా ఆడియో పాటలు చిగురుమామిడి మండల పరిధిలోని సుందరగిరి గ్రామంలో మెగాస్టార్ చిరంజీవి పుట్టినరోజున మంత్రి పొన్నం ప్రభాకర్ సమక్షంలో కేకు కట్ చేసి మెగాస్టార్ చిరంజీవి కి జన్మదిన శు భాకాంక్షలు తెలిపిన దర్శకుడు బి వి అంజని ప్రసాద్, నిర్మాత సుద్దాల చంద్రయ్య, సహ నిర్మాతలు ఆకుల రాజు పటేల్, గూడూరు శ్రీనివాస్, నటీనటులు సాంకేతిక నిపుణులు మెగాస్టార్ చిరంజీవికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు అనంతరం రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చిన్న సినిమాలకు రాయితీ కల్పిస్తూ కళాకారులను అలాగే నిర్మాతలను ఆదుకుంటుందని చెప్పారు అలాగే మధ్యకాలంలో సినిమా కళాకారులు తమ వేతనాల సవరణలో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కార్మికులు సమ్మె చేస్తున్న విషయము అందరికీ తెలిసిందేనని సినిమా కార్మికుల సమస్యలను ప్రభుత్వ పరిగణలోకి తీసుకొని ఒక నిర్ణయానికి రావడం జరుగుతుందని అన్నారు అనంతరం దర్శకుడు మాట్లాడుతూ గత జన్మలో తల్లి చావుకు కారకుడైన ఒక కొడుకు ప్రస్తుతం మళ్ళీ జన్మించి ఆ తల్లి రుణం ఎలా తీర్చుకున్నాడు అన్నది ముఖ్య కథ అంశం చిత్రాన్ని ద్విభాషా చిత్రంగా సోషియో ఫాంటసీగా తెరకెక్కిస్తున్నామని దర్శకుడు తెలిపారు చిత్రంలోని నటీనటులు. సుద్దాల చంద్రయ్య, సీతామహాలక్ష్మి, గూడూరు శ్రీనివాస్, శ్రీలత, అశ్విన్ పీతాంబర్, ఝాన్సీ రాణి, హర్షవర్ధన్, నిహారిక, రాధిక, లావణ్య, మాధవి ఒక ప్రత్యేక సాధువు పాత్రలో బి ఆర్ మౌళి. తదితరులు నటిస్తున్నారు సాంకేతిక నిపుణులు, కెమెరా, విక్రమ్ డి ఓ పి,జవహర్లాల్ రాజు, మేకప్ శ్రీరామోజు అశోక్, సంగీతం ఎల్. శంకర్, ఫైట్స్ అవినాష్, బివి అంజనీ ప్రసాద్, నిర్మాత సుద్దాల చంద్రయ్య, సహ నిర్మాతలు ఆకుల రాజు పటేల్, గూడూరి శ్రీనివాస్, తోట హనుమంతు పటేల్, సారాధ్యం, రచన, దర్శకత్వం బివి అంజనీ ప్రసాద్.

టెక్స్టైల్ వ్యాపారిపై మోసం కేసు

జనసముద్రం న్యూస్ ఆగస్టు 24 కరీంనగర్ జిల్లా గంగాధర

గంగాధర మండలం గర్షకుర్తి గ్రామానికి చెందిన మిట్టపెల్లి రాజేశం చీరల వ్యాపారం చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. అతని ఇంట్లో అద్దెకు ఉంటూ వ్యాపారం చూసుకుంటున్న తమిళనాడు రాష్ట్రానికి చెందిన వినోత్ రాజ్‌తో పరిచయం ఏర్పడింది. మొదట్లో రాజేశం, వినోత్‌కు చీరలు ఇచ్చి డబ్బులు తీసుకునేవాడు.అయితే, కొంతకాలానికే వినోత్ రాజ్ తనపై నమ్మకం పెంచుకొని రాజేశం మరియు గ్రామానికి చెందిన ఇతరుల వద్ద నుండి మొత్తం రూ.70,27,800/- విలువైన టెక్స్టైల్ దుస్తులు వ్యాపార నిమిత్తం తీసుకున్నాడు. అయితే, బాకీ డబ్బులు చెల్లించకుండా ఎస్కేప్ అయినట్లు ఈ విషయం పై బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేయగా, గంగాధర ఎస్ఐ బి. వంశీ కృష్ణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు

జిల్లా కలెక్టర్ ను కలిసిన కేబుల్ ఇంటర్నెట్ ఆపరేటర్ లు

యాదాద్రి భువనగిరి జిల్లా (ఆగస్టు.23)

జనసముద్రం న్యూస్

యాదాద్రి జిల్లా కేబుల్ ఆపరేటర్ల అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ హనుమంతరావు కలిశారు.జిల్లా వ్యాప్తంగా ఉన్న కేబుల్ ఆపరేటర్ల ప్రధాన సమస్య అయిన ఎలక్ట్రిక్ స్తంభాల పై నుండి ఉన్న కేబుల్ వైర్లను తొలగించవద్దని వినతి పత్రాన్ని అందజేశారు.కరెంటు స్తంభాలపై ఉన్న కేబుల్ వైర్లను తొలగించవద్దని విద్యుత్ అధికారులను ఆదేశించారు.జిల్లా కలెక్టర్ త్వరలోనే సమస్యను పరిష్కరించుకోవాలని సూచించారు .కేబుల్ ఆపరేటర్లకు విద్యుత్ అధికారులు సంయుక్తంగా సమస్యను పరిష్కరించుకోవాలని సూచించడం జరిగింది.యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా విద్యుత్ స్తంభాలపై ఉన్న కేబుల్ వైర్లను తొలగించడం కారణంగా జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రసారాలు మూగబోయాయి.దీంతో జిల్లా కేబుల్ ఆపరేటర్ల అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ను కలిసి వినతి పత్రాన్ని అందజేశారు.వారి ప్రధాన సమస్య అయిన విద్యుత్ వైర్ల పై నుండి ఉన్న కేబుల్ వైర్లను తొలగించవద్దని ముందస్తుగా వారు సమాచారం ఇవ్వాలని కోరారు.

త్రో బాల్ విజేత వెంకట్రావుపల్లి

జనసముద్రం న్యూస్, చిన్న శంకరంపేట మండలం, ఆగస్టు 23, మెదక్ జిల్లా,

మెదక్ ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో ఇషా ఫౌండేషన్ అధ్వర్యంలో నిర్వహించిన గ్రామోత్సవం కార్యక్రమంలో మహిళల విభాగంలో త్రో బాల్ విజేతగా వెంకట్రావుపల్లి గ్రామం నుండి పాల్గొన్న సోమేశ్వర జట్టు నిలిచింది. ఈ గ్రామం నుండి రెండు జట్లు పాల్గొన్నాయి ఈ జట్లను మాజీ ఎంపీటీసీ కర్రోళ్ల నాగరాజు గారు శాలువాలతో సత్కరించి వారిని ప్రోత్సహించారు. ఇదే విధంగా రాష్ట్ర స్థాయిలో కూడా మన గ్రామ జట్టు విజేతగా నిలిచి మంచి పేరు తీసుకురావాలని కొనియాడారు. అదే విధంగా తమ గ్రామంలో ప్రతి ఏటా మహిళల కోసం ఇలాంటి ఆటల పోటీలు నిర్వహించి మహిళలను ప్రోత్సహిస్తామని తెలిపారు.

ప్రెస్ క్లబ్ జిల్లా కార్యవర్గ సభ్యులు భాశెట్టి హరీష్ పుట్టినరోజు వేడుకలు

కోరుట్ల నియోజకవర్గం (ఆగస్టు23)

జన సముద్రం న్యూస్ మెట్ పల్లి:

టీయూడబ్ల్యూజే(ఐజేయు) ప్రింట్ మీడియా జిల్లా కార్యవర్గ సభ్యులు బాశెట్టి హరీష్ పుట్టినరోజు వేడుకలు మెట్ పల్లి ప్రెస్ క్లబ్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలోఅధ్యక్షుడు బూరం సంజీవ్ ,జనరల్ సెక్రెటరీ మహమ్మద్ అజీమ్ ఉపాధ్యక్షులు జంగం విజయ్ సాజిద్ పాషా, గౌరవ అధ్యక్షులు మాసుల ప్రవీణ్, గౌరవ సలహాదారులు దాసం కిషన్ ,క్యాషియర్ మక్సూద్, జాయింట్ సెక్రెటరీ పుండ్ర శశికాంత్ రెడ్డి పింజరి శివ, ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఎండి సమీయుద్దీన్, కార్యవర్గ సభ్యులు పోనగాని మహేందర్, కుర్ర రాజేందర్ ,యానం రాకేష్ ,రఫీ ఉల్లా, సోహెల్ , హైమద్, ముత్యాల రమేష్ , ఎండి అఫ్రోజ్ ,విజయసాగర్, సభ్యులు ఆగ సురేష్,బొల్లం రాజు,ఆదిల్ పాషా, ఏసమేని గణేష్ ఎండి అభిద్, ఓంకార్ శ్రీనివాస్, గట్టేపెల్లి రాజశేఖర్ అమ్ముల ప్రవీణ్ ఎస్పీ రమణ తదితరులు పాల్గొన్నారు.

సురబాక వెంకన్న కుటుంబ సభ్యులను పరామర్శించి కుటుంబానికి 25 కేజీ ల రైస్ బ్యాగు అందజేత

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఆగస్టు 23

మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం కాచనపల్లి గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న గ్రామం మొట్ల గూడెం గ్రామానికి చెందిన సురబాక వెంకన్న సురబాక వెంకన్న స్వర్గస్తులైనారని తెలుసుకొని వారి యొక్క కుటుంబాన్ని ఓదార్చి మనోధైర్యం చెప్పి కాంగ్రెస్ పార్టీ మీకు అండగా ఉంటుందని చెప్పారు రేపు అనగా 24-8-2025 ఆదివారం రోజున సురబాక వెంకన్న గారి దశదిన కర్మలు ఉన్నందున కాంగ్రెస్ పార్టీ నాయకుడు పర్షిక రాజు చేయూతగా 25 కేజీల రైస్ బ్యాగును వితరణగా ఆర్థిక సహాయం అందజేశారు గ్రామంలో సేవ కార్యక్రమంల ముందుండి ప్రతి పేద కుటుంబానికి అండగా నిలుస్తామని తెలిపారు యొక్క కార్యక్రమంలో ,ఏప నాగేశ్వరావు ,చింత బాటయ్య ,చింత రాములు ,చింత పాపారావు ,తాటి లక్ష్మీనారాయణ ,చింత శ్రీరాములు,తాటి రమేష్ ,తాటి శ్రీకాంత్ ,పులసమ్ సామి , చింత సాయి

షాదీ ముబారక్ కళ్యాణి లక్ష్మి చెక్కులు పంపిణీ ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్.

జనసముద్రం న్యూస్ ప్రతినిధి హుస్సేన్)

కల్యాణ లక్ష్మీ షాధి ముబారక్ చెక్కులు పంపిణీ చేసిన కోరుట్ల ఎమ్మెల్యే డా.కల్వకుంట్ల సంజయ్. మెట్‌పల్లి లోని విధిత్ రెడ్డి గార్డెన్స్ లో మెట్‌పల్లి పట్టణ మరియు మెట్‌పల్లి మండలనికి చెందిన 13,015,080/- ఒక కోటి ముప్పై లక్షల పదిహేను వేళ ఎనభై రూపాయల విలువగల 130 కల్యాణ లక్ష్మీ మరియు షాధి ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే అందించారు సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా సమస్యల పరి ష్కారంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని పేర్కొన్నారు కాంగ్రెస్ పాలనలో రాష్ట్రంలో ప్రగతి కుంటుపడిందన్నారు కరోనా కష్ట కాలం లోనూ పింఛన్లు అందించిన ఘనత తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ దక్కుతుందన్నారు సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలను విస్మరించి, కల్లబొల్లి మాటలతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని విమర్శించారు. ప్రజలకు ఇచ్చిన వాగ్దానాల్లో ఏ ఒక్క హామీని సీఎం నెరవేర్చలేదన్నారు. ప్రజల్లో కాంగ్రెస్ ప్రభుత్వంపై నమ్మకం పోయిందన్నారు వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు బీఆర్ఎస్ ను ఆదరించాలని కోరారు

ప్రజలు పండగలను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలి

జనసముద్రం న్యూస్ ఆగస్ట్: 23

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

గణేష్ నవరాత్రుల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ అధికారులందరూ పటిష్టమైన చర్యలు చేపట్టాలి శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి నెలవారీ నేర సమీక్షా సమావేశంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ శనివారం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు జిల్లా పోలీస్ అధికారులతో నెలవారీ నేర సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది ఈ సమావేశంలో పాల్గొన్న పోలీస్ అధికారులతో ఎస్పీ మాట్లాడుతూ ప్రతీ కేసులో 'క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్' ద్వారా నేరస్తులకు శిక్షపడే విధంగా చేసి బాధితులకు న్యాయం చేకూర్చాలని సూచించారు కేసుల విచారణలో జాప్యం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు పోలీస్ అధికారులంతా బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై క్రమశిక్షణా చర్యలు తప్పవని అన్నారు పెట్రోలింగ్ బ్లూ కోల్ట్స్ వాహనాలతో అధికారులు సిబ్బంది ఎల్లప్పుడూ రోడ్లపై తిరుగుతూ ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు రాబోయే గణేష్ నవరాత్రుల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లను చేయాలని సూచించారు గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులతో నియమ నిబంధనలను గురించి వివరించి వాటిని పాటించేలా చేయాలని తెలిపారు శోభాయాత్ర సమయాలలో డీజేలు పెట్టడం టపాసులు కాల్చడం వంటివి నిషేధమని గణేష్ ఉత్సవ్ కమిటీ వారికి తెలియజేయాలని సూచించారు సామాన్య ప్రజానీకానికి ఇబ్బందులు కలగకుండా శోభాయాత్ర సమయంలో పకడ్బందీగా ట్రాఫిక్ నియంత్రణ ఏర్పాట్లను చేయాలని తెలిపారు అనంతరం జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్లలో పెండింగ్లో ఉన్న పలు కేసుల వివరాలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు గంజాయి వంటి మత్తు పదార్థాలు మట్కా జూదం లాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని ప్రదేశాలలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకునే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు సీసీ కెమెరాల ప్రాముఖ్యత గురించి ప్రజలలో అవగాహన కల్పించి తమ తమ నివాస ప్రాంతాల్లో మరియు వ్యాపార సముదాయాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునేలా చేయాలని తెలిపారు ప్రాపర్టీ కేసుల్లో ప్రస్తుతం పోలీసు శాఖ వినియోగిస్తున్న సాంకేతికతను ఉపయోగించి నేరస్తులను పట్టుకుని సొత్తును రికవరీ చేసి భాదితులకు త్వరతగతిన అందేలా చూడాలని తెలిపారు సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని కోరారు. జిల్లా వ్యాప్తంగా సైబర్ నేరాల్లో నగదును కోల్పోయి భాధితులు వెంటనే స్పందించి ఫిర్యాదు చేసినప్పుడు తక్షణమే స్పందించి వారికి అండగా ఉండాలని సూచించారు ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి(బ్లాక్ స్పాట్స్) వాటి నివారణకై సంబంధిత అధికారులతో సమన్వయం పాటిస్తూ ప్రమాద నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి న్యాయాధికారులతో సమన్వయం పాటిస్తూ బాధితులకు న్యాయం చేకూరేలా పనిచేయాలని తెలిపారు.మద్యం సేవించి వాహనాలను నడుపుతూ ర్యాష్ డ్రైవింగ్ చేస్తూ రోడ్డు ప్రమాదాలకు కారణమయ్యే వారి గురించి నిరంతరం వాహన తనిఖీలు చేపట్టి పట్టుబడిన వారిపై చట్టపరంగా కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు ఈ సమావేశంలో భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ ఐపిఎస్ కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్ పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్ ఇల్లందు డిఎస్పీ చంద్ర భాను మణుగూరు డిఎస్పీ రవీందర్ రెడ్డి డీసీఆర్బీ డిఎస్పీ మల్లయ్య స్వామి జిల్లాలోని సిఐలు ఎస్సైలు సిబ్బంది పాల్గొన్నారు

ప్రభుత్వం వెంటనే పాత పెన్షన్ విధానాన్ని అమలు పరచాలి

మహాబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన

సముద్రం న్యూస్ ఆగస్టు 23

మహబూబాబాద్ జిల్లా నందు పెన్షన్ విగ్రహ జియో నెంబర్ 28న నిరాశన చెలియా పరుస్తూ స్థానిక జిల్లా కోర్టు ఎదురుగా రాజ్యాంగ ప్రదాత అంబేద్కర్ విగ్రహం ఎదురుగా నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది ప్రభుత్వం వెంటనే పాత పెన్షన్ విధానాన్ని అమలుపరిచి రెండు లక్షల పై చేరుకు ఉద్యోగుల జీవితాల్లో వెలుగు నింపాలని గత ప్రభుత్వము మోసపూరిత కుట్రతో జియో నెంబర్ 28 ఆగస్టు 23 2014న వచ్చినటువంటి అవకాశాన్ని రద్దు పరుస్తూ ఎటువంటి సంప్రదింపులు జరపకుండా ఉద్యోగ ఉపాధ్యాయులకు వరితాడు బిగించి ఉద్యోగుల పట్ల శాపంగా మారినటువంటి అంశంపై ప్రస్తుత ప్రభుత్వము మేనిఫెస్టోలో పెట్టిన విధంగా పాత పెన్షన్ విధానాన్ని వెనివెంటనే అమలుపరిచి ఉద్యోగుల జీవితాలలో వెలుగు నింపి వారి భవిష్యత్తును కాపాడాలని పెన్షన్ భిక్ష కాదు మా హక్కు అని రాష్ట్ర కార్యదర్శి ముబీర్ ప్రభుత్వానికి ఎదవ చేశారు కార్యదర్శి ఆవునూరు రవి మాట్లాడుతూ మోసపూరిత కుట్ర జరిపిన ఉద్యోగులు ప్రభుత్వాన్ని నమ్ముకొని కొత్త ప్రభుత్వాన్ని ఏర్పాటు అయిన తర్వాత ఎంతో నమ్మకంగా పాత పెన్షన్ విధానం వస్తుందని ఆకాంక్షిస్తున్న ఉద్యోగులకు ఇప్పటివరకు ఎటువంటి స్పందన లేకుండా ప్రభుత్వం వ్యవహరించడం సరి అయింది కాదని ప్రభుత్వము ఉద్యోగుల పట్ల శాపంగా మారిన మహమ్మారిని తొలగించి ఉద్యోగ ఉపాధ్యాయుల భవిష్యత్తును కాపాడాలని ప్రభుత్వానికి కోరినారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ఆవునూరి రవి జిల్లా ప్రధాన కార్యదర్శి గోపు లక్ష్మీకాంత్ భయాన మండల అధ్యక్షుడు బానోతు రవీందర్ నాయక్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి శ్రీకాంత్ నాయక్ డోలి అనిల్ కుమార్ ఏం జితేందర్ రెడ్డి సత్యనారాయణ న్యాయశాఖ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు పోలేపల్లి శ్రీనివాస్ వీరు నాయక్ చైతన్య ప్రియ నిరీక్షణ బిక్షపతి గడ్డం శివకుమార్ తదితరులు పాల్గొని ఈ నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు

ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామివారి పవిత్రోత్సవాలకు శాస్త్రోక్తంగా అంకురార్పణ

ఒంటిమిట్ట,

జనసముద్రం న్యూస్, ఆగస్టు 23:

ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామివారి ఆలయంలో ఆగస్టు 24 నుండి 26వ తేదీ వరకు జరుగనున్న పవిత్రోత్సవాలకు శనివారం సాయంత్రం శాస్త్రోక్తంగా అంకురార్పణ నిర్వహించారు. ఇందులో భాగంగా సాయంత్రం 6 గంటల నుండి మేధిని పూజ, మృత్సంగ్రహణం, అంకురార్పణ ఘట్టాలు నిర్వహించారు. యాత్రికుల వల్లగానీ, సిబ్బంది వల్ల గానీ తెలియక జరిగే దోషాల వల్ల ఆలయ పవిత్రతకు ఎలాంటి లోపం రానీయకుండా నివారించేందుకు ప్రతి ఏడాదీ మూడు రోజుల పాటు పవిత్రోత్సవాలు నిర్వహిస్తుంటారు. పవిత్రోత్సవాల్లో భాగంగా ఆగస్టు 24వ తేదీ యాగశాలలో పవిత్ర ప్రతిష్ఠ, శయనాధివాసం, ఆగస్టు 25న పవిత్ర సమర్పణ, యాగశాలలో వైదిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఆగస్టు 26న యాగశాలలో వైదిక కార్యక్రమాలు, పూర్ణాహుతితో పవిత్రోత్సవాలు ముగియనున్నాయి. ఈ కార్యక్రమంలో ఆలయ సూపరింటెండెంట్ హనుమంతయ్య, టెంపుల్ ఇన్స్పెక్టర్ నవీన్, ఆలయ అర్చకులు పాల్గొన్నారు.

చవితి వేడుకల్లో నిర్వాహకులదే బాధ్యత ఎస్సై శివ రాకేష్

జనసముద్రంన్యూస్, ఆగష్టు 23

వినాయక చవితి వేడుకల్లో ఎలాంటి అసాధారణ సంఘటనలు చోటుచేసుకున్న నిర్వాహకులతే బాధ్యత అని కొనుగోలు ఎస్సై శివ రాఖీ సూచించారు ఉత్సవాల్లో జాగ్రత్తలు పాటించాలని ఆయన అన్నారు. శనివారం మనుబోలు పోలీస్ స్టేషన్లో ఆయన మాట్లాడారు. వినాయక చవితి ఉత్సవాలకు అనుమతులు కావాల్సిన వారు ఆన్లైన్లో దరఖాస్తులు చేసుకోవాలన్నారు. దరఖాస్తుల ఆధారంగా అధికారులు పరిశీలించి అనుమతులు మంజూరు చేస్తారన్నారు. అగ్ని ప్రమాదాల నుంచి విద్యుత్ నుంచి ఏర్పడే ప్రమాదాల నుంచి రక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. గత ఏడాది బీసీ కాలనీ జరిగిన సంఘటన మళ్లీ పునరావృతం కాకుండా చూడాలని కోరారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు ఏం జరగకుండా నిర్వాహకులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు మనుబోలు మండల వ్యాప్తంగా నిర్వాహకులు చవితి వేడుకలు చేసుకునేందుకు అనుమతులు ప్రారంభమయ్యాయని తెలిపారు

సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో వైద్య శిబిరం,

జనసముద్రం న్యూస్ మంచిర్యాల

జిల్లా ప్రతినిధి ఆగస్టు 23:

జైపూర్ సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ వైద్య ఆరోగ్య విభాగం ఆధ్వర్యంలో జైపూర్ సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ ప్రభావిత గ్రామమైన గంగిపల్లి గ్రామంలో శనివారం రోజున వైద్య శిబిరం నిర్వహించారు, వైద్య శిబిరానికి ముఖ్యఅతిథిగా జైపూర్ సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ ఈడి. చెన్నకేశవుల చిరంజీవి హాజరై నారు, వైద్య శిబిరాన్ని ఉద్దేశించి పవర్ ప్లాంట్ ఈ డి. చెన్నకేశవుల చిరంజీవి మాట్లాడుతూ సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో సింగరేణి సంస్థ ద్వారా ప్రభావితమయ్యే గ్రామాల ప్రజల ఆరోగ్య పరిరక్షణకై వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్నట్టు, తద్వారా ప్రజల సంక్షేమానికి కృషి చేస్తున్నట్టు తెలిపారు, ఈ కార్యక్రమంలో డీజీఎం (పర్సనల్) డి. కిరణ్ బాబు, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ ఠాకూర్ మోహన్ సింగ్, ఎస్ ఓ టు ఈ డి. కె. వెంకటయ్య, వైద్యాధికారి రవీందర్, సీనియర్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ రెడ్డి, గంగిపల్లి గ్రామపంచాయతీ కార్యదర్శి సత్యనారాయణ, పాల్గొన్నారు

వేలాడుతున్న కరెంట్ వైర్లు తక్షణ చర్యలు చేపట్టాలని తుంగతుర్తి రవి సూచన

- **ప్రజలకు ఇబ్బందులు లేకుండా వెంటనే స్పందించిన ఏఈ సత్యనారాయణ రెడ్డి**

మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (ఆగస్టు.23)

జనసముద్రం న్యూస్

పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ 4వ డివిజన్ ఈస్ట్ లక్ష్మినగర్ కాలనీలో కరెంట్ వైర్లు ప్రమాదకరంగా కిందకి వాలిపోవడంతో పాటు,పలు సమస్యలు నివాసితులను ఇబ్బందులకు గురి చేస్తున్నాయి.స్థానికులు ఈ విషయాన్ని కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు తుంగతుర్తి రవికి తెలియజేయగా, ఆయన వెంటనే స్థలాన్ని సందర్శించి,సమస్యలను తెలుసుకుని సంబంధిత అధికారులను పిలిపించి ప్రజలకు మరియు రాబోయే వినాయక నవరాత్రి ఉత్సవాలలో ఎలాంటి సమస్యలు కలగకుండా పనులు పూర్తి చేయాలని,అలాగే పెండింగ్ లో ఉన్న రోడ్ల గురించి మాట్లాడి త్వరలో పూర్తి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో ఏఈ సత్యనారాయణ రెడ్డి,అజయ్ రెడ్డి,సంబంధిత అధికారులు స్థానిక కాలనీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

మెట్ పల్లి పట్టణం లో విదిత్ రెడ్డి గార్డెన్స్ లో 1,30,15,080/- గల విలువగల 130 లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి,షాది ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న మెట్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్

కోరుట్ల నియోజకవర్గం (ఆగస్టు23)

(జన సముద్రం న్యూస్)

మెట్ పల్లి పట్టణంలోని కూన గోవర్ధన్ మాట్లాడుతూ మేన మామ లాగా తెలంగాణ అడి బిడ్డలకు కళ్యాణ లక్ష్మి ,షాదీ ముబారక్ చెక్కులను ఇచ్చినందుకు కూన గోవర్ధన్ ముఖ్య మంత్రి కృతజ్ఞతలు తెలిపారు, దేశంలో ఏ ముఖ్యమంత్రి కూడా రెండు సంవత్సరాలో ఇంతగా అభివృద్ధి చేయలేదు ఆ ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి దక్కుతుంది అని కూన గోవర్ధన్ అన్నారు..లబ్దిదారులు కూడా సీఎం హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుతూతున్నారు... కార్యక్రమంలో ఎం ర్ ఓ నీతా అధికారులు మెట్ పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఖుతుబోదీన్ పాషా,ముద్దం ప్రశాంత్,కోరే రాజ్ తదితరులు పాల్గొన్నారు

ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి దంపతులకు పెళ్లి రోజు శుభాకాంక్షలు తెలిపిన టీడీపీ నాయకులు

జనసముద్రంన్యూస్, వెల్దుర్తి మండలం,

ఆగష్టు 23

మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి, శోభారాణి దంపతులకు మాచర్ల నియోజకవర్గ టీడీపీ నాయకులు శనివారం వెల్దుర్తి లోని ఎమ్మెల్యే నివాసానికి వెళ్లి ఎమ్మెల్యే దంపతులకు స్వీట్ తినిపించి పెళ్లి రోజు శుభాకాంక్షలు తెలియజేశారు.

జూలకంటి బ్రహ్మానందరెడ్డి దంపతులకు పెళ్లి రోజు శుభాకాంక్షలు తెలిపిన నాగేంద్ర

జనసముద్రంన్యూస్, మాచర్ల, ఆగష్టు 23

మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి, శోభారాణి దంపతులకు మాచర్ల పట్టణ 10వ వార్డు కి చెందిన పత్తిపాటి నాగేంద్ర పెళ్లి రోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇలాంటి పెళ్లి రోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆ భగవంతుని ఆశీస్సులు ఎల్లప్పుడూ వారిపై ఉండాలని కోరుకుంటున్నాను అని అన్నారు.

బకులూరుగ్రామమునకు బస్సు సౌకర్యము పునరుద్ధరించాలి

- బకులూరుపంచాయతీ సర్పంచ్ శ్రీను, ప్రజలు విన్నపం
- నర్సీ పట్నం,ఆర్. టీ. సి కాంప్లెక్స్ నుండి లేదాఅల్లూరి జిల్లా కేంద్రమైన పాడేరు నుండి మా గ్రామాలకు బస్సు సౌకర్యము కల్పించండి

జనసముద్రం న్యూస్,జిల్లా ఇంచార్జి తేది ఆగస్టు 23

అల్లూరి జిల్లా, కొయ్యూరు మండలం,బకులూరు పంచాయతీ, అంకం పాలెం, నెల్లి పూడి, బకు లూరు, ఎర్ర దిబ్బ లు గ్రామాలకుకొన్ని సంవత్సరాల క్రితం బస్సు సౌకర్యం ఉండేది ఆ తరువాత కాలంలో బస్సు సౌకర్యం తొలగించారని,తిరిగి బస్సు సౌకర్యం కల్పించాలని పరిసర గ్రామాల ప్రజలు విన్నవించుకుంటున్నారు.నర్సీపట్నం నుండి చోద్యం మీదుగా బాలా రం, బకు లూరు వరకు బస్సు సౌకర్యం ఉండేదని,ఈ మార్గంలో కొన్ని గ్రామాలు ఉన్నాయని,ఆయా గ్రామాల ప్రజలకు బస్సు సౌకర్యం కల్పించి "స్త్రీ శక్తి"పేరుతో ఉచిత బస్సు సౌకర్యం ఈ గ్రామాలలో గిరిజన మహిళలకు అందించాలాని,అధికారులు స్పందించి మునుపు ఎపిఎస్సిఆర్టిసి,నర్సీపట్నం నుండి బస్సు సౌకర్యం ఎలాఉందేదోఅలాగే పునరుద్ధరించాలని, లేనియెడల పాడేరు ఆర్టిసి డిపో నుండిఅయినా మా గ్రామాలను బస్సు సౌకర్యం కల్పించాలని, 5,, కిలోమీటర్లు,

బాలారం నడిసి వెళ్ళాలి,రహ దారి(తారు రోడ్డు) ఎంతో మంచిగా ఉన్నది వాహనసదుపాయం లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారు.ప్రజలుఅత్యవసర పరిస్థితి లలో ఇబ్బందులు ఎన్నో, రవాణా శాఖ అధికారులుప్రజలసమస్యనుగుర్తించికూటమిప్రభుత్వ నాయకులు,ప్రజా ప్రతినిధులు మా సమస్యకు పరిస్కారంచూపేవిధంగాప్రయత్నించి,ఆదుకోవాలని పభుత్వానికిప్రజలు విన్నవించుకున్నారు.

ఈ కార్యక్రమం లో గ్రామస్తులు, టి. డి. పి. నాయకుడు బాలారం గ్రామం బంటీ లక్ష్మణ్, భూ సరిఅప్పారావు(పాల్) పంచాయతీ సర్పంచ్ శ్రీను పాల్గొన్నారు.

సుందరంగా సిద్ధపరుస్తున్న ఏక లవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాల

కొయ్యురుమండలం బాలారం అల్లూరి జిల్లా

జనసముద్రంన్యూస్,జిల్లా ఇంచార్జి తేదిఆగస్టు 23

అల్లూరిజిల్లా కొయ్యురుమండలంలో కేంద్రప్రభుత్వం ద్వారాపటిష్టం గా నిర్మాణం చేబడుతున్న ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాల. భవిష్యత్తు లో ఈ పాఠశాల రాబోయే తరాలకు ఎంతో ఉపయోగం, కలిగిస్తుంది. ఇది నిజం ఇంగ్లీష్, మీడియం చదివే అదృష్టం ఎంతో భాగ్యం,సొంత మండలంలోనేచిన్నారులకు అంతర్జాతీయ బాష తో కూడిన విద్య ను అభ్యచించు టకుఅవకాశంప్రతభ వంతు లైన ఉపాధ్యాయల బోధనతో అందమైన భవనాలు,రంగు రంగుల పెయింటింగ్, లతో అలంకరణ సుందరమై ప్రదేశం పాఠశాలసుమారు 18ఎకరాలు విస్తీర్ణం, మంచి వాతావరణం, ఊరికి దూరం గా ఉన్న ప్రదేశం కోట్లురూపాయలు ఖర్చు పెట్టి నిర్మాణం చేసిన భవనాలు. చుట్టూ ప్రహరీ, అందమైన గేట్లు చక్కని రహ దారులు వసతులు కలిగిన పాఠశాల ఎప్పుడు ఎప్పుడు ప్రారంభం ఎదురు చూస్తున్నకొయ్యురు మండల ప్రజలు.

బంధన్ బ్యాంక్ 10వ వార్షికోత్సవం

జనసముద్రం న్యూస్ కరీంనగర్ జిల్లా ఆగస్టు 23

బంధన్ బ్యాంక్ 10వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని సౌరవ్ బచార్ (కరీంనగర్ డివిజనల్ మేనేజర్), కృష్ణేందు బలియాల్ (కరీంనగర్ ఏరియా మేనేజర్), శ్రీనివాస అవుల (బ్యాంకింగ్ యూనిట్ మేనేజర్ కరీంనగర్), చిరంజీవి కొండ (కరీంనగర్-2) సమక్షంలో ఒక కార్యక్రమం నిర్వహించబడింది మరియు వారి పర్యవేక్షణలో ఉన్న ఉద్యోగులందరూ కలిసి ఈ దినోత్సవాన్ని జరుపుకున్నారు.

మేనేజర్ ఈ సందర్భంగా కస్టమర్లను ఉద్దేశించి మాట్లాడుతూ తక్కువ సమయంలోనే ప్రజల విశ్వాసాన్ని గెలుచుకున్న బ్యాంకు పేద మరియు మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించడంలో ప్రత్యేక పాత్ర పోషించింది. భవిష్యత్తులో పేద మరియు మధ్యతరగతి వారు పెద్ద మొత్తంలో రుణాలు అందించడం ద్వారా అభివృద్ధి చెందుతారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఇప్పుడు గ్రూప్ లోన్‌తో పాటు, మేము వ్యాపార రుణం, గృహ రుణం, ఎఫ్ డి, ఆర్ డి వివిధ ప్రయోజనాలతో సేవింగ్స్ ఖాతా, ప్రధాన మంత్రి జన్-ధన్ యోజన, ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన, ప్రధాన మంత్రి సురక్ష బీమా యోజన వంటి ప్రభుత్వ పథకాలను ప్రారంభించాము. మా ప్రయాణంలో భాగమైనందుకు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు..

వినాయక చవితికి పకడ్బంధి ఏర్పాటు స్వయ్యంగా జరగాలి:జిల్లా కలెక్టర్ మను చౌదరి

మల్కాజిగిరి జనసముద్రం న్యూస్ ఆగస్టు 23

మల్కాజిగిరి వినాయక చవితి ఉత్సవాలలో భాగంగా నిమజ్జనం ముగిసే వరకు అధికారులు అప్రమత్తంగా ఉంటూ, భక్తులకు ఏలాంటి అసౌర్యం కలుగకుండా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పకడ్బందీగా ఏర్పాట్లు పూర్తి చేయాలని మేడ్చల్ మల్కాజిగిరిజిల్లా కలెక్టర్ మను చౌదరి ఆదేశించారు.

శనివారం గణేష్ నిమజ్జనం ఏర్పాట్ల తనిఖీ లో భాగంగా జిల్లా అదనపు కలెక్టర్ రాధికగుప్తా, మేడ్చల్ డిసిపి కోటిరెడ్డి లతో కలిసి శామీర్ పేట్ చెరువులో నిమజ్జన ఏర్పాట్లను జిల్లా కలెక్టరు పరిశీలించారు.

ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ

గతంలో జరిగిన నిమజ్జన కార్యక్రమంలో ఎదురైన సమస్యలను అధిగమిస్తూ ఈసారి ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. చెరువు పరిసరాలలో నీటి మట్టం తక్కువగా ఉన్నందున నీటి మట్టం ఎక్కువగా ఉన్న మధ్య భాగంలో నిమజ్జనానికి ఏర్పాట్లు చేయాలన్నారు. విగ్రహాల వాహానాలు వెళ్లేందుకు రహదారిని పరిశీలించి, వెంటనేరోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించాలని ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు. అర్ అండ్ బి, పోలీసు, విద్యుత శాఖల అధికారుల సమన్వయంతో పనులు చేపట్టాలన్నారు. రాత్రిపూట కూడా నిమజ్జనం జరుగుతుంది అధిక సంఖ్యలో భక్తులు పాల్గొంటారు అందుకు అవసరమయ్యేలా మసకగా ఉండకుండా వెలుగు ఉండేలా స్తంబాలు, విద్యుత్తు దీపాలు ఏర్పాటు చేయాలన్నారు. అధిక సంఖ్యలో భక్తులకు సరిపడా మోబైల్ టాయిలెట్లు ఏర్పాటు చేయాలన్నారు. గతంలో 3 క్రేన్లు పెట్టడం జరిగిందని మున్సిపల్ కమీషనర్ తెలుపగా, ఈ సారి 4 క్రేన్లు పెట్టమని కలెక్టర్ ఆదేశించారు. చెరువు దగ్గరికి భక్తులు వెళ్లకుండా బారిగేడింగ్ నిర్మించాలని సూచించారు. క్రేన్ పెట్టడానికి స్పాట్లను ఏర్పాటు చేయాలని,క్రేన్‌లదగ్గరడ్రైవరు,సిబ్బంది.

అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. భక్తులకు త్రాగునీరు,వైద్యసదుపాయం,అంబులెన్స్‌అందుబాటు లో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఎక్కడ ఎలాంటిసంఘటనలుతలెత్తకుండా అధికారులందరు ఏర్పాట్లు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.

ఈ పర్యటనలో తూంకుంట మున్సిపల్ కమీషన్ జ్యోతి, ఆర్ అండ్ బి అధికారి శ్రీనివాస్, ఇరిగేషన్ అధికారి, ట్రాపిక్ ఎసిపి వెంకట్ రెడ్డి, విద్యుత్తు, పోలీస్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కొండాపూర్ విశ్వబ్రాహ్మణ గ్రామ కమిటీ ఎన్నిక

చిగురుమామిడి జనసముద్రం న్యూస్ ఆగస్టు 23,

మండలం కొండాపూర్ గ్రామంలో విశ్వబ్రాహ్మణ సంఘం మండల అధ్యక్షుడు శ్రీరామోజు రాజ్ కుమార్ ఆధ్వర్యంలో కొండాపూర్ విశ్వబ్రాహ్మణ గ్రామ కమిటీ ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగాయి.

ఇట్టి ఎన్నికలలో అధ్యక్షులుగా వేమునూరి సత్తయ్య ప్రధాన కార్యదర్శిగా ఉమ్మడి జగదీశ్వర చారి ఉపాధ్యక్షులుగా ఉమ్మడి రామస్వామి కోశాధికారిగా ఉమ్మడి పెద్ద సదానందం సంయుక్త కార్యదర్శిగా వేమునూరు సంపత్ సహాయ కార్యదర్శిగా ఉమ్మడి అనిల్ గౌరవ సలహాదారుగా ఉమ్మడి భీష్మచారి ప్రచార కార్యదర్శిగా ఉమ్మడి శ్రీనివాస్ కార్యవర్గ సభ్యులుగా ఉమ్మడి విజయ్ కుమార్, వేమునూరి కేదారిలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు

ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు వేమునూరి భాస్కర్,ఉమ్మడి రాజమౌళి, వేమునురి కనకచారి, ఉమ్మడి యాదగిరి తదితరులు పాల్గొన్నారు

నూతనంగా ఎన్నిక కాబడిన అధ్యక్ష కార్యవర్గం సంఘ బలోపేతానికై కృషి చేసి సంఘ స్థలము మరియు కమిటీ హలు కొరకై అలాగే కలియుగ దైవం శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ నిర్మాణం కొరకు పాటుపడుతామని తెలిపారు

ఆంధ్ర కేసరి ప్రకాశం పంతులుగారిజయంతి సందర్భంగా ఆ మహనీయునికి ఘన నివాళులు సమర్పించిన గాయత్రీ బ్రాహ్మణ సేవా సంఘం.

స్వర్గీయప్రకాశం పంతు లుగారికి భారతరత్న ఇచ్చి సత్కరించాలి కేంద్ర ప్రభుత్వానికి గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం విజ్ఞప్తి .

జనసముద్రం న్యూస్ ఆగస్టు 23
బ్యూరో చీఫ్ ఉమ్మడి ఖమ్మం జిల్లా.



మద్రాస్ హైకోర్టు లీడింగ్ లాయర్ గా బాధ్యతలు నిర్వర్తిస్తూ లక్షలాది రూపాయల తన ఆదాయాన్ని భారత స్వాతంత్ర్య ఉద్యమానికి వెచ్చించిన ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు స్వర్గీయ టంగుటూరి. ప్రకాశం పంతులుగారి జయంతి సందర్భంగా ఆ మహనీయునికి శ్రద్ధాంజలి ఘటిస్తూ ఘన నివాళు లు సమర్పిస్తున్నట్లు గాయత్రీ బ్రాహ్మణ సేవా సంఘంరాష్ట్రఅధ్యక్షులు రామా వజ్జల. రవికుమార్ శర్మ తెలియ జేశారు. బ్రిటిష్ పాలకులు భారతీయుల పట్ల కర్కశంగా వ్యవహరిస్తున్న రోజుల్లో జరుగుతున్న స్వాతంత్ర్య పోరాటంలో బ్రిటిష్ సైన్యాల తుపాకులకు తన గుండెను చూపించి కాల్చుకోండి రా అంటూ పోరాడిన ఆంధ్ర కేసరి టంగుటూరి.

ప్రకాశం పంతులుగారు మన దేశానికి చేసిన సేవలు ఎన్నటికి మరచిపోలేమని ఆ మహానేతకు భారత అత్యున్నత గౌరవపురస్కారమైన భారతరత్న ఇచ్చి సత్కరించాలని గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం ప్రతినిధులు కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

స్వాతంత్ర్యానంతరం ఉమ్మడి మద్రాస్ రాష్ట్రం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లకు ముఖ్యమంత్రి గా నిస్వార్థంగా ప్రజలకుసేవలు అందించిన మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ టంగుటూరి. ప్రకాశం పంతులు గారి ఆశయాలతో నేటి యువత & ప్రభుత్వాలు పనిచేస్తూ రాష్ట్ర అభివృద్ధిలో ప్రకాశం పంతులు గారి దారిలో నడవాలని గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు రవికుమార్ శర్మ ఆకాంక్షించారు.

నూతన గ్రంథాలయాల భవనాల నిర్మాణానికి సహకరించండి

కలెక్టర్ కి వినతి పత్రం అందజేసిన గ్రంథాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబు

జనసముద్రం న్యూస్ ఆగస్ట్23,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

జిల్లాలోని చంద్రుగొండ దమ్మపేట మండల కేంద్రాల్లో నూతన గ్రంథాలయ భవనాల నిర్మాణం కొరకు సహకరించాలని కోరుతూ జిల్లా గ్రంథాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబు ఆధ్వర్యంలో శనివారం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ కు వినతి పత్రం అందజేశారు ప్రస్తుత రోజుల్లో గ్రంథాలయాలకు మరింత ఆదరణ పెరిగిందని పోటీ పరీక్షలకు సిద్ధపడే యువత పెద్ద ఎత్తున గ్రంథాలయాల పై ఆధారపడి చదువుకుంటున్నారని చెప్పారు వారికి సరైన వసతులు కల్పిస్తే మరింతగా అభివృద్ధి పథంలో సాగేందుకు అవకాశం ఉంటుందని చెప్పారు స్పందించిన కలెక్టర్ మాట్లాడుతూ సమన్వయంతో ముందుకు సాగుతూ నూతన భవనాలను నిర్మించుకుందామని తెలిపారు

ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ వాసం రాణి మండల నాయకులు వాసం శ్రీను చిన్ని చెట్టి యువజన నాయకులు భవన నిర్మాణ దాత కక్కిరాల రమేష్ చిట్టిబాబు పగడాల రాంబాబు అత్తులూరి రాంబాబు మాజీ సర్పంచ్ శివ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

వయో వృద్ధుల సంరక్షణ చట్ట0 పై అవగాహన

జన సముద్రం ఆగస్టు 23 మధిర న్యూస్ .

మధిర మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో, మండల విశ్రాంతి ఉద్యోగుల భవనంలో నిర్వహించిన వయోవృద్ధుల సంక్షేమ చట్టం - 2007 పై సీనియర్ సివిల్ జడ్జ్ యన్. ప్రశాంతిమాట్లాడుతూ, వయోవృద్ధుల, తల్లి తండ్రుల సంరక్షణార్థం అమలులోనున్న చట్టాలు, సమస్యల పరిష్కారానికి అవలంబించవల్సిన, చట్ట బద్ధమైన మార్గాలు, సవివరంగా, తెలిపారు. అనుమానాలు నివృత్తి చేశారు.

అవసరమైనప్పుడు, కోర్ట్ ఆవరణలోగల 'న్యాయ సేవాధికారసంస్థ'సహకారంఉచితంగాపొందవచ్చున న్నారు. గౌరవ న్యాయమూర్తినీ, రిటైర్డ్ ఉద్యోగుల సంఘ బాధ్యులు శాలువ, జ్ఞాపికతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో, రిటైర్డ్ ఉద్యోగుల సంఘమండలఅధ్యక్షులుపారుపల్లి వెంకటేశ్వరరావు, తెలంగాణ వయో వృద్ధుల సమాఖ్య రాష్ట్ర

ఉపాధ్యక్షుడు మాధవరపు నాగేశ్వరరావు, ప్రముఖ న్యాయవాది చావలి రామరాజు, రిటైర్డ్ ఉద్యోగులు, న్యాయ సేవా సంస్థ కార్యకర్తలు కోట వెంకట్ ,కన్నె పోగు వెంకటేశ్వర్లు (కె.వి.ఆర్) యశోద, సుజాత ,సునీత సువర్ణ, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో విద్యార్థినులను కరిచిన ఎలుకలు

జనసముద్రం న్యూస్ కరీంనగర్ జిల్లా ఆగస్టు 23

విద్యార్థినులను ఎలుకలు కరిచి గాయపరిచిన ఘటన కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండల కేంద్రంలోని కేశవపట్నం కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో చోటు చేసుకుంది. విద్యార్థినులు రాత్రి పడుకున్న తర్వాత ఒక్కసారిగా వచ్చిన ఎలుకలు వారిని గాయపరిచాయి.

ఈ సంఘటనలో 9 మంది విద్యార్థినుల వరకు గాయపడినట్లు సమాచారం. మిగతా విద్యార్థులు ఈ విషయం ఉపాధ్యాయులకు తెలియజేయడంతో గాయపడ్డవారికి గోప్యంగా స్థానిక పి హెచ్ సి లో చికిత్స అందించారు..

ఉద్యమ స్ఫూర్తితో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర-జడ్పీ సీఈవో ఓబులమ్మ, డిపిఓ రాజ్యలక్ష్మి

ఒంటిమిట్ట, జన సముద్రం న్యూస్, ఆగస్టు 23:

అధికారులుప్రజాప్రతినిధులుప్రజల భాగస్వామ్యంతో స్వర్ణాంధ్రస్వచ్ఛంధ్ర ఉద్యమస్ఫూర్తితో విజయవంతం చేయాలని జెడ్పి సీఈవో ఓబులమ్మ డిపిఓ రాజ్యలక్ష్మి పిలుపునిచ్చారు శనివారం ఒంటిమిట్ట పంచాయతీ కార్యదర్శి సుధాకర్ ఆధ్వర్యంలో ఒంటిమిట్ట బస్టాండ్ నుండి రామాలయం వరకు స్వర్ణాంధ్ర స్వచ్ఛంధ్ర అధికారులు హైస్కూల్ విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా స్వర్ణాంధ్ర స్వచ్ఛంధ్ర కార్యక్రమం నిర్వహిస్తుందన్నారు. ఆర్డీవో జాన్ ఎర్విన్ మాట్లాడుతూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలను కోరారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకుంటే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారన్నారు.

ప్లాస్టిక్ వాడకాన్ని ప్రజలు నిషేధించాలన్నారు.

ఈ సందర్భంగా స్వర్ణాంధ్ర- స్వచ్ఛంధ్ర నినాదాలు చేశారు ఈ కార్యక్రమంలో డి ఎల్ పి ఓ విజయభాస్కర్ జిల్లా రిసోర్స్ పర్సన్ రమణారెడ్డి తాహసిల్దార్ దామోదర్ రెడ్డి ఎంపీడీవో సుజాత జడ్పిటిసి ముద్దుకృష్ణారెడ్డి తెలుగుదేశం పార్టీ ఒంటిమిట్ట మండల కార్యదర్శి బొబ్బిలి రాయుడు ఆసుపత్రి డాక్టర్లు సిబ్బంది పంచాయతీ సిబ్బంది హై స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు

ఎమ్మెల్యే దంపతులకు పెళ్ళిరోజు శుభాకాంక్షలు తెలియజేసిన అనురాధ

జనసముద్రంన్యూస్, ఆగష్టు 23

మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి, శోభారాణి దంపతులకు పల్నాడు జిల్లా మాచర్ల పట్టణానికి చెందిన మాచర్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ మహిళా అధ్యక్షురాలు పచ్చిపాలు అనురాధ పెళ్ళిరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పుణ్యదంపతులుగా మీ ఇరువురు కలకాలం ఆయురారోగ్యాలతో, ఐశ్వర్యం మరియు సుఖసంతోషాలతో జీవనం సాగించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు.

ఘనంగా స్టైలస్ ఫర్నిచర్ 4వ వార్షికోత్సవ వేడుకలు

మల్కాజిగిరి జనసముద్రం న్యూస్ 23:

స్టైలస్ ఫర్నిచర్ తమ 4వ వార్షికోత్సవాన్ని ఆర్టీసీ కాలనీ, తిరుమలగిరిలో అత్యంత వైభవంగా జరుపుకుంది. ఈ కార్యక్రమంలో చంద్రకాంత్ మరియు యజమాని కిరణ్ కుమార్ విలోమం ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ముఖ్య అతిథిగా మైనంపల్లి హనుమంతరావు హాజరై, తమ ఆశీర్వాదాలతో పాటు స్టైలస్ ఫర్నిచర్ యొక్క నాణ్యమైన సేవలను ప్రశంసించారు. వెంకటేష్ యాదవ్, అశోక్ గౌడ్, జి.కె. శ్రీనివాస్, సంపత్ కుమార్, ఆనంద్, పి. కుమారస్వామి, నాగరాజు, రవీందర్, పరశురామ్, అంజి, సూర్య, సంతోష్, హరి, శివుడు తదితరులు ఈ వేడుకల్లో పాల్గొని, కార్యక్రమానికి మరింత శోభను జోడించారు.స్టైలస్ ఫర్నిచర్ గత నాలుగు సంవత్సరాలుగా కస్టమర్లకు అత్యుత్తమ నాణ్యతతో కూడిన ఫర్నిచర్‌ను అందిస్తూ, స్థానిక సమాజంలో గొప్ప గుర్తింపు పొందింది. ఈ వార్షికోత్సవ వేడుకల సందర్భంగా, స్టైలస్ ఫర్నిచర్ తమ కస్టమర్లకు ప్రత్యేక ఆఫర్లు మరియు డిస్కౌంట్లను ప్రకటించింది, ఇది వినియోగదారుల ఆదరణను మరింత పెంచింది. కార్యక్రమంలో పాల్గొన్న అతిథులు స్టైలస్ ఫర్నిచర్ యొక్క విజయవంతమైన ప్రయాణాన్ని మరియు భవిష్యత్తు లక్ష్యాలను కొనియాడారు.

వినాయక చవితి నీ అందరూ ప్రశాంతంగా జరుపుకోవాలని. నేరేడుమెట్ సీఐ సందీప్ కుమార్

మల్కాజిగిరి జనసముద్రం న్యూస్ ఆగస్టు 23

మల్కాజిగిరి:- నేరెడ్మేట్ పరిధిలోని మహాభోది ఫంక్షన్ హాల్ లో శనివారం భాగ్యనగర్ ఉత్సవ సమితి మెంబర్స్ మరియు గణేష్ మండపం నిర్వాహకులతో రాబోయే వినాయక చవితి పండుగకి సంబంధించి మీటింగ్ నిర్వహించడం జరిగింది. ఇట్టి సమావేశం లో గణేష్ మండపాలలో విగ్రహ ప్రతిష్ట రోజు నుండి నిమర్జన చేసే రోజు వరకు మండపం వద్దా మరియు ఉరిగేంపు సమయంలో నిర్వాహకులు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి తగు సూచనలు చేయడం జరిగింది. ఇలాంటి అనివార్య సంఘటనలు జరగకుండా గణేష్ పండగను ప్రశాంతమైన వాతావరణం లో జరుపుకోవాలని మరియు మండపాల వద్ద ఎవరైనా చట్ట వ్యతిరేఖ చర్యలకు పాల్పడితే వెంటనే పోలీస్ వారికీ సమాచారం

అందించాలని నిర్వాహకులకు సూచించడం జరిగింది.

ఉచిత కుట్టు శిక్షణ కార్యక్రమాన్ని పరిశీలించిన మండల ఇంచార్జ్ యనముల మదన్ మోహన్.

లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ ఆగస్టు 23:

లక్కిరెడ్డిపల్లి మండల కేంద్రంలోని ఉచిత కుట్ట (టైలరింగ్)శిక్షణ కేంద్రాన్ని లక్కిరెడ్డిపల్లి మండల ఇంచార్జ్ యనమల మదన్ మోహన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అక్కా చెల్లెమ్మ లు ఆర్థికంగా బలోపేతం ఆయెందుకు ఉచిత కుట్టు మిషన్ (టైలరింగ్)శిక్షణ కార్యక్రమం ఆంధ్రప్రదేశ్ వెనకబడిన తరగతుల సహకార ఆర్థిక సంస్థ సహకారంతో చేపట్టిందన్నారు. శిక్షణ తీసుకున్నటువంటి మహిళలతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళలు ఆర్థికంగా బలోపేతం అయ్యేటందుకు కృషి చేస్తుందని ప్రతి ఒక్కరూ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని శిక్షణ కాలంలో 75% క్లాసులకు హాజరు అవ్వాలని శిక్షణనతారం

ప్రతి ఒక్కరికి ప్రభుత్వం తరఫున కుట్టు మిషన్లు అందేలా చర్యలు తీసుకుంటామని వాళ్లకి ఎలాంటి సమస్యలు ఉన్నా రాష్ట్ర రవాణా,యువజన%డ% క్రీడా శాఖ మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి కి మరియు వారి సోదరుడు డాక్టర్ మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి సమస్యలు పరిస్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ట్రయినర్ కాంతమ్మ తో పాటు సర్పంచు లక్ష్మీనారాయణ, కావలి ఆంజనేయులు, తెలుగు యువత మండల అధ్యక్షుడు కొలిమి పకీరయ్య, ఏ టు జెడ్ విశ్వం, ఓబులేసు, బోనాల దన,రవిశంకర్ రాయల్, ఆర్కేహేమంత్,వెంకటరమణ మొదలైనవారు పాల్గొన్నారు .

మాజీ హెూంమంత్రి ని పరామర్శించిన మాజీ లీడ్ క్యాప్ డైరెక్టర్.

జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా ఆగస్టు 23 ద్వారకాతిరుమల ప్రతినిధి.

గోపాలపురం నియోజకవర్గం వైఎస్ఆర్సిపి కన్వీనర్ మరియు మాజీ హెూంమంత్రి తానేటి వనిత భర్త శ్రీనివాస్ వారి తండ్రి తానేటి బాబురావు ఇటీవలే స్వర్గస్తులయ్యారు. శనివారం నాడు తాడేపల్లిగూడెంలో వారి నివాసం నందు వైఎస్ఆర్సిపి నాయకులు మరియు లీడ్ క్యాప్ మాజీ డైరెక్టర్ సొంగా సందీప్ తానేటి వనిత దంపతులను పరామర్శించి వారి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు సొంగాచినబాబు ,సింగిరెడ్డి అశోక్, సొంగా వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

యువనేత ఓం ప్రకాష్ ఆహ్వానం మేరకు విచ్చేసిన నారా రోహిత్.

జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా ఆగస్టు 23 ద్వారకాతిరుమల ప్రతినిధి.

వినాయక చవితి సందర్భంగా విడుదల కాబోతున్న సుందరకాండ సినిమా ప్రమోషన్ లో భాగంగా రాజమహేంద్రవరం నుండి వస్తు తెలుగుదేశం పార్టీ మండల యువ నాయకుడు మొగతడకల ఓం ప్రకాష్ ఆహ్వానాన్ని మన్నించి పుల్లలపాడు ఈకో రెస్టారెంట్ కి విందుకు విచ్చేసిన నారా రోహిత్ మరియు సుందరకాండ సినిమా టీమ్ కి స్వాగతం పలికి నారా రోహిత్ కి స్వామివారి శాలువాతో సత్కరించి స్వామివారి ప్రసాదం అందించారు. అనంతరం అందరూ కలిసి విందు చేశారు. ఈ కార్యక్రమంలో సుందరకాండ టీం ఏ ఎం సి చైర్మన్ యద్దనపూడి బ్రహ్మ రాజు, సహృదయ, ద్వారకాతిరుమల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పాకనాటి శేషు బాబు తదితరులు పాల్గొన్నారు.

వంపూరు గంగులయ్యను ఘన సన్మానించిన కొయ్యూరుకూటమి నాయకులు

కొయ్యూరు,జనసముద్రం న్యూస్ తేది ఆగస్టు 23

రాష్ట్ర జానపద కళలు మరియు సంస్కృతి అకాడమీ చైర్మన్‌గా నియమితులైన అరకు పార్లమెంట్ ఇంచార్జ్ శ వంపూరు గంగులయ్యను కొయ్యూరు మండల కూటమి నాయకులు ఘనంగా సన్మానించారు.ఈ సన్మాన కార్యక్రమంలో కొయ్యూరు మండల పార్టీ ప్రధాన కార్యదర్శి తోట దొరబాబు,క్లస్టర్ ఇంచార్జ్ బోనంగి సత్యవతి,బంటు లక్ష్మణ్,గాం రమాదేవి, గర్రెంగి రాజేశ్వరి,పాడి వెంకటేశ్,గోళి దేవి, పాడి వెంకటేశ్వర్లు,గర్రెంగి శిరీష,సంపరి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వంపూరు గంగులయ్య రాష్ట్ర జానపద కళలు మరియు సంస్కృతి అకాడమీ చైర్మన్‌గా నియమితులైనందుకు అందరూ అభినందనలు తెలిపారు.ఆయన ఈ పదవిలో రాష్ట్ర సాంస్కృతిక వారసత్వాన్ని,జానపద కళలను మరింతగా ప్రోత్సహించి,సంరక్షించే దిశగా కృషి చేయాలని ఆకాంక్షించారు.

బైకు . అపహరణ

(బెల్లంకొండ)(జనసముద్రం న్యూస్)

మండల కేంద్రమైన బెల్లంకొండలో శుక్రవారం స్టేట్ బ్యాంకు దగ్గర ఏటీఏ ప్రక్కన పార్కింగ్ చేసిన బైక్ ను హీరో హెూండా గ్లామర్ బైక్ నెంబర్ ఏపీ 27 బి.ఎం 33 0 5 నంబర్ గల బైకును అపహరణ గురైందని ఆచూకీ తెలిసిన యెడల ఎస్సై. ప్రవీణ్ 9440769321 తెలియజేయాలని ఎస్ఐ ప్రవీణ్ తెలిపారు

వృద్ధులకు, వికలాంగులకు పింఛన్లు - మానవత్వం చాటుతున్న జామియా నూరుల్లా ఇస్లామిక్ ట్రస్ట్: సెప్టెంబర్ 28, 29 తేదీల్లో ఇస్తిమా సభలు

ఒంటిమిట్ట, జనసంద్రం న్యూస్, ఆగస్టు 23:

వృద్ధులు, వికలాంగులు, మసీదుల్లో పనిచేసే ఇమాములు, మోజన్లకు ప్రతినెలా పింఛన్లు అందజేస్తూ మానవత్వాన్ని చాటుతున్న సంస్థగా జామియా నూరుల్లా ఇస్లామిక్ ట్రస్ట్ మదరసా నిలిచింది. ఒంటిమిట్ట సమీపంలోని చెరువు కట్ట వద్ద ఉన్న ఈ మదరసాలో ప్రతి నెలా కుల, మతాలకతీతంగా వృద్ధులకు, అనాధలకు పింఛన్లు పంపిణీ చేయడమే కాకుండా ఉచిత అన్నదాన కార్యక్రమాన్ని కూడా నిర్వహిస్తున్నారు అయుర్వేద వైద్యులు, మదరసా నిర్వాహకులు క్వారీ అబ్దుల్ సుభాన్ నేతృత్వంలో పేదలకు ఆరోగ్య సేవలందిస్తూ, ఆయుర్వేదఔషధాలనుఉచితంగా పంపిణీ చేస్తున్నారు. దీంతో అనేక మందికి ఆరోగ్య ప్రయోజనం చేకూరుతోంది ఈ నేపథ్యంలో శనివారం మదరసాలో జరిగిన పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న క్వారీ అబ్దుల్ సుభాన్ మాట్లాడుతూ, సెప్టెంబర్ 28, 29 తేదీల్లో జిల్లావ్యాప్తంగా ఇస్తిమా సభలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు రాష్ట్రాలతోపాటు ఇతర రాష్ట్రాల నుంచి పెద్దలు హాజరవుతారని చెప్పారు ఇస్తిమా యొక్క ముఖ్య ఉద్దేశం - ప్రతివ్యక్తి ఐదు సార్లు నమాజ్ చేయడం, పేదలను ఆదరించడం, అనాధులకు అండగా ఉండటం, కులమతాలతో సంబంధం లేకుండా మానవత్వం పరంగా జీవించడం అని తెలిపారు అదేవిధంగా జనవరి 24, 25, 26 తేదీల్లో కడపలో గ్రీట్ ఇస్తిమా (విశాలమైన మత సదస్సు) నిర్వహించనుండగా, అందులో ప్రతి గ్రామం నుంచి ముస్లిం సోదరులు హాజరై అల్లాహ్ బాటలో నడవాలని ఆయన పిలుపునిచ్చారు

ఈ కార్యక్రమంలో మదరస షఫీ, షుక్రుమియా తదితరమదరసాలప్రతినిధులు, పేదలు, ఇమాములు, మోజనులు పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వం లో ప్రజా సమస్యలకే పెద్దపీట. లక్కిరెడ్డిపల్లి మండల ఇంచార్జ్ యనమల మదన్ మోహన్

లక్కిరెడ్డిపల్లె జనసముద్రం న్యూస్ ఆగస్టు 23

ప్రజా సమస్యలు పరిష్కరించేందుకు కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తున్నదిని లక్కిరెడ్డిపల్లి మండల ఇన్చార్జ్ యనుమల మదన్ మోహన్ తెలిపారు.

రాష్ట్రరవాణాయువజనక్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మరియు వారి సోదరుడు డాక్టర్ మండిపల్లి లక్ష్మీప్రసాద్ రెడ్డి సూచనల మేరకు స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో వివిధ గ్రామాల నుంచి వచ్చిన ప్రజల సమస్యలు విని అధికారులతో మాట్లాడి వారి సమస్యలు పరిష్కరించడం జరిగిందని తెలిపారు. మండలంలో ఎలాంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకు వస్తే అధికారులతో మాట్లాడి సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఇప్పటికే మండలంలోని అనేక అభివృద్ధి పనులు జరిగాయని అన్ని విధాల అభివృద్ధి చేసేందుకు మంత్రి మరి వారి సోదరులు సహకారంతో అహర్నిశలు కృషి చేస్తున్నామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో యనమల మదన్మోహన్ తో పాటు హాస్పిటల్అభివృద్ధి కమిటీ చైర్మన్ వెంకటరామరాజు, క్లస్టర్ కో కన్వీనర్ బోనాల దన, సర్పంచ్ లక్ష్మీనారాయణ,మల్లి, గన్మెన్ రాజు,దండే శ్రీను, సయ్యద్ మసూద్,డీలర్ అన్వర్, బాబు, సయ్యద్ రిజ్వాన్, రామకృష్ణ, అమ్మద్ అలీ, మోడల్ స్కూల్ చైర్మన్ ఏ టు జెడ్ విశ్వం, కావలి ఆంజనేయులు, రాష్ట్ర ముదిరాజ్ సాధికారిక కమిటీ సభ్యుడు మండ్ల రామాంజనేయులు, తెలుగు యువత మండల అధ్యక్షుడు కొలిమి పకీరయ్య,కత్తి వేణు, గురుస్వామి సోడి వెంకటేశ్వర యాదవ్, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

జిల్లాలో ఎరువులు కొరత లేదని, సరిపడా నిల్వలు ఉన్నాయని జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి అన్నారు .

జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా ప్రతినిధి ఆగస్టు 23

ఏలూరు మండలం చాటపర్రు సొసైటీ ఎరువుల సరఫరా, గోడౌన్ ను సంబంధిత అధికారులతో కలిసి జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి ఆకస్మిక తనిఖీలు చేశారు.రిజిస్టర్లను,గోడౌన్ లో స్టాకును పరిశీలన చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లాలో సరిపడా ఎరువులు నిల్వలు ఉన్నాయని ఏటువంటి కొరత లేదని జిల్లా కలెక్టరు స్పష్టం చేశారు. ముఖ్యంగా యూరియా సరఫరాపై ఆకస్మిక తనిఖీలు చేయడం జరిగిందని, రైతులకు నానో యూరియా మరియు నానో డిఏపి గురించి రైతులకుఅవగాహనకల్పించివారితోవినియోగించాలని తెలిపారు. రైతాంగానికి ఎలాంటి ఇబ్బంది లేకుండా ఎరువుల సరఫరా చేయవలసిందిగా అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగిందన్నారు.

యూరియాని అవసరం మేరకు దఫదఫాలుగా రైతులకు సరఫరా చేయటానికి తగు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎవరైనా ఎరువుల కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అక్రమ రవాణాను నివారించుటకు అంతర జిల్లా మరియు అంతర రాష్ట్ర చెక్ పోస్ట్ వద్ద కఠినమైన నిఘా ఏర్పాటు చేయాలని సూచించారు. అక్రమంగా ఎరువులు నిల్వ ఉంచేవారిపై కేసులు నమోదు చేస్తున్నామని, అంతేకాక ఎవరైనా డీలర్లు ఎరువులను బ్లాక్ మార్కెటింగు చేసినా అధిక ధరలకు అమ్మినా చర్యలు తప్పవని జిల్లా కలెక్టరు అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో యం.అచ్యుత అంబరీష్, వ్యవసాయ శాఖ జెడి షేక్ హబీబ్ భాష,ఫిషరీస్ డిడి బి. నరసయ్య, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు ఇ.అనిల్ కుమారి, తహశీల్దారు జి.విజయకుమార రాజు, మండల వ్యవసాయ శాఖ అధికారి డి వెంకటేశ్వర్లు, సొసైటీ ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

జిల్లా సమాచార శాఖ ఏలూరు నుండి జారీ చేయడమైనది.

డ్రోన్ సహాయంతో అసాంఘిక కార్యకలాపాలపై, నాటు సారా తయారీ కేంద్రం పై ప్రత్యేక దృష్టి సారించిన ఏలూరు జిల్లా పోలీస్ యంత్రాంగం

జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా ప్రతినిధి ఆగస్టు 23

ఏలూరు జిల్లా ఎస్పీ శ్రీ కె. ప్రతాప్ శివ కిషోర్, ఐపీఎస్ వారు నూజివీడు డీఎస్పీ శ్రీ కె.వి.వి.ఎన్.వి. ప్రసాద్ ఆదేశాలపై నూజివీడు రూరల్ ఇన్స్పెక్టర్ కె. రామకృష్ణ ఆధ్వర్యంలో నూజివీడు రూరల్ ఎస్ఐ జ్యోతిబసువారి యొక్క సిబ్బందితో కలిసి మర్రికుంట, జంగంగూడెం అటవీ ప్రాంతంలో డ్రోన్ ద్వారా ప్రత్యేక తనిఖీలు చేపట్టారు.

ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ డ్రోన్ కెమెరా సహాయంతో అసాంఘిక కార్యకలాపాలు, అక్రమ నాటు సారా తయారీ, మరియు ఇతర చట్ట విరుద్ధ చర్యలపై గట్టి పర్యవేక్షణ చేపట్టారు.

ఈ సందర్భంగా నూజివీడు రూరల్ ఎస్ఐ శ్రీ జ్యోతిబసు మాట్లాడుతూ అసాంఘిక కార్యకలాపాల నిర్మూలన కోసం మారుమూల ప్రాంతాలను కూడా జల్లెడ పడుతున్నామని,డ్రోన్ పర్యవేక్షణను కొనసాగించి అక్రమ చర్యలను అరికట్టేందుకు కృషి చేస్తున్నామని ఎస్ఐ తెలియ చేసినారు.

ప్రజలు అసాంఘిక కార్యకలాపాలైన పేకాట, కోడిపందాలు, నాటు సారా తయారీ వంటి వాటికి ఆకర్షితులు కాకుండా ఉండాలని,సమాజాన్నిఆర్థిక, సామాజికంగా దెబ్బతీసే ఇటువంటి చర్యలను అరికట్టేందుకు పోలీస్ శాఖ తీసుకుంటున్న చర్యలకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

ప్రజలుఎక్కడైనాఇటువంటిఅసాంఘిక కార్యకలాపాలు గమనించిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా డయల్ 112 ద్వారా సమాచారం అందించాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు.

మద్దిరెవుల ఈడిగ పల్లె మరియు నెహ్రు నగర్ నందు స్వచ్ఛ్ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమం మానవహారం, ప్రతిజ్ఞ, ర్యాలీ నిర్వహించిన ఎంపీడీవో, ఎంఈఓ, సెక్రటరీలు

లక్కిరెడ్డిపల్లి: జనసముద్రం న్యూస్ ఆగస్టు 24

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచే విధంగా ఎంపీడీవో ఉషారాణి సెక్రటరీలు సుదర్శన్ రెడ్డి ,రజనీష్ రెడ్డి, వేణు మూడవ శనివారం లో భాగంగా లక్కిరెడ్డిపల్లె, మద్దిరేవుల గ్రామ పంచాయతీలో ఈడిగపల్లె నెహ్రూ నగర్ నందు స్వచంద్ర స్వర్ణాంధ్ర కార్యక్రమం నిర్వహణలో పాల్గొన్నారు. మద్దిరేవుల, లక్కిరెడ్డి పల్లె పంచాయతీలలోవర్షాకాలం లో వచ్చే అంటువ్యాధులు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వారు గ్రామస్థులకు అవగాహన కల్పించడం జరిగింది. మద్దిరేవుల గ్రామంలో గ్రామ సర్పంచ్ తుమ్మల చంద్రమ్మ, లక్కిరెడ్డిపల్లె గ్రామ పంచాయతీలో సర్పంచ్ అహల్య పారిశుద్ధ్య కార్మికుల చే అక్కడక్కగా నీటినిల్వ ఉన్న వర్షపు నీటిని, బురదను తొలగించారు. అపరిశుభ్రంగా ఉన్న ప్రాంతాలలో క్లాప్ మిత్రాల చే బ్లీచింగ్ చల్లించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సచివాలయం సిబ్బంది, సెక్రటరీలు రజనీష్ రెడ్డి, వేణు డిజిటల్ అసిస్టెంట్ జిలాన్ భాష,మహిళా పోలీస్ నందిని, వెటర్నరీ అసిస్టెంట్ జోన ఏఎన్ఎం విజయ కుమారి, అగ్రికల్ అసిస్టెంట్ మల్లికార్జున, వెల్ఫేర్ అసిస్టెంట్ హరిప్రసాద్, ఆశ వర్కర్ కళావతి, అంగన్వాడి వర్కర్ గంట లక్ష్మీదేవి,క్లాప్ మిత్ర చంద్ర,వెంకటరమణటిడిపి మండల తెలుగు యువత అధ్యక్షుడు పక్కిరయ్య, అడ్వకేట్ వంశీకృష్ణ, గంట నాగార్జున కట్టమీద గణేష్, జానకి రెడ్డయ్య, జానకి ఆంజనేయులు, గంటా వెంకటకృష్ణ, గ్రామస్థులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

శ్రీవారి సేవలో ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి

జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా ఆగస్టు 23 ద్వారకాతిరుమల ప్రతినిధి.

ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయానికి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి వి. సుజాత కుటుంబ సభ్యులు శనివారం ఉదయం విచ్చేశారు.వారికి ఆలయ అధికారులు,పండితులు తూర్పు వైపు గాలిగోపురం వద్ద ఆలయ మర్యాదలతో ఘనస్వాగతం పలుకుగా ప్రదక్షిణల అనంతరం స్వామి వారి అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. అనంతరం ఆలయ ముఖ మండపంలో వేద పండితులు వేద ఆశీర్వచనాలు పలుకి స్వామివారి ప్రసాదాలను శేష వస్త్రాన్ని సమర్పించారు.అనంతరం ఆలయ ఈవో ఎన్ వి ఎస్ ఎన్ మూర్తి స్వామి వారి జ్ఞాపికను అందించారు. డి ఈ ఓ భద్రాజీ , ఏఈఓ నటరాజ రావు ఆలయ సిబ్బంది తదితరులు ఉన్నారు.

రాయలసీమ ప్రాంతానికి నీరు తెచ్చిన
ఘనత దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి దే

- మదనపల్లె వైసిపి సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ స్పష్టం
- తూతూ మంత్రంగా లైనింగ్ పనులు చేసి ప్రజలను మభ్యపెడుతున్న కూటమి ప్రభుత్వం.
- నీటి లభ్యత సామర్థ్యం పెరగాలంటే గాలేరు నగరి - హంద్రీనీవా అనుసంధానం చేయాలి.

జనసముద్రం న్యూస్, మదనపల్లి, ఆగస్టు 23:

రాయలసీమ ప్రాంతానికి సాగు, తాగు నీరు అందించిన ఏకైక ముఖ్యమంత్రిగా చరిత్రలో స్థానం సంపాదించింది దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి మాత్రమే అని మదనపల్లె వైసిపి సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ పేర్కొన్నారు.శనివారం మదనపల్లె వైసిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో నిస్సార్ అహమ్మద్ మాట్లాడుతూ 2004 లో వైఎస్ రాజశేఖరరెడ్డి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి అయిన వెంటానే హంద్రీనీవా కాలువ నిర్మాణం చేపట్టారని వివరించారు. హంద్రీనీవా కాలువ నిర్మాణం కోసం రెండు దశలో రూ.6800 కోట్లు మంజూరు చేసి రాయలసీమ ప్రాంత ప్రజల కలల సాకారమైన హంద్రీనీవా ప్రాజెక్టు నిర్మాణం శ్రీకారం చుట్టారు. ఇందులో ప్రధాన కాలువలు, లిస్ట్ రిజర్వాయర్లు పూర్తి చేశారు. దివంగత ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలోనే 85 శాతం పనులు పూర్తి అయ్యాయని చెప్పారు.

సొంగా రోషన్ కుమార్ ఆధ్వర్యంలో
జరిగిన స్త్రీ శక్తి పథకం విస్తృత ప్రచార కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన కార్యక్రమం

జన సముద్రం న్యూస్ చింతలపూడి ప్రతినిధి ఆగస్టు23:

ఈ కార్యక్రమంలో వక్తలు మాట్లాడుతూ.. రాష్ట్ర కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టినసూపర్ సెక్స్ సూపర్ హిట్ పథకాలలో స్త్రీ శక్తి పథకం మహిళలందరినీ చాలా సంతోషపరిచిందని, వారికి ప్రయాణం చేయడానికి ఆర్థిక సమస్య లేకుండా ఎక్కడికైనా వెళ్లి వారి యొక్క పనులు ఉద్యోగాలు చేసుకోవచ్చని తెలియజేశారు,
మహిళల నుంచి ప్రవేట్ టీచర్ మాట్లాడుతూ...ఒక ప్రైవేటు టీచర్ గా ఉద్యోగం చేస్తున్నా , మీ ముందుకు వచ్చి నేను ఇంతకుముందు ఉద్యోగం నిమిత్తం బస్ లో వెళ్ళినప్పుడు నెలకు సుమారు 1600 రూపాయలు ఖర్చవుతుంది అని ఇప్పుడు ఆ ఖర్చు ఆదావుతుందని మహిళలందరూ కూడా ఇంట్లో ఉండకుండా బయటకు వచ్చి ఏదో ఒక సెక్షన్లను తీసుకొని ఆర్థిక పరంగా స్థిరపడాలని తెలియజేశారు, శాసనసభ్యులు వారు మాట్లాడుతూ ...సూపర్ సిక్స్ – సూపర్ హిట్ అని, ఇది మంచి ప్రభుత్వం అని అందులో భాగంగా అశేషంగా విచ్చేసిన మహిళలందరికీ కూడా శుభాకాంక్షలు, తెలియజేస్తూ స్త్రీ శక్తి పథకం ద్వారా మహిళలు ఎన్నో రకాలుగ తెలిపారు

తూర్పుగోదావరి జిల్లా ఉపాధ్యక్షులు ఆర్థిక సాయం అందజేత.

జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా ఆగస్టు 23 ద్వారకాతిరుమల ప్రతినిధి.

ద్వారకాతిరుమల మండలం గుల్లపాడు గ్రామంలో ఇటీవల ప్రమాదవశాత్తు ఒక ఇల్లు పూర్తిగా కాలిపోవడం జరిగింది ఇంట్లో ఉన్న సామాగ్రితో సహా అన్ని పూర్తిగా దగ్ధం అయ్యాయి .విషయం తెలుసుకున్న తూర్పుగోదావరి జిల్లా ఉపాధ్యక్షులు బొండాడ వెంకన్నబాబు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి పార్టీ తరఫున వారికి పూర్తి భరోసా కల్పించారు. వారికి కావలసిన నిత్యవసర సరుకులు, దుప్పట్లు స్థానిక సర్పంచ్ పెద్దిన దిలీప్ మరియు నాయకులతో కలిసి అందజేశారు.
ఈ కార్యక్రమంలో వెంకన్నబాబు తో పాటు జిల్లా బూత్ కమిటీ అధ్యక్షులు గుర్రాల లక్ష్మణ్ , మండల మైనార్టీ అధ్యక్షులు అన్సారి బాషా , స్థానిక సర్పంచ్ పెద్దిన దిలీప్ , పార్టీ ప్రెసిడెంట్ గొన్నూరి వేంకటేశ్వరావు , పార్టీ నాయకులు బుద్దలా జగదీష్ కార్యకర్తలు పాల్గొన్నారు.

మదనపల్లె - పుంగనూరు జాతీయ రహదారిపై తెగిపోయిన విద్యుత్ వైర్లు

జనసముద్రం న్యూస్, మదనపల్లి, ఆగస్టు 23:

మదనపల్లె – పుంగనూరు జాతీయ రహదారిపై జ్యూస్ ఫ్యాక్టరీ సమీపంలో బారీ వాహనం వల్ల తెగిపోయి కిందికి వచ్చిన విద్యుత్ వైర్లు. తప్పిన పెను ప్రమాదం. కిలోమీటరు మేర నిలచిపోయిన వాహనాలు. విద్యుత్ అధికారులు స్పందించి లైను బాగుచేసి రాకపోకలను పున్రుద్దరించారు.

స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్రను ఆచరణలో ఆచరిద్దాం

కుందుర్పి, ఆగస్టు ,23,.జనసముద్రం న్యూస్, :

కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అసెంశాల మేరకు స్వచ్ఛంద్ర, స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని ఆచరణలో ప్రతి ఒక్కరు అమలు చేసేలా ఆచరిద్దామని మండల తాసిల్దార్ దాసరి ,ఓబులేష్ అన్నారు. శనివారం తాసిల్దార్ కార్యాలయం ఎదుట ప్రాంగణంలోని తాసిల్దార్ డి, ఓబులేష్ సిబ్బంది ఆధ్వర్యంలో చీపర్లను చేతబట్టి అపరిశుభ్రతను చెత్తను తొలగించి శుభ్రపరిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .పరిసరాలు పరిశుభ్రతను చేసినపుడే ఆరోగ్యం సాధ్యమని, ఆ ధిశగా ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిరక్షణ పాటించాలని పిలుపునిచ్చారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో ,లక్ష్మి శంకర్ అధికారి ,సిబ్బంది ఈ కార్యక్రమం చేపట్టారు.
అవినీతి ,లంచాలను అరికట్టండి తాసిల్దార్ కు విజ్ఞప్తి. సామాజిక ఉద్యమాల్లో అయితే తాసిల్దార్ సారు చీపరు పట్టిచేతితోచెత్తనుశుభ్రంచేసినట్టు తమ కార్యాలయంలోని అవినీతి, లంచాలు,విదిలో నిర్లక్ష్యాన్ని అధికారమనే పవర్ చీపర్ తో నియంత్రణ చేయాలని తాసిల్దార్ సారు అని ఆర్టీఐ అధ్యక్షులు, బి.గోపాల్ కోరారు. ఈ క్రమంలోనే ఈ పని చేయండి సారుని ఆ కార్యాలయం బయట చెత్త ఎవరైనా శుభ్రం చేస్తారని ఫోటోలకు ఫోజులు ఇవ్వడం మాని ,ఇకనైనా అవినీతిని అరికట్టెలా చర్యలుతో శుభ్రం చేయాలని అన్నారు.
ఈ క్రమంలోని ఆర్ టి ఐ గోపాల్ నీతి బోధ చేసిన విమర్శలు సామాజిక మాధ్యమాల్లో శనివారం హాల్ చల్ చేస్తుంది.

కొల్లేరు ప్రాంతం ఏ ఒక్క గ్రామం వరద ముంపు బారిన పడకుండా ఉప్పుటేరు ప్రక్షాళన పనులు పూర్తి చేస్తాము.
ఉప్పుటేరు ప్రక్షాళన పనులు మరియు నీటి ప్రవాహాన్ని జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి,ఎమ్మెల్యే డా.కామినేని శ్రీనివాస్ సంయుక్తంగా పరిశీలించారు.

జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా ప్రతినిధి ఆగస్టు 23:

ఏలూరు/కైకలూరు,ఉప్పుటేరు ప్రక్షాళన పనులు మరియునీటిప్రవాహాన్ని శనివారం గురువాయిపాలెం పంచాయితీ మధ్వానిగూడెం, చిన్న తాడినాడ, సోమేశ్వరం,ఉప్పుటేరు గ్రామాలు, ఉప్పుటేరు,తదితర ప్రాంతాల్లో ప్రక్షాళన పనులు మరియు గుర్రపుడెక్క,కిక్కిస తొలగింపు పనులను అధికారులు, ఇంజనీరింగు బృందం,నీటి సంఘాలు చైర్మన్లు, డైరెక్టర్లుతో కలిసి జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి,ఎమ్మెల్యే డా.కామినేని శ్రీనివాస్ సంయుక్తంగా పరిశీలించారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ ఏ ఒక్క గ్రామం వరద ముప్పు బారిన పడకుండా ఉప్పుటేరు ప్రక్షాళన పనులు వేగవంతం చేయాలని ఇప్పటికే అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశామన్నారు. నియోజకవర్గంలో ఏ ఒక్క గ్రామం ముప్పు బారిన పడటానికి వీల్లేదని, అందుకు అవసరమైన ఏర్పాట్లు జిల్లా యంత్రాంగం ఎప్పటికప్పుడు పరిశీలన చేస్తుందన్నారు.ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాలు నేపథ్యంలో కొల్లేరులోకి పెద్ద ఎత్తున వరద చేరుతుందని అన్నారు.ఈనీరంతా ఉప్పుటేరు ద్వారా సముద్రంలోకి వెళ్ళవలసి ఉందని, అయితే గుర్రపు డెక్క, తూడు మేటలు వేయటం వలన ఈ ప్రవాహానికి విగాఢం కలిగిస్తుంది అన్నారు. ఉప్పుటేరు ప్రక్షాళన పనులు పూర్తిచేసి ఈ ప్రాంత వాసులకు ఎటువంటి ముప్పు బారిన పడకుండా అన్ని చర్యలు తీసుకుంటామని అన్నారు.
ఎమ్మెల్యే డా.కామినేని శ్రీనివాస్ మాట్లాడుతూ ఉప్పుటేరు ప్రక్షాళనకు శాసనసభ ఉపసభాపతి,ఉండి శాసనసభ్యులు కనుమూరి రఘురామ కృష్ణంరాజు, ఏలూరు జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి, భీమవరం జిల్లా కలెక్టరు చదలవాడ నాగరాణి ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారని, 50 సంవత్సరాలలో జరగని ఉప్పుటేరు ప్రక్షాళన పనులు ఈ ప్రాంత వాసులకు ఎంతోమేలు చేకూరుతుందని అన్నారు. ఇంజనీరింగు బృందం,అధికారులు, నీటి సంఘాలు నాయకులు సంయమనంతోపనిచాలా తొందరగానే జరుతుందని సంతోషం వ్యక్తం చేశారు.అలానే నియోజక వర్గంలోని డ్రైన్లలో కూడా ఎక్కడ గుర్రపుడెక్క గాని తూడు గాని లేకుండా ఎప్పటికప్పుడు మెషిన్లతో మరియు గట్ల మీద మెషిన్లతో రాత్రి పగలు అధికారులు,నాయకులుచిత్తంశుద్ధితో పనిచేస్తున్నారని తెలిపారు. ఉప్పుటేరు ప్రక్షాళన పనులు వేగవంతంగా సాగుతున్నాయని ముంపుకు ఎక్కడ కూడా ఆస్కారం ఉండదని నీటి ప్రవాహం బాగానే ఉందని రాబోయే రోజులలో మరింతగా అభివృద్ధి చేస్తామని తెలిపారు. వీరి వెంట ఆర్డీవో యం.అచ్యుత అంబరీష్, వ్యవసాయ శాఖ జెడి షేక్ హబీబ్ భాష,పిషరీష్ డిడి బి.నరసయ్య,ఇంజనీరింగు బృందం, తహశీల్దారు యం.డిఇబ్రహీం,ఇంచార్జియంపిడివో ఆర్.ఫణీంద్ర, నీటిసంఘాలుచైర్మన్లు,డైరెక్టర్లు,ప్రజాప్రతినిధులు,స్థాని కనాయకులు,స్థానికప్రజలు,తదితరులు పాల్గొన్నారు. జిల్లా సమాచార శాఖ,ఏలూరు నుండి జారీ చేయడమైనది.

రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

రాయచోటి, జనసముద్రం న్యూస్ ఆగస్టు 23

జిల్లాలో రోగులకు అవసరమైన రక్తాన్ని నిరంతరం అందుబాటులోఉంచేందుకు చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి తెలిపారు. శనివారం కలెక్టరేట్ ఆవరణలో ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని కలెక్టర్ సందర్శించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్, రాజంపేట సబ్‌కలెక్టర్ హెచ్.ఎస్. భావన, డిఆర్ఓ మధుసూదన్ రావు, రెవెన్యూ అసోసియేషన్ అధ్యక్షుడు నరసింహ కుమార్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి మీడియాతో మాట్లాడుతూ రోగులకు అవసరమైన రక్తాన్ని అందుబాటులో ఉంచేందుకు చర్యలు తీసుకుంటామన్నారు.
మదనపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో కేవలం 10 యూనిట్ల రక్తం మాత్రమే అందుబాటులో ఉందని తెలిసిన వెంటనే రెవెన్యూ అసోసియేషన్ స్పందించి కనీసం200యూనిట్లరక్తాన్నిఉచితంగాఅందించేందుకు ముందుకు రావడాన్ని కలెక్టర్ అభినందించారు. రక్తదానం వల్ల ప్రభుత్వ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న పేద రోగులకు ఎంతో తోడ్పడుతుందని ఆయన పేర్కొన్నారు. భవిష్యత్తులో పంచాయతీ రాజ్, ఇతర ప్రభుత్వ విభాగాలు, విద్యాసంస్థలు, ఇంజనీరింగ్ కాలేజీల వంటి వర్గాలను కూడా రక్తదాన శిబిరాల్లో పాల్గొనేలా ఆహ్వానిస్తామని కలెక్టర్ తెలిపారు. రక్తదానం చేసిన ప్రతి ఒక్కరి ఆరోగ్య పరిస్థితిని వైద్యులు పర్యవేక్షించి, అవసరమైన పండ్లు, జ్యూస్ అందజేస్తూ సురక్షితంగా రక్త సేకరణ చేపట్టాలని సూచించారు.
రాయచోటి తహసీల్దార్ నరసింహ కుమార్ మాట్లాడుతూ మదనపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో రక్త యూనిట్లు తక్కువగా ఉన్న నేపథ్యంలో జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, జిల్లా రెవెన్యూ అధికారి ఆదేశాల మేరకు ఈ రక్తదాన శిబిరాన్ని నిర్వహించామని, 200 యూనిట్ల రక్తాన్ని సేకరించడమే లక్ష్యమని తెలిపారు. పేద రోగులకు ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా ఉచితంగా రక్తాన్ని అందించడంలో ఇది ఎంతో ఉపయోగకరమని అన్నారు. ఈ మహత్తర కార్యక్రమాన్ని విజయవంతం చేసిన రెవెన్యూ సిబ్బందికి, పాల్గొన్న ప్రతి ఒక్కరికి జిల్లా రెవెన్యూ అసోసియేషన్ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సిద్ధీక్, వైద్య సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది, వివిధ డివిజన్ల అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.
అనంతరం జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్, రాజంపేట సబ్ కలెక్టర్ హెచ్.ఎస్. భావన రక్తదానం చేశారు. రక్తదానం చేసిన అనంతరం కలెక్టర్, జాయింట్ కలెక్టర్‌కు పండ్లు పంపిణీ చేయగా, రాజంపేట సబ్ కలెక్టర్‌కు మదనపల్లి సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణి జ్యూస్ అందజేశారు.

సీపీఐ అగ్రనేత , కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి కి ఘన నివాళి

-ఆయన మృతి సిపిఐ జాతీయ ఉద్యమనికి తీరనిలోటు.
-కుందుర్పి గ్రామ సిపిఐ నాయకులు.

కుందుర్పి, ఆగస్టు24, జనసముద్రంన్యూస్

సీపీఐ అగ్రనేత, మాజీ ఎంపీ, కామ్రేడ్ దివంగతి, సురవరం సుధాకర్ రెడ్డికి మండల కేంద్రమైన కుందుర్పిలో శని వారం స్థానిక సిపిఐ మాజీ ఎంపీపి స్వగృహంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘననివాళులర్పించినసిపిఐపార్టీ నాయకులు, శ్రేణులు ..
ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ, కామ్రేడ్ గిరిజా మాట్లాడుతూ. సిపిఐ నేత సురవరం సుధాకర్ రెడ్డిని పోగొట్టుకోవడం జాతీయ కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని లోటు అని అన్నారు.
1998లో నల్గొండ నుంచి 12వ, లోక్ సభకు ఎన్నికయ్యిమొదటిసారిగాచట్టసభల్లోఅడుగుపెట్టార న్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో సీపీఐ పార్టీకి కార్యదర్శిగా పనిచేసారుఅని గుర్తు చేశారు. 1998–99లలో మానవ వనరుల అభివృద్ధి కమిటీ, ఔషధ ధర నియంత్రణ దాని ఉప కమిటీలో సభ్యులుగా పనిచేశారు అన్నారు. ఆర్థిక మంత్రిత్వ శాఖలో కూడా సుధాకర్ రెడ్డి సలహాదారునిగా పనిచేసారు. 2004లో 14వ ,లోక్ సభకు మరోసారి నల్గొండ నుంచి ఎన్నికయ్యారని వివరించారు. సీపీఐ జాతీయ సమితికి కార్యదర్శిగా, వక్ఫ్ పై సంయుక్త పార్లమెంటరీ కమిటీలో సభ్యులుగా కొనసాగరని అన్నారు. గ్రామీణాభివృద్ధి కమిటీ, హౌస్ కమిటీ, సలహా కార్యవర్గ సమితిలోనూ, సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖలోనూ సభ్యులుగా పనిచేశారని చెప్పారు. కార్మికస్థాయి సంఘం చైర్మన్ గా కూడా సురవరం సుధాకర్ రెడ్డి బాధ్యతలు నిర్వర్తించారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో కుందుర్పి పట్టణ కార్యదర్శి ,శ్యాముల్, నాయకులు, మధు, నాగరాజు, బిసిలప్ప ,ఈరన్న ,రంగప్ప రఘువీర తదితరులు పాల్గొన్నారు.

సురవరం సుధాకర్ రెడ్డి మరణం వామపక్ష, ప్రజాస్వామ్య ఉద్యమాలకు తీరని లోటు:- సిపిఐ డిండి మండల సమితి

జనసముద్రం న్యూస్ ఆగస్టు 23: డిండి :-

సుప్రసిద్ధ కమ్యూనిస్టు యోధుడు,సిపిఐ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి,మాజీ పార్లమెంటేరియన్ సురవరం సుధాకరరెడ్డి మరణం వామపక్ష, ప్రజాస్వామ్య ఉద్యమాలకు తీరని లోటని సిపిఐ మండల సమితి వారు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. నల్లగొండ జిల్లా గుండ్లపల్లి డిండి మండల కేంద్రంలోని సిపిఐ డిండి మండల సమితి ఆధ్వర్యంలో సీపీఐ ప్రజాభవన్ కార్యాలయంలో శనివారం సురవరం సుధాకర్ రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ
సురవరం సుధాకర్ రెడ్డి ఆరోగ్యం క్షీణించడంతో హైదరాబాద్ గచ్చిబౌలిలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారన్నారు.సిపిఐ రాష్ట్ర 4వ మహాసభలు ముగిసిన కొద్ది నిమిషాలకే తమ ఆత్మీయ నేత సురవరం మరణించిన వార్త తెలియడంతో సిపిఐ నాయకులు,పార్టీ శ్రేణులు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారన్నారు.
సురవరం సుధాకర్‌రెడ్డి1942,మార్చి 25న ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా కాన్‌రేవ్‌పల్లిలో జన్మించారు. ఆయనతండ్రివెంకట్‌రామ్‌రెడ్డి.తెలంగాణవైతాళికుడు, గోల్కొండ పత్రిక సంపాదకులు సురవరం సుధాకర్ రెడ్డి ఎఐఎస్ఎఫ్,ఎఐవైఎఫ్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో అధ్యక్ష ప్రధాన కార్యదర్శిగా,అనంతరం కాలంలో ఎస్ఎఫ్,వైఎఫ్ జాతీయ అధ్యక్ష ప్రధాన కార్యదర్శిగా ఢిల్లీలోఉంటూదేశవ్యాప్తవిద్యార్థి,యువజన ఉద్యమాల వ్యాప్తికి విశేష కృషి చేశారని గుర్తు చేశారు.
ఈ సందర్భంగా ఆయన నేతృత్వంలో పనిచేసిన ఆనేక మంది విద్యార్థి,యువజన నాయకులు తరువాత కాలంలో వివిధ రాష్ట్రాల్లో రాజకీయ నాయకులుగా ఎదిగారన్నారు.సురవరం సుధాకరరెడ్డి చక్కని వాగ్దాటి, విషయ స్పష్టత కలిగిన వక్త. ఒకతరం విద్యార్థి, యువజనులకు ఆయనో ఆకర్షణ.గుర్తింపు పొందిన పార్లమెంటేరియన్ గా కీర్తి గడించారన్నారు.2012లో పాట్నాలో పార్టీ 21వ మహాసభలో ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకోబడ్డారు. పుదుచ్చేరి (2015), కొల్లాం(2018) మహాసభలో తిరిగి ఎన్నుకోబడిన సుధాకరరెడ్డి 2019 జులై 24న పార్టీ జాతీయ సమితి సమావేశంలో ఆరోగ్య కారణాలతో రిలీవ్ అయ్యారన్నారు.సురవరం కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని సీపీఐ పార్టీతరపున తెలియజేస్తున్నామన్నారు.
ఈ కార్యక్రమంలో సిపిఐ తవక్లాపూర్ కార్యదర్శి వంకేశ్వరం చక్రి,సాగర్, ఏఐవైఎఫ్ నల్లగొండ జిల్లా ఉపాధ్యక్షులు ఎనమల్ల నవీన్,ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి మహేష్, ఏఐఎస్ఎఫ్ డివిజన్ అధ్యక్షులు సురుగివినయ్,ఎడ్ల శ్రీను,జంగయ్య,జగన్,తదితరులు పాల్గొన్నారు.

రైతు ఋణ మాఫీపై కాంగ్రెస్ సర్కారు నిర్లక్ష్యం - ఆందోళనకు సిద్ధం:రైతులు ఛలో కలెక్టరేట్ కు పిలుపు

మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా
(ఆగస్టు.23)జనసముద్రం న్యూస్

ఘట్ కేసర్ సహకార సంఘంలో ఋణాలు పొందిన దాదాపు 1,200 మంది రైతులకు ప్రభుత్వం వెంటనే ఋణమాఫీ అమలు చేయాలని రైతులు డిమాండ్ చేశారు.ఘట్ కేసర్ మున్సిపల్ ఎదులాబాద్ లోని డిఎస్ఆర్ ఫంక్షన్ హాల్ లో శనివారంనాడు రైతు ఋణ మాఫీ సాధన సమితి సమావేశం జరిగింది.సమితి కన్వీనర్ కంట్లం గౌరిశంకర్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో సొసైటీ చైర్మన్ రాంరెడ్డి తో పాటు పలువురు డైరెక్టర్లు,మాజీ ఎంపిపి సుదర్శన్ రెడ్డి,మాజీ ప్రజాప్రతినిధులు,నాయకులు,పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొని మాట్లాడారు.రాష్ట్రప్రభుత్వం రుణమాఫీ చేసినట్టు ప్రకటించిందని అందరికీ రుణమాఫీ జరిగినట్టు సీఎం రేవంత్ సహా మంత్రులు చెబుతున్నారని,సొసైటీలో 1,200 మంది రైతులు మాత్రం తమకు రుణమాఫీ కావడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారని వ్యవసాయ కార్యాలయాలు, సొసైటీ బ్యాంకుల చుట్టూ తిరుగుతున్నారు.రూ. 2 లక్షలలోపు రుణం తీసుకున్నా తమకెందుకు కావడం లేదంటూ అధికారులను వారు ప్రశ్నించారు.ఆన్ లైన్ సాంకేతిక కారణాలు చెబుతూ అధికారులు దాటవేస్తున్నా,అన్నదాతలుమాత్రం అయోమయంలో పడ్డారు.ఋణ మాఫీ అవుతుందని ఎంతో ఆశతో ఉన్నారు.వారి ఆశలపై ప్రభుత్వం నీళ్లు చల్లింది. తమకు మాఫీ ఎందుకు కాలేదో తెలియడం లేదంటూపలువురురైతులుఆందోళన వ్యక్తం చేశారు. సొసైటీ చైర్మన్, డైరెక్టర్లు మాత్రం మంత్రులను, అధికారులను కలిసి ఋణమాఫీ చేయాలని విజ్ఞప్తి చేశామని చెబుతున్నారని,ఇంకా ఎప్పుడూ అమలు చేస్తారని వాపోయారు.ఋణమాఫీ సాధన సమితి ద్వారా పార్టీలకతీతంగా రైతులు పోరాటం చేయాలని సందర్భంగా నిర్ణయించారు.జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు ట్రాక్టర్లలో వెళ్ళి వినతి సమర్పించి మాఫీ కోసం నిరసన చేపట్టాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్లు రేసు లక్ష్మారెడ్డి,చందుపట్ల ధర్మారెడ్డి,గోపు బాల్ రాజ్,బిజెపి మున్సిపల్ అధ్యక్షులు కొమ్మిడి మహిపాల్ రెడ్డి,మండల ప్రధాన కార్యదర్శి పోలు భాస్కర్,జేఏసికన్వీనర్మారంలక్ష్మారెడ్డి,మాజీకౌన్సిలర్ సాయిరెడ్డి,దామోదర్ రెడ్డి,మచ్చేందర్ రెడ్డి,జైపాల్ రెడ్డి,మురళి,సంజీవరెడ్డి,బిక్షపతి, నరేశ్,గోపాల్ రెడ్డి, వీరేశం,శ్రీనివాస్‌గౌడ్,హరినాథ్‌రెడ్డి,మదుసూదన్ రెడ్డి,ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ నగర్ కాలనీ లో పాదయాత్ర చేసిన కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్

జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి ఆగస్టు 23

కూకట్పల్లి పరిధిలో ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలతో 124 ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలోని ఎన్టీఆర్ నగర్ చాలిస్ మకాన్ కాలనీ లో డ్రైనేజీ పొంగి వరద నీరు రోడ్డుపై ప్రవహిస్తూ ఇబ్బందిగా ఉందని కాలనీ వాసులు సమస్యను డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ దృష్టికి తీసుకురాగా కార్పొరేటర్ కాలనీ లో పాదయాత్ర చేసి సమస్యను పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ కాలనీ లో డ్రైనేజీ నుండి నీరు పొంగి రోడ్లపై ప్రవహిస్తూ సమస్యగా ఉందని అన్నారు. వరద నీరును వెంటనే క్లియర్ చేసి సమస్యను పరిష్కరించాలని జల మండలి అధికారులకు సూచించారు. నివాసాలు పెరగడంతో గతంలో నిర్మించిన చిన్న డ్రైనేజీ లైన్ నిత్యం నిండిపోయి సమస్య ఏర్పడుతుంది కాబట్టి పెద్ద డ్రైనేజీ లైన్ నిర్మాణం కొరకు ఎస్టిమేషన్ వేసి ఇవ్వాలని అధికారులకు తెలియచేసారు. పెద్ద డ్రైనేజీ లైన్ నిర్మిస్తే వరద నీరు రోడ్లపైకి లేదా ఇండ్లలోకి చేరకుండా ఉంటూ, డ్రైనేజీ పొంగే సమస్యకు శాశ్వత పరిష్కారం అవ్వుతుందని అన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా భారీ వర్షాలు కురవడంతో కాలనీలలో వరద నీరు రోడ్లపై ప్రవహిస్తూ సమస్యలువస్తున్నాయని,వాటినికూడాజి.ఎచ్.ఎం.సి, మాన్ సున్ మరియు హైడ్రా సిబ్బంది సకాలంలో స్పందించి వెంటనే పరిష్కరిస్తున్నారని అన్నారు. భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ఎటువంటి ఇబ్బందులు కలిగిన,(ఎలక్ట్రికల్, రోడ్డు, డ్రైనేజీ, మంచి నీటి) వంటి సమస్య లు ఎదురైన, వెంటనే సంబంధిత అధికారులకు గాని, మాకు గాని, మా కార్యాలయంకుగానిసంప్రదించాలని తెలియచేసారు. అదేవిధంగా వర్షాలను దృష్టిలో పెట్టుకొని లోతట్టు ప్రాంతాల పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, జిహెచ్ఎంసి అధికారులు మరియు మాన్ సున్ ఎమర్జెన్సీ టీమ్స్ , డిజాస్టర్ మేనేజ్మెంట్ సిబ్బంది ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండి ప్రజలకు అందుబాటులో ఉంటూ ఎటువంటి ఇబ్బంది లేకుండ చూడలని తెలియచేసారు. కార్యక్రమంలో సమ్మారెడ్డి, పోశెట్టిగౌడ్, మల్లేష్, ప్రభాకర్, వాలి నాగేశ్వరరావు, భిక్షపతి, మల్లేష్, మధులత, నస్రీన్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

జనహిత పాదయాత్రను పెద్ద ఎత్తున విజయవంతం చేద్దాం. ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

జనసముద్రం న్యూస్ ఆగస్టు 23
కరీంనగర్ జిల్లా గంగాధర

చొప్పదండి నియోజక వర్గంలోని గంగాధర మండలం ఉప్పరమల్యాల గ్రామం నుండి ఆదివారం సాయంత్రం 4:30 కి ప్రారంభం అయి మధురానగర్ గంగాధర (వయా కురిక్యాల) వరకు మహేష్ కుమార్ గౌడ్ గారి రెండో విడత జనహిత పాదయాత్ర చేయడం జరుగుతుంది అనంతరం సాయంత్రం 7.00 గంటలకు మధురానగర్ చౌరస్తా లో కార్నర్ మీటింగ్ నిర్వహింపబడుతుంది ఈ కార్యక్రమానికి హాజరుకానున్న తెలంగాణ కాంగ్రెస్ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ , జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు , రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రివర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు,రాష్ట్రరవాణాబీసీసంక్షేమ శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ , రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ , చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం , ఇతర ముఖ్య నేతలు హాజరు అవుతారని 25వ తేదీ ఉదయం 07:00గం.ల నుండి 09:00 గం.ల వరకు సోషల్ వెల్ఫేర్ హాస్టల్ గంగాధర లో శ్రమదానం కార్యక్రమం. గంగాధర మండల వెంకటాయపల్లి LK గార్డెన్ లో ఉదయం 10:30 గంటలకు కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు మరియు నియోజక వర్గ కార్యకర్తలతో సమావేశం ఉంటుందని కావున ఈ పాదయాత్రలో జిల్లాకు చెందిన మాజీ మంత్రులు, కార్పొరేషన్ చైర్మన్లు, గ్రంథాలయ సంస్థ చైర్మన్లు, మార్కెట్ కమిటీ చైర్మన్లు, మాజీ ఎంపీలు, మాజీ ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్సీలు, పార్లమెంటు మరియు నియోజకవర్గ ఇన్చార్జిలు, ఆయా స్థానాలకు పోటీ చేసిన అభ్యర్థులు, ఎమ్మెల్సీ స్థానాలకు పోటీ చేసిన అభ్యర్థులు, మాజీ కార్పొరేషన్ చైర్మన్లు, రాష్ట్ర, జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యవర్గ సభ్యులు, ప్రతినిధులు, నగర, బ్లాక్, మండల, పట్టణ, డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు, జిల్లా కాంగ్రెస్ అనుబంధ సంఘాల/విభాగాల అధ్యక్షులు కార్యవర్గ సభ్యులు, నియోజకవర్గస్థాయి ముఖ్య నేతలు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తప్పక పాల్గొనగలరని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం విజ్ఞప్తి చేశారు

చలో ఇంద్రపార్క్ ఈనెల 25న ఆర్ కృష్ణన్న చేపడుతున్న సత్యాగ్రహ దీక్షను విజయవంతం చేయాలి

- బీసీలకు 42 శాతం రిజర్వేషన్లతో స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లాలి లేకుంటే యుద్ధమే
- బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కన్వీనర్ పల్లగొర్ల మోదీరాందేవ్ యాదవ్

జనసముద్రం న్యూస్
యాదాద్రి భువనగిరి జిల్లా, భువనగిరి :

బీసీలకు స్థానిక సంస్థల్లో 42% రిజర్వేషన్లు కల్పించాలని ఈ నెల 25న ఇందిరాపార్కు వద్ద బీసీ సంఘం జాతీయ అధ్యక్షులు రాజ్యసభ ఎంపీ ఆర్ కృష్ణన్న చేపడుతున్న సత్యాగ్రహ దీక్షను విజయవంతం చేయాలని భువనగిరిలో విద్యార్థులతో కలిసి కరపత్రం ఆవిష్కరించారు బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కన్వీనర్ పల్లగొర్ల మోదీరాందేవ్ యాదవ్, సామాజికవేత్త బట్టు రామచంద్రయ్య, జిల్లా ఉద్యోగుల సంఘం గౌరవ అధ్యక్షులు సింగనబోయిన మల్లేశం పాల్గొన్నారు వారు మాట్లాడుతూ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి బీసీ డిక్లరేషన్ లో ఇచ్చినవన్నీ అమలు చేయాలి స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లతో ఎన్నికలకు పోవాలి లేకపోతే యుద్ధమే బీసీలు అంటే కేవలం ఓట్లు వేసే యంత్రాలుగానే భావిస్తున్నార మ్మెల్యేలు మీరే ఎంపీలు మీరే ముఖ్యమంత్రి మీరే బీసీలు సర్పంచులు అయితే కూడా ఓరోలేరా ఇదేనా మీ ప్రజాపాలన బీసీలు రాజకీయంగా 14% దాటలే ఉద్యోగ పరంగా 12% దాటలేదు 60 శాతం ఉన్న బీసీలకు 79 సంవత్సరాలుగా అన్యాయమే జరుగుతుంది బిల్లుల అమలు విషయమై ప్రజా పోరాటంతో పాటు న్యాయపోరాటం కూడా చేయాల్సి ఉంది. రాష్ట్ర అసెంబ్లీ ఆమోదించిన రెండు బీసీ బిల్లులు గవర్నర్ వద్ద పెండింగులో వున్నాయి. మూడు నెలలు గడిచిపోయింది. ఆ బిల్లులను వారు తిరస్కరించడం గాని ఆమోదించడం గాని చేయలేదు. గతంలో ఇదే మాదిరి తమిళనాడు ప్రభుత్వం బిల్లులను గవర్నర్ కు పంపినప్పుడు గవర్నర్ సుదీర్ఘకాలం పాటు పెండింగ్ లో పెట్టడం జరిగింది. ఈ విషయంలో తమిళనాడు ప్రభుత్వం సుప్రీంకోర్టుకు పోవడం జరిగింది. సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం బిల్లు అంగీకరించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పించాలని ఈనెల 25వ తేదీన బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు రాజ్యసభ ఎంపీ ఆర్ కృష్ణన్న చేపట్టే సత్యాగ్రహ దీక్షను విజయవంతం చేయాలని కోరారు ఈ సమావేశంలో సామాజికవేత్త బట్టు రామచంద్రయ్య,జిల్లా ఉద్యోగులసంఘం గౌరవ అధ్యక్షులు సింగనబోయిన మల్లేశం, శ్రీరామ్, వైష్ణవి, భాస్కర్, శిరీష, ఉమా, మహాలక్ష్మి, రమణ, రమాదేవి, ఉషశ్రీ తదితరులు పాల్గొన్నారు.

సిఓఇ గురుకుల కళాశాలలో ఈట్ రైట్ ప్రోగ్రామ్

కరీంనగర్(జనసముద్రం న్యూస్):

తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల ప్రతిభా పాఠశాలకళాశాలఅలుగునూర్‌యందుతేదీ:23.08.2025 శనివారం నాడు ఈట్ రైట్ ప్రోగ్రామ్ సందర్భంగా స్థానిక రైతులను ఆహ్వానించారు. రైతు దినోత్సవం సందర్భంగా జోనల్ అధికారి ప్రత్యూష గారి ఆద్వర్యంలో స్థానిక రైతులగు కంది రాజారెడ్డి, వావిలాల అంజి రెడ్డి, లక్కున్, మునీందర్ లను ఘనముగా సన్మానించడం జరిగింది.
ఈ కార్యక్రమంలో శ్రీధర్ ఏడిఏ ఆదేశాల మేరకు వ్యవసాయ అధికారులు పాఠశాలకు విచేసి విద్యార్థులకు రైతులకు ఈట్ రైట్ కార్యక్రమం ద్వారా అవగాహ కల్పించడం, ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఏఓ సురేందర్, ఏఇఓ పొన్నం చందర్ రెడ్డిలు మాట్లాడుతూ.. రైతే రాజు, దేశాని వెన్నుముక అన్నారు. ప్రపంచాన్ని నడిపించేది రైతుఒక్కడే అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, రైతులు, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

శిరసనగండ్ల కృష్ణయ్య మృతి బాధాకరం: మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్

జనసముద్రం న్యూస్ ఆగస్టు 23: డిండి :

నల్లగొండ జిల్లా గుండ్లపల్లి డిండి మండలం దాసరి నెమలిపూర్ బిఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ నాయకులు శిరసనగండ్ల కృష్ణయ్య మృతి బాధాకరం అని బిఆర్ఎస్ పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ నాయక్ అన్నారు.శనివారం దాసరి నెమీలిపూర్ గ్రామంలో ఇటీవల మరణించిన కృష్ణయ్య కుటుంబ సభ్యులను రవీంద్ర కుమార్ పరామర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కృష్ణయ్య మృతి పార్టీకి లోటు అని ఆయన అన్నారు.
కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపి, కృష్ణయ్యఆత్మకుశాంతిచేకూరాలనిభగవంతునిప్రార్థించారు .ఈ కార్యక్రమంలో మాజీ మండల కో ఆప్షన్ సభ్యులు మహ్మద్ జహంగీర్,జీ.మాధవరెడ్డి కామోజు నరేష్,ప్రవీణ్ రావు,ఎస్కె బషీర్,శ్రీను తదితరులు పాల్గొన్నారు

ఎన్ని పర్యాయాలు ప్రయత్నించిన ఫలించని ఆర్టీసీ బస్సు సర్వీస్

జనసముద్రం న్యూస్ కొత్తగూడఆగస్టు 23

మహబూబూబాద్ జిల్లా కొత్తగూడమండలం లోని వేలుబెల్లి గ్రామానికి ఉచిత బస్సు ప్రయాణం కోసం ఎదురుచూస్తున్న ప్రజలకు నిరాశే ఎదురయింది వేలుబెల్లి గ్రామస్తుడైన చెన్న రాములు డాక్టర్ గా విధులు నిర్వహించుకుంటూ జాకారంలో ఉంటూ తన గ్రామా నికి నర్సంపేట డిపో నుండి వేలుబెల్లి చెరువు ముందు తండా వరకు బస్సు నడిపించాలని హైదరాబాదులోని ఆర్టీసీ చైర్మన్ సజ్జనార్ కు కలిసి తన గ్రామానికి ఉచిత బస్సు ట్రిప్పులు కావాలని విన్నవించి
ఆ తరువాత నర్సంపేట డిపో మేనేజర్ కు కలిసి మా గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని తను హైదరాబాదులో కలిసిన విషయాన్ని వారికి తెలుపగా మీ గ్రామానికి బస్సు పంపిస్తామని చెప్పి నేటికీ ఆర్టీసీ బస్సును వేలుబెల్లి గ్రామానికి బస్సు ట్రిప్పులు పంపించకపోవడం ఆ గ్రామ ప్రజలు ఆర్టీసీ బస్సు ఎక్కడానికి మేము అర్హులం కాదా అని ప్రశ్నిస్తున్నారు
ఆర్టీసీ డిపో మేనేజర్ వేలిబెల్లి గ్రామానికి ఎందుకు బస్సు సౌకర్యం కల్పించడం లేదో తెలియజేయాలని ఆ ప్రాంత ప్రజలు కోరుతున్నారు

త్రోబల్ విజేత సోమేశ్వర జట్టు

జనసముద్రం న్యూస్ చిన్న శంకరంపేట మండలం ఆగస్టు 23 మెదక్ జిల్లా

మెదక్ లోని ప్రభుత్వ జూనియర్ కలశాలలో ఈషా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రామోత్సవ కార్యక్రమం మహిళల విభాగంలో త్రోబాల్ విజేతగా సోమేశ్వర జట్టు వెంకట్రావుపల్లి, రన్నర్ గా మహేశ్వరి జట్టు శాలిపేట్, నిలిచాయి. విన్నర్ జట్టుకు 10,000 రూ, రన్నర్ కి 8, 000 రూ. బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఈశా ఫౌండేషన్ సభ్యులు జిల్లాలోని గ్రామాలను వచ్చిన మహిళలు పెద్ద మొత్తంలో పాల్గొన్నారు.

ఘట్కేసర్ ఉమ్మడి మండల రైతు ఋణమాఫీ సాధన సమితి ఆధ్వర్యంలో సమావేశం
-పాల్గొన్న బిజెపి నియోజకవర్గ ఇంచార్జ్ ఏనుగు సుదర్శన్ రెడ్డి

మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (ఆగస్టు.23)జనసముద్రం న్యూస్

ఘట్కేసర్ ఉమ్మడి మండల రైతు ఋణమాఫీ సాధన సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో పాల్గొన్న బిజెపి నియోజకవర్గ ఇంచార్జీ ఏనుగు సుదర్శన్ రెడ్డి.ఈ సభలో ఆయన రైతాంగం ప్రభుత్వం చేతిలో మోసపోయిన విధానాన్ని ఎండగట్టారు.ఘట్కేసర్ రైతు సహకార సంఘం పరిధిలో 1200 మంది రైతులకు ఋణమాఫీ చేయకుండా ప్రభుత్వం మోసం చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి దాదాపు ఒకట్టినర సంవత్సరాల కాలం గడుస్తున్నప్పటికీ సరైన విధంగా ఈ సమస్య పరిష్కారానికి పూనుకోకపోవడం భావ్యం కాదని మండిపడ్డారు.రైతు సహకార సంఘం అధ్యక్షుడు మరియు డైరెక్టర్లు ఇప్పటికీ అనేక సార్లు మంత్రులను కలిసినాము అంటూ కాలయాపన చేయడం తప్పించి,ఋణమాఫీ చేయించలేకపోయారని అన్నారు.మలి దశ తెలంగాణ ఉద్యమాన్ని స్ఫూర్తిగా తీసుకొని,ఈ సమస్యపై పోరాడాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలియజేశారు. తాను ఈ ఋణమాఫీ అంశంపై ఇప్పటికీ రైతులతో కలిసి ట్రాక్టర్ల యాత్ర ద్వారా కలెక్టర్ కి సమస్య తీవ్రతను తెలుపడం జరిగిందన్నారు.రాబోయే రోజుల్లో నిర్వహించే రైతుల దీక్షలలో ముందుండి నడపాల్సింది రైతు సహకార సంఘం అధ్యక్షుడు మరియు డైరెక్టర్లే అని అన్నారు.ఎమ్మెల్యేగా ఉన్న మల్లారెడ్డి కనుమరుగై పోయాడని,ఘట్కేసర్ లో రైతుల ఋణమాఫీ కానీ అంశాన్ని స్థానిక ఎంపీ ఈటల రాజేందర్ ఇప్పటికే అనేక వేదికలపై ప్రస్తావించడం జరిగిందని తెలిపారు.ఈ సమస్య పరిష్కారం కొరకు ఉద్యమ ఉధృతిని పెంచాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.

ప్రజల్లోకి వెళ్లి సమస్యలు తెలుసుకోండి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి అగష్ట్ 23

కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ కార్పొరేటర్ల తో శనివారం నాడు సమీక్ష సమావేశం నిర్వహించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రజలు విసుగెత్తిపోయారని..
ఏ సమస్య కూడా పరిష్కారానికి నోచుకోవడం లేదని కరెంటు, డ్రైనేజ్ ,రోడ్లు ,మంచినీరు వంటి మౌలిక సదుపాయాలు కూడా సరిగ్గా అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.. ప్రజల్లోకి వెళ్లి పాదయాత్రల ద్వారా వారి సమస్యలను అడిగి తెలుసుకుని పరిష్కరించే దిశగా కృషి చేయాలని ఈ సందర్భంగా సూచించారు .కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటున్న ప్రజా వ్యతిరేక నిర్ణయాలతో ప్రజలు సతమతమైపోతున్నారని.. గత పది ఏళ్లలో కెసిఆర్ ప్రభుత్వంలో ఎంతో ఆనందంగా హాయిగా జీవించేవారని నేడు ఆ పరిస్థితి కానరావడం లేదని ..అందరూ కూడా బిక్కుబిక్కుమంటూ బతకాల్సిన పరిస్థితి వచ్చిందని.. కనీసం శాంతి భద్రతలు కూడా పట్టించుకునే స్థితికి నోచుకోవడం లేదని తెలిపారు..
ప్రజలకు అందుబాటులో ఉండి వారికి ధైర్యం చెప్పే విధంగా ముందుకు వెళ్లాలని సూచించారు..
ఈ కార్యక్రమంలో.. కోఆర్డినేటర్ సతీష్ అరోరా.. కార్పొరేటర్లు ముద్దాం నరసింహ యాదవ్, ఆవుల రవీందర్‌రెడ్డి,పండాలసతీష్‌గౌడ్,జూపల్లిసత్యనారాయణ, మహేశ్వరి శ్రీహరి ,పగుడాల శిరీష బాబురావు , మాజీ కార్పొరేటర్లు, తూము శ్రవణ్ కుమార్ ,పగడాల బాబురావు మేడ్చల్ జిల్లా మైనార్టీ అధ్యక్షులు మహమ్మద్ గౌసుద్దీన్, కృష్ణా రెడ్డి తదితరులు పాల్గొన్నారు...

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram

స్టూడెంట్ కౌన్సిల్ ఎలక్షన్స్ నిర్వహించిన షైన్ హై స్కూల్

బోనకల్, ఖమ్మం జిల్లా

జొన్న సముద్రం న్యూస్ ఆగస్టు 23:

మండల కేంద్రంలోని స్థానిక షైన్ హై స్కూల్ లో స్టూడెంట్ కౌన్సిల్ ఎలక్షన్స్ నిర్వహించారు. ఈ ఎలక్షన్స్ ని నాలుగవ తరగతి నుంచి పదవ తరగతి వరకు నిర్వహించారు. పిల్లలు వివిధ కేటగిరీస్ కు నామినేషన్స్ వేయడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల కరెస్పాండంట్ అన్సార్ పాషా మాట్లాడుతూ, ఈ ఎలక్షన్స్ వల్ల పిల్లల్లో ఎలక్షన్స్ మీద అవగాహన పెరుగుతుందని, వాళ్లకు సొసైటీ పట్ల భాద్యతలు తెలుస్తాయని అన్నారు. ఈ కార్యక్రమం లో పాఠశాల కరెస్పాండంట్ అన్సార్ పాషా, డైరెక్టర్ లాల్ మహమ్మద్, ప్రిన్సిపాల్ శ్వేత,

అడ్మినిస్ట్రేషన్ నాగేశ్వరావు, ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

గణేష్ మండపాల అనుమతుల పేరిట ఆంక్షలు తగవు

బిజేపి జిల్లా కార్యదర్శి చేపూరి సత్యనారాయణ

చొప్పదండి(జనసముద్రం న్యూస్):

రాష్ట్ర ప్రభుత్వం వినాయక మండపాలు ఏర్పాటు చేసుకునే వారిపై అనుమతులు తీసుకోవాలంటూ విదిస్తున్న ఆంక్షలు సిగ్గుచేటని బిజేపి జిల్లా కార్యదర్శి చేపూరి సత్యనారాయణ అన్నారు.

తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు అనంతరం ప్రభుత్వాలు హిందువుల ఐకమత్యంను దెబ్బతీయాలనే కుట్రతో పోలీస్ స్టేషన్లో గణేష్ మండప నిర్వాహకులు అనుమతులు తీసుకోవాలని వారి ఖర్చుతోనే ప్రభుత్వ నిబంధనలకు సంబందించిన ఫ్లెక్సిలు ప్రదర్శించుకోవాలని విద్యుత్ అధికారుల అనుమతులు, డిజె లకు అనుమతులు తీసుకోవాలని ఇబ్బందులకు గురి చేస్తూ క్రమంగా హిందువులను వారి ఉత్సవాలు జరుపు కోకుండా దూరం చేసేవిధంగా చేయడాన్ని బిజేపి తీవ్రంగా వ్యతిరేఖిస్తుందని ఆయన అన్నారు. ఏ ఇతర వర్గాలకు వారి పండగలకు లేని ఆంక్షలు కేవలం హిందువులకే ఎందుకని హిందువుల ఓట్లతో గద్దెనెక్కిన ప్రభుత్వం హిందువులు ఐకమత్యంగా జరుపుకునే ఉత్సవాలను వారికి దూరం చేసే ప్రయత్నంలో భాగమే ఈ ఆంక్షలని, రాబోయే బిజేపి ప్రభుత్వంలో అన్ని జి.ఓ లను రద్దు చేసి స్వేచ్ఛగా హిందువులు పండుగలు జరుపుకునే రోజు దగ్గరలోనే ఉందని ఆయన గుర్తు చేశారు.

సీజనల్ వ్యాధులు రాకుండా పరిసరాల పరిశుభ్రత చేపట్టాలి

దోమలు నివారణ చర్యలు చేపట్టాలంటూ గ్రామ పంచాయతీ కార్యదర్శికి వినతిపత్రం అందజేసిన సిపిఎం పార్టీ నాయకులు

బోనకల్, మధిర నియోజవర్గం,

ఖమ్మం జిల్లా, జనసముద్రం న్యూస్ ప్రతినిధి, ఆగస్టు 23:

సీజనల్ వ్యాధులు ప్రబలకుండా దోమల నివారణకు చర్యలు చేపట్టాలని గ్రామపంచాయతీ కార్యదర్శి తలుపుల రాముకి సిపిఎం పార్టీ జిల్లా నాయకులు చింతల చెరువు కోటేశ్వరరావు ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ

ప్రస్తుత పరిస్థితుల్లో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు, పరిసరాల పరిశుభ్రత, పరిరక్షణ చర్యలు చేపట్టాలన్నారు. చాలా రోజుల నుంచి డ్రైనేజీల్లో పేరుకుపోయిన వ్యర్థలు

ఉండడంతో దోమలు బెడద ఎక్కువగా ఉందనీ, తద్వారా గ్రామంలో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే డ్రైనేజీలోపేరుకుపోయినచెత్తచెదారాన్నితొలగించాలాన్నారు



. నీటి నిల్వ ఉన్న ప్రాంతాల్లో నీటిని తొలగిస్తూ, ఆయిల్ బాల్స్,స్ప్రేయింగ్, ఫాగింగ్ నిర్వహించాలని కోరారు. వినతి పత్రం అందజేసిన వారిలో సిపిఎం పార్టీ శాఖ అధ్యక్షులు పెద్దపోలు రామారావు, దొంతిబోయిన వెంకన్న నరసయ్య, యనమద్ది సురేష్, పెద్దప్రోలు వీరభద్రం, పవన్, పుల్లారావు తదితరులు ఉన్నారు.

ఎయిమ్స్ లో స్థానికులకు ఉద్యోగాలు కల్పించాలి

బిఆర్ఎస్ పార్టీ బీబీనగర్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఇంటింటికి కరపత్రాల పంపిణీ

యాదాద్రి భువనగిరి జిల్లా (ఆగస్టు.23)జనసముద్రం న్యూస్:

బీబీనగర్ ఎయిమ్స్ ముందర సోమవారం రోజున జరగబోయే నిరసన దీక్షకు బీబీనగర్ గ్రామ ప్రజలు తరలిరావాలని బిఆర్ఎస్ పార్టీ బీబీనగర్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో గోలి సంతోష్ రెడ్డి గ్రామపంచాయతీ ఆవరణలో ఉన్న మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాల

వేసి కరపత్రాలను విడుదల చేసి,ఇంటింటికి కరపత్రాలు అందజేయడం జరిగింది.సోమవారం రోజున ఎయిమ్స్ ముందర జరగబోయే నిరసన దీక్ష ముఖ్య ఉద్దేశం,ఎయిమ్స్ లో ఉద్యోగాలు స్థానికులకె ఇవ్వాలని,ఉద్యోగాలు అమ్ముకుంటున్న ఎయిమ్స్ కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోవాలని శాంతియుత నిరసన దీక్షకు బీబీనగర్ గ్రామ ప్రజలందరూ తరలివచ్చ, ఈ శాంతియుత నిరసన దీక్షకు మద్దతు తెలపాలని,తద్వారా రాబోయే రోజులలో గ్రామస్తులకే ఉద్యోగాలు వచ్చే విధంగా ఈ దీక్షను విజయవంతం చేయాలని కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

నిరసన తెలిపిన ఉపాధ్యాయ సంఘాలు

ఏటిఏ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు సువర్ణ పాక పాపారావు

జనసముద్రం న్యూస్ ఆగస్టు 23:

గంగారం మండల కేంద్రంలో ఏజిహెచ్ఏస్ గంగారం యుఎస్పిసి పిలుపు మేరకు నిరసన కార్యక్రమం చేయడం జరిగింది. ఈ రోజు కార్యక్రమాన్ని ఉద్దేశించి ఏటిఎ రాష్ట్ర ఉపాధ్యక్షులు సువర్ణ పాక పాపారావు మాట్లాడుతూ. సిపిఎస్ ను రద్దు చేసి ఓపిఎస్ ను అమలు చేయాలని 317 జి ఓ ను రద్దు చేయాలి ప్రస్తుత పదోన్నతుల్లో ఎస్సి ఎస్టి ఉపాధ్యాయులకు అడక్యసి సవరణ చేసి ఎస్సి కి 15% ఏస్టి కి 10% రిజర్వేషన్ ను అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో డిటీ ఫ్.యూటిఫ్. ఎటిఫ్.టిటిఫ్.సంఘాల నాయకులు ముడిగా రాంచందర్ మహేందర్ శ్రీనివాస్ లలితాదేవి.సుజాత.కృష్ణయ్య.వెంకటలక్ష్మి .యాకలక్ష్మి.ప్రశాంత్.రమేష్.స్వామి.సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

పైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ రోగి మృతి

వైద్యుల నిర్లక్ష్యంతోనే అని బంధువుల ఆరోపణ

జనసముద్రం న్యూస్

జగిత్యాల నియోజకవర్గం ఆగస్టు 23

జగిత్యాల జిల్లా కేంద్రంలోని గొల్లపల్లి రోడ్డు వైపు గల ఓ పైవేటు ఆసుపత్రిలో రాయికల్ మండల కేంద్రానికి చెందిన బైరీ లక్ష్మణ్ (55) శనివారం మృతి చెందాడు. మృతుడు గుండెకు సంబంధించిన వ్యాదితో బాధపడుతూ ఈ నెల 18 న ఆసుపత్రిలో చేరాడు. ఆరోగశ్రీ ద్వారా గుండెకుసంబందించినశస్త్రచికిత్సకోసంఅప్లైచేసుకున్నాడు. ఈ నెల 21 న ఆరోగ్యశ్రీ అప్రూవ్ అయ్యింది.

శనివారం ఉదయం శస్త్ర చికిత్స కోసం ఆపరేషన్ థియేటర్ కు తీసుకువెళ్లిన కొద్ది సమయానికి లక్ష్మణ్ మృతి చెందాడు. అయితే వైద్యుల నిర్లక్ష్యంతో ఆపరేషన్ వికటించి లక్ష్మణ్ మృతి చెందాడని, తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ ఆందోళనకు దిగారు. సంఘటనా స్థలానికి టౌన్ సిఐ కరుణాకర్ చేరుకుని బంధువులకు నచ్చజెప్పి ఆందోళన విరమింపజేశారు.

కులం పేరు తు ద్వేషించినదాడి చేసి అవమాన పార్చిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలి

జనసముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:

యాదాద్రి భువనగిరి జిల్లా కలక్టర్ డీసీపీ , కి ఏసీపీ దళిత సెల్ రాష్ట్ర అధ్యక్షులు పాలేర్ల వెంకటేష్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు

ఈ సందర్భంగా వారు మాట్లాడు తు భువనగిరి మండలం, అనంతారం గ్రామములోని శివాలయం సమీపములో రోజూ 19 నాడు మంగళవారం రాత్రి సుమారు 8 గంటల ప్రాంత ములో విఠల్ వెంకటేశ్ తండ్రి కీ.శే. క్రిష్ నన్ను మాదిగ లంజాకొడుకా అని దూషిస్తూ మొదటగా నా చెంపపై కొట్టి తన చెప్పుతో, నా వీపుపై కొట్టుచూ ఏం పీకుతావురా, నా జోలికొస్తే నీ అంతు చూస్తానని బెదిరించరు నేను అనగా ఎర్ర శ్రీరాములు తండ్రి నర్సయ్య, వయస్సు: 52సం.లు,వృత్తి:వ్యవసాయం,కులం:ఎస్.సి.(మాదిగ), నివాసం: అనంతారం గ్రామము, భువనగిరి మండలం, వాస్తవ్యుడిని 19.నాడు మంగళవారం రాత్రి సుమారు 8 గంటల సమయములో మా అనంతారంగ్రామములోని శివాలయం సమీపములో విఠల్ వెంకటేశ్ తండ్రి క్రిష్ణ, వయస్సు: 22 సం.లు, నివాసం: అనంతారం గ్రామానికి చెందిన వ్యక్తి నాకు ఫోన్ చేసి, గుడి కాడికి రారా నీ అంతు చూస్తారా అని దూషించినాడు. నేను మాదిగ కులస్థులకు ఇండ్లు రాకుండా లిస్టో నుండి పేర్లు తీయించినావు అని అతనిని అడుగినందుకుగాను, సమీపానికి నేను చేరుకున్నాను. విఠల్ వెంకటేశ్ వచ్చి నన్ను మాదిగ లంజాకొడుకా నన్ను అడిగేంత దమ్ము నీకు ఎక్కడిది రా అంటూ, గ్రామస్థుల ముందు నాపై దాడి చేస్తూ చెంపపై కొట్టినాడు. తరువాత తన చెప్పుతో గ్రామస్థుల సమక్షములో నన్ను కొట్టినాడు కావున దయామయులైన మీరు నాయందు దయతలచి నా పై అకారణముగా దాడి చేసి, నన్ను చెప్పుతో కొట్టి, కులం పేరుతో దూషించిన విఠల్ వెంకటేశ్ తండ్రి క్రిష్ణ గారి నుండి నాకుప్రాణహాని ఉంది కావున అతనిపై చట్టపరమైన చర్యలు తీసుకొని నాకు న్యాయం చేయగలరని తమరికి సవినయముగా మనవి చేయుచున్నాను.

ఈ కార్యక్రమంలొ తెలంగాణా దళిత సెల్ రాష్ట్ర అధ్యక్షులు పల్లెర్ల వెంకటేష్. ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు దుబ్బ రామకృష్ణ. దేవేందర్. ఎస్సీ సెల్ కన్వినర్ పులిగిల్ల బాలయ్య. కోట పెద్ద స్వామి. బట్ట మల్లేశం. వెంకటేష్. రామ్ బాబు. మంద బాను.

సంకల్ప్ సెల్ఫ్ బిజినెస్ సమావేశంలో పాల్గొన్న మున్సిపల్ మాజీ ఛైర్పర్సన్ పావని జంగయ్య యాదవ్

మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా

(ఆగస్టు.23)జనసముద్రం న్యూస్

ఘట్కేసర్ మున్సిపల్ అంకుషాపూర్ రవితేజ రిసార్ట్స్ లో ఏర్పాటు చేసిన సంకల్ప్ (సెల్ఫ్ బిజినెస్ మీటింగ్)అనే కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గొన్న ఘట్కేసర్ మునిసిపల్ మాజీ ఛైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్.ఈ సందర్భంగా మాజీ ఛైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ మాట్లాడుతూ తెలుగులో అనేక చిన్న మరియు పెద్ద వ్యాపార ఆలోచనలలో రియల్ ఎస్టేట్,బిల్డర్స్,సివిల్స్ క్రాకెర్స్ బిజినెస్ అదేవిధంగా చిన్న వ్యాపారం టిఫిన్ సేవలు,కొవ్వొత్తుల తయారీ,సబ్బు మరియు డిటర్జెంట్ తయారీ,కంటెంట్ రైటింగ్,హోమ్ ట్యూటరింగ్,బ్యూటీ సర్వీసెస్ మరియు చేతితో తయారు చేసిన చేతివనులు ఉన్నాయి.ఇతర ఎంపికలలో పుట్టగొడుగుల పెంపకం,ఊరగాయ ఉత్పత్తి (పికిల్ మార్ట్ ఫ్రాంచైజ్) మరియు వివిధ తయారీ వ్యాపారాలు ఉన్నాయని తక్కువ పెట్టుబడి, గృహ ఆధారిత ఎంపిక చేసుకొని టిఫిన్ సర్వీస్, ఇంట్లో వండిన ఆహార డెలివరీ మీరు వంట చేయడం ఆనందిస్తే,ఆదాయం సంపాదించడానికి ఇదిగొప్పమార్గంకావచ్చు,ముఖ్యంగా మీ ప్రాంతంలో ఇంట్లో వండిన భోజనానికి డిమాండ్ ఉంటది అని,ఇలాఅనేక వ్యాపారలు ఉన్నాయని తెలిపారు. ఈకార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కడుపొల్ల మల్లేష్, యూత్ అధ్యక్షులు సంజీవ్ రెడ్డి,నాయకులు రాజు, హైద్రాబాద్ బిసినెస్ టీం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కన్నుల పండుగగా రత్నగిరి లక్ష్మీనరసింహస్వామి జాతర.

స్వామివారిని దర్శించుకున్న తెలంగాణ రైతు రక్షణ సమితి హన్మకొండ,కరీంనగర్ జిల్లా అధ్యక్షులు హింగె భాస్కర్

జనసముద్రం న్యూస్ 24 ఆగస్ట్ ఎల్కతుర్తి మండలం.

ఎల్కతుర్తి మండలం సూరారం గ్రామానికి చెందిన తెలంగాణ రైతు రక్షణ సమితి హన్మకొండ కరీంనగర్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు హింగే భాస్కర్ కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకుని ప్రత్యేకపూజాకార్యక్రమాలునిర్వహించిలక్ష్మీనరసింహ స్వామి గురించి మాట్లాడుతూ రత్నగిరిలో గుట్టపై కొలువుదీరిన లక్ష్మీ నరసింహ స్వామి కోరిన కోర్కెలు తీర్చే కొండంత దైవం అని స్వామి జాతర కన్నుల పండుగగా జరిగింది అని ముందుగా గుట్ట కింద ఉన్న ఆలయంలో దర్శనం చేసుకుని స్వామివారి ఆశీస్సులతో గుట్టపైకి ఎక్కి గుహలో కొలువుదీరిన స్వామివారిని దర్శించుకున్నామని స్వామివారి సన్నిధిలోఇందారంశ్రీనివాసశర్మ గోత్రనామార్చనతో పాటు ప్రత్యేక పూజలు చేశారుఅని జాతర నిర్వాహకులు గుట్టపైకి తాత్కాలిక మరమ్మత్తులు చేపట్టినప్పటికీ కొంత ఇబ్బంది కలిగిన గోవింద నామస్మరణతో పైకి ఎక్కి స్వామివారిని దర్శించుకునీ భక్తులకు ప్రసాదము అందించి అనంతరం గుట్టపై కొన భాగానికి వెళ్లి శిఖరం వద్ద దీపంలో నూనె పోసి తమ కష్టాలు తొలగిపోవాలని కోరిన కోర్కెలు నెరవేర్చాలని వేడుకున్నామని గుట్టపై నుండి చుట్టూ పచ్చని పంట పొలాలు, ప్రకృతి రమణీయత, అహ్లాదకర వాతావరణం కనిపించడంతో భక్తులు ప్రకృతి అందాలను వీక్షించి పులకరించి పోయారు యువత ప్రకృతి అందాలను తమ సెల్ ఫోన్లలో బంధించారు భక్తుల సౌకర్యార్థం జాతర నిర్వాహకులు పూర్తి సదుపాయాలు కల్పించారు అని స్వామివారి చలన ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని స్వామివారిని వేడుకున్నామని హింగే భాస్కర్ తెలియజేశారు.

కమ్యూనిస్టు దిగ్గజం సురవరం సుధాకర్ రెడ్డి మరణం ప్రజా ఉద్యమాలకు తీరని లోటు..

సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి..

జనసముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:

సిపిఐ అగ్ర నాయకులు సుప్రసిద్ధ కమ్యూనిస్టు యోధుడు, సిపిఐ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి, ప్రముఖ పార్లమెంటేరియన్ నల్గొండ మాజీ పార్లమెంట్ సభ్యులు, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు లో కీలక పాత్ర పోషించిన సురవరం సుధాకరరెడ్డి గారి మరణం యావత్ భారత దేశ ప్రజానీకానికి, భారత కమ్యూనిస్టు పార్టీకి తీరనిలోటని సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి అన్నారు.

శనివారం రోజున సుధాకర్ రెడ్డి గారి మరణం పట్ల సీపీఐ కార్యాలయంలో ఆవరణలో సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి జెండాను అవనతం చేశారు. అనంతరం జిల్లా కార్యాలయం మరియు వినాయక చౌరస్తాలో సుధాకర్ రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించడం జరిగింది.

ఈ సందర్భంగా దామోదర్ రెడ్డి మాట్లాడుతూ సురవరం ఆరోగ్యం క్షీణించడంతో హైదరాబాద్ గచ్చిబౌలిలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారన్నారు. సిపిఐ రాష్ట్ర 4వ మహాసభలు ముగిసిన కొద్ది నిమిషాలకే తమ ఆత్మీయ నేత సురవరం మరణించిన వార్త తెలియడంతో సిపిఐ నాయకులు, పార్టీ శ్రేణులు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారన్నారు. సురవరం సుధాకర్‌రెడ్డి 1942, మార్చి 25న ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా కాన్‌రేవ్‌పల్లిలో జన్మించారు. ఆయన తండ్రి వెంకట్‌రామ్‌రెడ్డి. తెలంగాణ వైతాళికుడు, గోల్కొండ పత్రిక సంపాదకులు

సురవరం ప్రతాపరెడ్డి స్వయాన సుధాకర్‌రెడ్డికి పెదనాన్న అవుతారన్నారు.

ఎఐఎస్ఎఫ్, ఎఐవైఎఫ్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో అధ్యక్ష ప్రధాన కార్యదర్శిగా, అనంతరం కాలంలో ఎస్ఎఫ్, వైఎఫ్ జాతీయ అధ్యక్ష ప్రధాన కార్యదర్శిగా ఢిల్లీలో ఉంటూ దేశవ్యాప్త విద్యార్థి, యువజన ఉద్యమాల వ్యాప్తికి విశేష కృషి చేశారు. ఈ సందర్భంగా ఆయన నేతృత్వంలో పనిచేసిన ఆనేక మంది విద్యార్థి, యువజన నాయకులు

తరువాత కాలంలో వివిధ రాష్ట్రాల్లో రాజకీయ నాయకులుగా ఎదిగారన్నారు.

సురవరం సుధాకరరెడ్డి చక్కని వాగ్దాటి, విషయ స్పష్టతకలిగినవక్త.ఒకతరం విద్యార్థి, యువజనులకు ఆయనోఆకర్షణ.గుర్తింపుపొందిన పార్లమెంటేరియన్ గా కీర్తి గడించారన్నారు. 2008 నుండి సిపిఐ డిప్యూటీ జనరల్ సెక్రెటరీగా పనిచేసిన తదుపరి 2012లో పాట్నాలో పార్టీ 21వ మహాసభలో ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకోబడ్డారు. పుదుచ్చేరి (2015), కొల్లాం(2018) మహాసభలో తిరిగి ఎన్నుకోబడిన సుధాకరరెడ్డి 2019 జులై 24న పార్టీ జాతీయ సమితి సమావేశంలో ఆరోగ్య కారణాలతో రిలీవ్ అయ్యారన్నారు. సురవరం కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని సీపీఐ పార్టీ తరపున తెలియజేస్తున్నామన్నారు.

ఈ నివాళి కార్యక్రమంలో సీపీఐ సహాయ కార్యదర్శులు బోలగాని సత్యనారాయణ,

చెడే చంద్రయ్య, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కక్లెం కృష్ణ, బండి జంగమ్మ, ఎండీ ఇమ్రాన్, ఏశాల అశోక్,బిఎస్పిరాష్ట్రనాయకులుబట్టు రామచంద్రయ్య, సిపిఐ మండల కార్యదర్శులు గాదెగాని మాణిక్యం, కల్లేపల్లి మహేందర్, దాసరి లక్ష్మయ్య, ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శులు కూరెళ్ల మచ్చగిరి, గనబోయిన వెంకటేష్, కార్యవర్గ సభ్యులు సామల శోభన్ బాబు, జిల్లా కమిటీ సభ్యులు సామల భాస్కర్, నాయకులు ఉడుత రాఘవులు, చింతల మల్లేష్, చింతల పెంటయ్య, బద్దం వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జనహిత పాదయాత్రకు కాంగ్రెస్ కార్యకర్తలు విశేషంగా తరలిరావాలి

మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి

చొప్పదండి(జనసముద్రం న్యూస్):

చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం ఆధ్వర్యంలో నియోజకవర్గంలో జరగనున్న జనహిత పాదయాత్రకు చొప్పదండి మండలంలోని అన్ని గ్రామాల నుండి కాంగ్రెస్ కార్యకర్తలు విశేషంగా తరలిరావాలని మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి పిలుపునిచ్చారు. క్షేత్ర స్థాయిలో సమస్యలను తెలుసుకోవడానికి పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మీనాక్షి నటరాజన్ ముఖ్య అతిథులుగా, గంగాధర మండలంలోని ఉప్పరమల్యాల నుండి

మధురానగర్ చౌరస్తా వరకు జరగనున్న జనహిత పాదయాత్రలో ఉమ్మడి జిల్లా మంత్రులు, ఎమ్మెల్యేలతోపాటుఉపముఖ్యమంత్రిభట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, వివేక్ వెంకటస్వామి, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు పాల్గొంటారని తెలిపారు.

ప్రతి చిన్నారికి సంపూర్ణ టీకాకరణే మన లక్ష్యం

జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె. రవికుమార్

జనసముద్రం న్యూస్ 23 ఆగస్టు బిజినపల్లి

ప్రతి చిన్నారి కి ప్రాణాంతక వ్యాధులు రాకుండా సంపూర్ణ టీకా కరణే చేయాలనే లక్ష్యంతో సిబ్బంది పని చేయాలని జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె. రవికుమార్ గారు తెలిపారు. తేదీ 23/08/2025, శనివారం నాడు ఆకస్మికంగా పాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి వ్యాక్సిన్ నిలువలను, శీతలీకరణ స్థితిని, క్షేత్రస్థాయి సిబ్బంది ఏ సమయంలో వ్యాక్సిన్ తీసుకుపోయారు, మరియు టీకా కరణ ప్రగతి నివేదికలను తనిఖీ చేశారు. బిజినపల్లి మరియు మంగనూర్ ఆరోగ్య ఉప కేంద్రాలను సందర్శించి టీకా కరణ ప్రక్రియను పరిశీలించారు. వ్యాక్సిన్ల శీతలీకరణ స్థితిని, ఓపెన్ వయల్ పాలసీ పాటిస్తున్నారా లేదా , వ్యాక్సిన్ డ్యూ లిస్టును తనిఖీ చేశారు. టీకాలను తీసుకోవడానికి వచ్చిన చిన్నారుల తల్లులతో, గర్భవతులతో మాట్లాడి, వారు షెడ్యూల్ ప్రకారం వ్యాక్సిన్లను తీసుకున్నారా లేదా తనిఖీ చేశారు. తర్వాత గర్భవతులకురక్తహీనతనివారణకొరకే తీసుకోవాల్సిన పౌష్టికాహారం, సాధారణ ప్రసవం వల్ల కలిగే లాభాలను గురించి అవగాహన కలిగించారు.
ఈ కార్యక్రమంలో సంబంధిత పర్యవేక్షణ సిబ్బంది, ఏ ఎన్ ఎం లు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు

వరద దెబ్బకు రైతుల నష్టం నీటిలో కొట్టుకుపోయినా మోటర్లు,స్టార్టర్లు

జనసముద్రం న్యూస్ ఆగస్టు 23 కరీంనగర్ జిల్లా గంగాధర

గంగాధర మండలం కొండన్నపల్లి వద్ద వరద కాలువలో శనివారం సాతంత్రం వరద ప్రవాహం ప్రమాధకర స్థాయిలో కొనసాగుతోంది. గత 15 సంవత్సరాలలో ఎన్నడూ లేని విధంగా ఈసారి వరద ఉధృతి పెరిగి రతులమోటర్లు,స్టార్టర్లువరదకాలువలోకొట్టుకుపోయాయి రైతులు తీవ్ర నష్టాన్ని చవిచేసినప్పటికి హెచ్చరికలు జారీ చేసే అధికారులు లేకపోవడం పట్టించుకునే నాదుడే లేదని స్థానిక రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు
వరద ఉద్రిక్తత కారణంగా పంటలతో పాటు సాగు

సదుపాయాలు కూడా దెబ్బతినడంతో రైతులు తీవ్ర ఆందోళనలో ఉన్నారు

ప్రజా సమస్యలను విస్మరించిన కాంగ్రెస్.

బిజెపి మండల అధ్యక్షుడు టి. యాధీష్.

మహేశ్వరం, ఆగస్టు 23,జనసముద్రం న్యూస్:

ప్రజా సమస్యలను కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరిస్తుందని బిజెపి మండల అధ్యక్షుడు టి. యాధీష్ ఆరోపించారు. శనివారం మహేశ్వరం మండల కేంద్రంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో రాష్ట్ర నాయకులతో కలిసి అయన పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..

కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 20 నెలలు కావస్తున్న గ్రామాలలో అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందని ఆయన ధ్వజమెత్తారు. వృద్ధులు, వితంతువులు, వికలాంగుల పింఛన్లు పెంచుతామని చెప్పి ఇంతవరకు ఏం చేయడం లేదని ఆయన ఆవేదన వ్యక్తపరిచారు. అమలు కానీ ఆరు గ్యారెంటీలతో 420 హామీలు ఇచ్చి ప్రజలను మభ్య పెట్టడం జరుగుతుందని ఆయన మండిపడ్డారు. నిరుద్యోగ భృతి లేదు, రైతు భరోసా కింద పదిహేను వేలు, మహాలక్ష్మి పథకంలో మహిళలకు 2500, తులం బంగారం ఏమైందని ఆయన ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరుతూ సోమవారం పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలను బిజెపి పార్టీ ఆధ్వర్యంలో చేపట్టడం జరుగుతుందని

ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు బస్వ పాపయ్య గౌడ్, అనంతయ్య గౌడ్, యాదయ్య గౌడ్, సుదర్శన్ యాదవ్, కుండే వెంకటేష్, శ్రావణ్, తొంట యాదయ్య, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సి.పి.ఐ సురవరం సుధాకర్ రెడ్డి చిత్రపటానికి నివాళి

జన సముద్రం న్యూస్ 23 ఆగస్టు బిజినపల్లి

బిజినపల్లి మండలం అంబేద్కర్ చౌరస్తా దగ్గర శనివారం నాడు ఉదయం 11 గంటల 30 నిమిషాలకు సి. పి.ఐ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి నల్గొండ మాజీ యం పి.కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి చిత్రపటానికి ఘనంగా నివాళి అర్పిస్తున్న మండల పార్టీ. జిల్లా కార్యవర్గ సభ్యులు ఈర్ల చంద్రమౌళి, మండల కార్యదర్శి పి కృష్ణాజి, మండల సహాయ కార్యదర్శి భూపేష్, మరియు మధు గౌడ్,సి.పి.ఐ సీనియర్ నాయకులు వేముల శ్రీను, మండల మాజీ సెక్రెటరీ మంగంపేట శ్రీను, విద్యార్థి నాయకుడు గంగాధర,పి రవి, చిన్నపాగ శ్రీను ఎ.ఐ. టి.యూ.సి శాయిన్ పల్లి నారాయణ, ప్రజానాట్యమండలి పురుషోత్తం, ఇప్ప ప్రతాప్, మొగ్గ నాగన్న, మాజీ ఉపసర్పంచ్ కృష్ణారెడ్డి, బాబు, ప్రతాప్ రెడ్డి, శేఖర్, ప్రకాష్, నాగోలు , కమ్మరి రాము,, తిరుపతమ్మ, వడ్డేమాన్ సాయిలు, ఉషమ్మ. ఈ కార్యక్రమంలో వెలుగొండ, మంగనూరు, లట్టుపల్లి, షైన్ పల్లి, వసంతాపూర్, వడ్డేమాన్, వట్టెం, ఈ గ్రామాల శాఖ కార్యదర్శిలు సీనియర్ నాయకులు సురవరం సుధాకర్ రెడ్డి గారి చిత్రపటానికి శ్రద్ధాంజలి ఘటించటం అర్పించడం జరిగింది.

మిస్సింగ్ కేసు హత్యగా వెలుగులోకి -పరారీలో ఉన్న నిందితులు పట్టుబడ్డారు

జనసముద్రం న్యూస్ ఆగస్టు 23
కరీంనగర్ జిల్లా గంగాధర

కరీంనగర్ జిల్లా గంగాధర పోలీస్‌స్టేషన్ పరిధిలో పేగుడ మల్లవ్వ మిస్సింగ్ కేసు దర్యాప్తు మలుపు తిరిగి హత్య కేసుగా బయటపడింది. తాజాగా పరారీలో ఉన్న నిందితులను కూడా పోలీసులు పట్టుకోవడంతోకేసు పూర్తి స్థాయిలో ఛేదించబడింది. సంఘటన వివరాలు 17.08.2025న గంగాధర గ్రామానికిచెందినపేగుడమల్లవ్వకనిపించకపోవడంతో, ఆమె బంధువు ఈరవేణి రాయమల్లు పోలీసులకు ఫిర్యాదు చేశారు.గంగాధర ఎస్ఐ బి. వంశీ కృష్ణ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించగ విచారణలో, నాగిరెడ్డిపూర్‌కు చెందిన గంగరాజు సూచనల మేరకు దేవునూరి సతీష్, దేవునూరి శ్రావణ్ మరియు మరికొందరు కలిసి మల్లవ్వను కిడ్నాప్ చేసి, గంబిరావుపేట శివారులోని పేదమ్మ స్టేజి సమీపంలోని అడవిలో హత్య చేసి, ఆమెఆభరణాలనుదోచుకున్నట్లుబయటపడింది.అనంతరం,శవాన్ని చెత్త కుప్పలో పడవేశారు.ముందుగా పట్టుబడ్డ నిందితులు కొత్తపల్లి మండలం మల్కాపూర్ గ్రామానికి చెందిన దేవునూరి సతీష్ వయసు 30 తండ్రి స్వామి, దేవునూరి శ్రావణ్ వయసు26 తండ్రి వెంకటయ్య,వీరి వద్ద నుండి రెండు సెల్ ఫోన్లు,స్విఫ్ట్ డిజైర్ కారు స్వాదీనం చేసుకున్నారు
ఈఆపరేషన్‌లోఏసీపీ విజయకుమార్ (కరీంనగర్ రూరల్),సీఐ ఏ. ప్రదీప్ కుమార్ (చొప్పదండి),ఎస్ఐ బి. వంశీ కృష్ణ (గంగాధర)ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు, హత్య కేసులో పరారీలో ఉన్న ప్రధాన నిందితుడు గంగరాజు వయసు 30 తండ్రి సాయిలు నాగిరెడ్డిపూర్ గ్రామం, అలాగే సహ నిందితులు మత్తి నవీన్, వయసు26 మల్కాపూర్ గ్రామం. మరియు కణమల్ల ప్రభుదయాల్ అలియాస్ బబ్లూ, వయసు20 మల్కాపూర్ గ్రామం మొదట దశలో పోలీసులను తప్పించుకొని పరారీలో ఉన్నారు.వీరి అరెస్టు కోసం ప్రత్యేక బృందం ఏర్పాటు చేసి, సాంకేతికఆధారాలు,సమాచారాదారాల సహాయంతో గాలింపు కొనసాగించారు.చివరకు శనివారం ఉదయం పోలీసులు వీరిని విజయవంతంగా పట్టుకున్నారు.పట్టుబడ్డ ముగ్గురు నిందితులను న్యాయస్థానంలోహాజరుపరిచిరిమాండ్‌కుపంపించారు.ప్రధాననిందితుడుగంగరాజువద్దనుండిమృతురాలు మల్లవ్వకు చెందిన 3 తులాల బంగారం,హత్యకు ఉపయోగించిన రెండు మొబైల్ ఫోన్లు పోలీసులు స్వాదీనం చెసుకున్నారు,ఈ కేసుతో సంబంధం ఉన్న మొత్తం ఐదుగురు నిందితులను పట్టుకొని, కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కుతరలించడం జరిగింది.
ఈ విజయవంతమైన ఆపరేషన్‌లో కరీంనగర్ రూరల్ ఏసీపీ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో, చొప్పదండి సీఐ ప్రదీప్ కుమార్, గంగాధర ఎస్ఐ బి. వంశీ కృష్ణ మరియు ఇతర పోలీస్ సిబ్బంది చురుకైన పాత్ర పోషించారు.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుల

చిన్నారెడ్డి ఘనంగా సన్మానించిన పోత్నాక్.

జనసముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:

మాజీ మినిస్టర్ రాష్ట్ర ప్రణాళిక సంఘం తెలంగాణ ప్రభుత్వం వైస్ చైర్మన్ జిల్లెల చిన్నారెడ్డి గారికి జ్యోతిరావు పూలే ప్రజాభవన్ లో ఘనంగా సన్మానించిన యాదాద్రి తిరుమల స్వర్ణగిరి వెంకటేశ్వర స్వామి ప్రసాదం శాలువాతో సత్కరించిన పీసీసీ అబ్జర్వేర్ భద్రాచలం కొత్తగూడెం జిల్లా పోత్నాక్ ప్రమోద్ కుమార్ గారి మాట్లాడుతూ రాష్ట్ర ప్రణాళిక వైస్ చైర్మన్ గా ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్విరామంగా ప్రజలకు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంటూ అన్ని శాఖల సమన్వయంతోటి రాష్ట్రవ్యాప్తంగా అన్నగారిన అల్ప వర్గాల పేద వర్గాల ప్రజల యొక్క దరఖాస్తులను స్వీకరిస్తూ ఎప్పటికప్పుడు జిల్లాల వారీగా మండల వారిగా పోలీస్ శాఖల వారీగా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి ప్రజా పాలన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలను అమలు చేస్తూ పేద వర్గాల ప్రజలకు ప్రభుత్వ పథకాలు సేవలు అందించే విషయంలో చిన్నారెడ్డి అన్న చేస్తున్న సేవలు గణనీయమని ప్రజలు పేద వర్గాల వారు ఆనందంతో ఆర్షం వ్యక్తం చేస్తున్నారు జై కాంగ్రెస్ ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ రాచమల్ల రమేష్ గారు రాష్ట్ర సేవాదళ్ కార్యదర్శి పిట్టల బాలరాజ్ యువజన కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు పడిగల ప్రదీప్ ఎస్సీ సెల్ జిల్లా కోఆర్డినేటర్ దాసరి మధు గారు సామల రవీందర్ జితేందర్ గౌడ్ ప్రకాష్ నల్ల మాస రవి తదితరులు పాల్గొన్నారు.

సిపిఐ అగ్ర నాయకులు మాజీ పార్లమెంట్ సభ్యులు కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి అస్తమయం

జనసముద్రం న్యూస్ ఆగస్టు 23
సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ నియోజకవర్గం

ది 22 08 /2 0 25 రాత్రి పది గంటలకు మరణించినారు వారు భారత కమ్యూనిస్టు పార్టీ అగ్ర నాయకులు ప్రముఖ ఉత్తమ పార్లమెంటేరియన్ ఆయన సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించినారు రెండుసార్లు నల్లగొండ జిల్లా పార్లమెంటు సభ్యులుగా ప్రాతినిధ్యం వహించినారు కార్మిక శాఖ స్థాయి సంఘానికి చైర్మన్గా విధులు నిర్వహించినారు పాలమూరులో అంబలి కేంద్రాల నిర్వహణ కరువు పెన్నన్ల మంజూరులో కీలక పాత్ర వహించినారు బషీర్బాగ్ విద్యుత్ ఉద్యమ స్ఫూర్తితో విద్యుత్ ఉద్యమ వ్యూహకర్త ఆయన తుదిశ్వాస వరకు కమ్యూనిస్టు పార్టీ అంకితమైనారు 83 సంవత్సరంలో కూడా ఎప్పుడు పార్టీ పట్ల అంకితభావంతో అందరికీ విధేయతను కొనియాడినారు నల్లధనం టు జి స్పెక్ట్రమ్ పై పార్లమెంటు వేదికగా పోరాటం

చేసినారు ఈరోజు వారి చిత్రపటానికి సిపిఐ కార్యాలయము హుజూర్నగర్ నందు పూల మాల వేసి శ్రద్ధాంజలి ఘటించినారు ఈ సందర్భంగాసిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కొప్పూజు సూర్యనారాయణ ఎల్లావుల రాములు పూలమాల వేసి వేసినారు మరియు మిర్యాలగూడ క్రాస్ రోడ్ లో సుధాకర్ రెడ్డి గారి ఫ్లెక్సీ కి కూడా పూలదండ వేసి నారు వారి భౌతికకాయాన్ని పార్టీ శ్రేణుల మరియు ప్రజల సందర్శనార్థం రేపు అనగా 24 8 2025 మగ్దంబవన్ లో 10 గంటలకు ఉంచుతారు సాయంత్రం రెండు గంటలకి భౌతికకాయాన్ని గాంధీ మెడికల్ కాలేజీకి వారి కోరిక మేరకు అప్పగిస్తారు యావత్ పార్టీ శ్రేణులు ప్రజలు అంతిమ యాత్రలో పాల్గొనవలసిందిగా భారత కమ్యూనిస్టు పార్టీ విజ్ఞప్తి చేస్తుంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు సిపిఐ జిల్లా సమితి సభ్యులు ఎల్లవుల రమేష్ సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి మామిడి వెంకయ్య మరియు రైతు సంఘం పట్టణ అధ్యక్ష కార్యదర్శులు జక్కుల రమేష్ మామిడి నరసయ్య పట్టణ సిపిఐ సహాయ కార్యదర్శి సోమ గాని కృష్ణ ఎల్లావుల శివ తేజ చనగాని సైదులు సిపిఐ ఆఫీస్ సెక్రటరీ జక్కుల రమణ తురక అంజయ్య తదితరులు హాజరై నివాళు లర్పించినారు

ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ అన్న

సహకారంతో మృతుడు కుటుంబానికి ఆర్థిక సహాయం

కల్వకుర్తి జనసముద్రం న్యూస్ ఆగస్టు 23

కల్వకుర్తి నియోజకవర్గానికి చెందిన కల్వకుర్తి మండలంలోని జీడిపల్లి గ్రామానికి చెందిన కోళ్ల పెంటయ్య గారు ఈరోజు మరణించడం జరిగింది.
ఈ విషయాన్ని గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకుల ద్వారా తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు & మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ అన్న గారు మృతుడి కుటుంబానికి తక్షణ ఆర్థిక సహాయం అందించడం జరిగింది.
ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు గ్రామ మాజీ సర్పంచ్ కల్పన కృష్ణయ్య మాజీ ఉప సర్పంచ్ md ఖాజ గ్రామ brs పార్టీ అధ్యక్షులు R కృష్ణయ్య నాయకులు పర్వతాలు. లాలయ్య గౌడ్ .a శివ రామస్వామి.సాదిక్. తిరుపతయ్య. సాయిలు. ఆంజనేయులు. శ్రీశైలం. బదిగయ్య గారు, తదితరులు పాల్గొన్నారు.

మెట్ పల్లి పట్టణం లో విదిత్ రెడ్డి గార్డెన్స్ లో 1,30,15,080/- గల విలువగల

130 లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి,షాది ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో

పాల్గొన్న మెట్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్

కోరుట్ల నియోజకవర్గం (ఆగస్టు23) (జన సముద్రం న్యూస్)

మెట్ పల్లి పట్టణంలోని కూన గోవర్ధన్ మాట్లాడుతూ మేన మామ లాగా తెలంగాణ అడి బిడ్డలకు కళ్యాణ లక్ష్మి ,షాదీ ముబారక్ చెక్కులను ఇచ్చినందుకు కూన గోవర్ధన్ ముఖ్య మంత్రి కృతజ్ఞతలు తెలిపారు, దేశంలో ఏ ముఖ్యమంత్రి కూడా రెండు సంవత్సరాలో ఇంతగా అభివృద్ధి చేయలేదు ఆ ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి దక్కుతుంది అని కూన గోవర్ధన్ అన్నారు..
లబ్ధిదారులు కూడా సీఎం హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుతూతున్నారు.
కార్యక్రమంలో ఎం ర్ ఓ నీతా అధికారులు మెట్ పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఖుతుబోదీన్ పాషా,ముద్దం ప్రశాంత్,కోరే రాజ్ తదితరులు పాల్గొన్నారు

RNI:APTEL/2021/16151
జనసముద్రం న్యూస్
Telugu Daily
Janasamudram News
విలేఖరులు కావలెను
జనసముద్రం న్యూస్ పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..
సంప్రదించండి..9494184136
www.janasamudram.com
www.epaper.janasamudram.com

H.O. Mobile : 9494184136
JANASAMUDRAM NEWS
Telugu Daily
RNI APTEL : 16151
Published by Rajeshwari Publications
www.janasamudram.com fb/janasamudram 9494184136

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram